PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

303905

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ గురువారం 24-8-1972 Regd H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 142, 8 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ట్రా డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

# ఆంధ్రకేసరి ప్రకాశం ఆశయమైన ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు దీక్ష

## హైద్రాబాద్‌లో శతజయంత్యుత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి గిరి ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 23:

సామాన్య ప్రజలకు ఆర్థిక బాధల నుంచి విమోచనం కల్పించేందుకు పోరాడటం ద్వారా స్వతంత్ర భారతాన్ని నిష్ఠించేందుకు స్వర్గీయ ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు ప్రారంభించిన అసంపూర్ణలక్ష్యాన్ని పూర్తిచేసే కృషికి అంకితం కావలసిందిగా ప్రజలకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు విజ్ఞప్తి చేశారు.

నేటి పాయంత్రం రవీంద్ర భారతిలో శ్రీ ప్రకాశం శతజయంత్యుత్సవాలకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేస్తూ, భారతమాత గొప్ప పుత్రుడు, ధీరత, కార్యదక్షత, దూరదృష్టి కలిగిన మహనీయునిగా ఆంధ్రకేసరికి జోహార్లర్పించారు.

స్వాతంత్ర్యం సిద్ధించి 25 సంవత్సరాలు గడచినా, సాంఘిక భద్రతకు హామీ కలిగించే కార్యక్రమంతో కూడిన సమాజానికి దృఢమైన పునాదులను దేశం ఇంకా నిర్మించుకోలేక పోయిందని రాష్ట్రపతి అన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికీ, ప్రత్యేక పరిస్థితులను ఎదుర్కొనడానికి మనం చర్యలు తీసుకున్నామని, అయితే అదే సమయంలోమన రాజ్యాంగరీత్యాను మనం వాగ్దానం చేసిన మాటల ద్వారాను కట్టుబడి ఉన్న సమాజ నిర్మాణానికి ఉద్దేశించిన ప్రయోజనకరమైన చర్యకు దారితీసే విధానాన్ని అమలు జరపవలసి ఉన్నదని ఆయన అన్నారు. వాగ్దానాలు కాక, చర్యలు ప్రజలకు మార్గదర్శకం కావాలని ఆయన ఉద్బోధించారు. ప్రత్యేక సమస్యలతో కూడుకుని ఉన్న ఆంధ్రను గురించి ఆయన ప్రస్తావిస్తూ రాష్ట్రంలోని విస్తృతమైన వెనుకబడిన ప్రాంతాల విషయంలో మన్నష్టమైన కార్యక్రమం అవసరమని సాధ్యమయినంతత్వరలో కొంత అధ్వష్ట పరిస్థితిలో ఉన్న ప్రాంతాన్ని స్థాయికి వాటిని తీసుకుని వచ్చేందుకు కృషి జరగాలని అన్నారు.

ఈ వందర్భంలో పార్టీ కక్షలుకూగని, విభేదాలకు గాని తావు లేదని ఆయన అన్నారు.

విజ్ఞతతో కూడిన శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో తెలంగాణా సమగ్ర పూర్తిగా పరిష్కారం అవుతున్నందుకు తాను ఎంతో సంతోషిస్తున్నానని రాష్ట్రపతి అన్నారు.

ఉభయసభ్యుల నాయకులు పరస్పర సౌహార్దతను, పర్దుబాటు ధోరణిని ప్రదర్శించినందుకు వారిని ఆయన అభినందించారు.

ఉత్పత్తి పెంపుదల విషయంలో ప్రస్తుతి గమనం తగ్గకుండా చూడగలిగినట్లయితే, ఆహార ధాన్యాల విషయంలో మనం స్వయం సమృద్ధి సాధించడం మాత్రమే కాక, ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేయగలమన్న నమ్మకం తనకు కలదని ఆయన అన్నారు.

గంగానది కావేరితో కలిపే పథకాన్ని పరిశీలించడానికి నిపుణుల సంఘాన్ని నియమించడం తనకు సంతోషదాయక మయిందని రాష్ట్రపతి పేర్కొంటూ, ఈ పథకంవల్ల నీటి పారుదల, నౌకాయాన సౌకర్యాలు పెరగడం మాత్రమే కాక, వాణిజ్య వస్తువుల సత్వర రవాణాకు తోడ్పడ గందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

భారతపుత్ర రత్నమైన ప్రకాశంగారివంటి మహనీయుని తలుచుకుంటున్న ఈ తరుణములో దేశం ఈ నాడు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించడం సముచితమని, భారతదేశం పటిష్ఠమై ప్రజలు సౌభాగ్యవంతులు కావలసి వున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు.

శ్రీ వి. వి. గిరి తమ ప్రసంగంలో ఇంకా

(మిగతా 7 వ పేజీలో)

## ప్రకాశం శత జయంత్యుత్సవం

హైదరాబాద్ కార్పొరేషన్ నిర్వహణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 23 : హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు శతజయంత్యుత్సవాలు నేడిక్కడ జరిగాయి.

మునిసిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి శాసనసభ భవనం ఎదురుగా ఉన్న ప్రకాశం విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం, మేయర్, ప్రజా సంబంధాల శాఖ డైరెక్టరు శ్రీ పి. రామనరావు, శ్రీ జి. వెంకటేశ్వరరావు, హైదరాబాద్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## పన్నుల ఎగవేత నిరోధానికి బిల్లు

—పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 23: పన్నుల ఎగవేతను నిరోధించేందుకు పన్నుల చట్టం సవరణ బిల్లు పార్లమెంటు నేడు ఆమోదించింది.

పన్నులు ఎగవేసేవారి స్థిరాస్తులను ప్రభుత్వం స్వాధీనపరుచుకోడానికి ఈ బిల్లు అధికారమిస్తున్నది.

ఆదాయం పన్ను, సంపదపన్ను, బహుమతి పన్నుల చట్టాలను సవరించే బిల్లును రాజ్యసభ ఆమోదించి తిరిగి లోక్‌సభకు పంపింది. అక్రమంగా నిల్వ చేసిన డబ్బును వినియోగంలోకి తేవడాన్ని నిరోధించేందుకు ఈ బిల్లు రూపొందించబడింది. దీన్ని లోక్‌సభ ఇదివరకే ఆమోదించింది.

బిల్లుపై జరిగిన చర్చకు ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ సమాధానమిస్తూ చీకటి డబ్బును, పన్నుల ఎగవేతను నిరోధించడానికే గాక, పన్నుల మూలు పద్ధతులను యంత్రాంగాన్ని మెరుగు పరచేందుకు కూడా ఈ బిల్లు తీసుకురాబడిందని చెప్పారు.

పన్నుల విధానం లేదా చట్టం వున్నంత మాత్రానే చాలదని, పన్నుల మూలు యంత్రాంగమే ముఖ్యమైనదని తాను భావిస్తున్నానని శ్రీ చవాన్ పేర్కొన్నారు. పన్నుల యంత్రాంగం మెరుగుపడటం అవసరమని ఆయనచేత ఈ బిల్లును ఆమోదించవలసిందిగా తాను సభవారిని కోరుతున్నానని ఆయన అన్నారు.

దేశంలో అక్రమంగా నిల్వ చేసిన ధనం విషయం ప్రభుత్వానికి తెలుసునని కొంతమేరకు స్థిరాస్తులకుగాను పెట్టుబడులుగా వినియోగిస్తున్నారని అందుచేత ప్రభుత్వం ఈ శాసనాన్ని తెచ్చినదని శ్రీ చవాన్ వివరించారు.

—:o—

## శ్రీ నరసింగరావు తీవ్ర అస్వస్థత

మెదడులో రక్తనాళాలు తెగిన ఫలితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23: మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావుకు మెదడులో ఆకస్మికంగా రక్తనాళాలు తెగినందున శుక్రవారం ఇ. ఎన్. టి. ఆసుపత్రిలో తీవ్ర పరిస్థితిలో వున్నారు.

ఆయన అపస్మారక స్థితిలో వున్నారు. డాక్టర్ ఎ. బి. ఎస్. రావు మరి కొందరు వైద్య నిపుణులు శ్రీ నరసింగరావుకు చికిత్స చేస్తున్నారు. ముక్కు, శ్వాస చికిత్స కోసం శ్రీ నరసింగరావును ఈ ఆసుపత్రిలో చేర్చారు. శ్వాసచికిత్స విజయవంతమైంది. ఈయనను నేడే విడుదల చేయవలసి వున్నది. కాని నేటి ఉదయం ఆకస్మికంగా మెదడులో రక్తనాళాలు తెగిపోవడం సంభవించింది.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మంత్రులు, ఉన్నతాధికారులు, మిత్రులు ఆసుపత్రికి వెళ్లి శ్రీ నరసింగరావును చూచారు.

స్వాతంత్ర్యదిన రజతోత్సవం సందర్భంలో ఆగస్టు 15 న విడుదలచేయబడిన 10 రూపాయల నాణెము 50 పైసలు నాణెము.

## ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేరు. 5.80 కోట్లు సహాయం

—రాజ్యసభలో షిండె వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 23: దుర్భిక్షానికి గురి అయిన ప్రాంతాలలో సహాయక చర్యలకు, వ్యవసాయక పరికరాల కోసం స్వల్ప కాలిక ఋణాలు మంజూరు చేయడానికి కేంద్రం చేయవలసిన ఆర్థిక సహాయాన్ని గురించి సిఫార్సు చేసేందుకు కేంద్ర పరిశీలకబృందాలు ఆంధ్రప్రదేశ్, మైసూరు , రాజస్థాన్‌లలో పర్యటన జరపనున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో వ్రాతమూలకంగా సమాధానంలో తెలియజేశారు.

అయితే 1972—73లో కేంద్రం అందజేసే సహాయం పరిమితి వివిధ రాష్ట్రాలకు ఈ క్రింది విధంగా వుంటుందని ఆయన అన్నారు : ఆంధ్రప్రదేశ్ 5.80 కోట్ల రూపాయలు, మహారాష్ట్ర 2 కోట్ల రూపాయలు, ఒరిస్సా 3.05 కోట్ల రూపాయలు (ఏప్రిల్—జూన్) 5.45 కోట్లరూపాయలు జులై—అక్టోబర్) రాజస్థాన్ 2.19 కోట్ల రూపాయలు (జూన్—జులై) పశ్చిమ బెంగాల్ 4.70 కోట్ల రూపాయలు

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌కు వ్యవసాయక పరికరాలకోసం స్వల్ప కాలిక ఋణాలను, తాత్కాలిక సహాయం అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. వ్యవసాయక పరికరాల కోసం మధ్య ప్రదేశ్‌కు 2.71 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని, త్రిపురకు 25 లక్షలు తాత్కాలిక ఋణ సహాయం చేయడం జరిగిందని ఆయన అన్నారు.

## దేవరంపాడు వద్ద స్వాతంత్ర్యోద్యమ వనం

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 23 : ప్రకాశంగారు పుట్టిన దేవరంపాడు గ్రామం దగ్గర ఉప్పుకొట్టార్ల సమీపంలో స్వరాజ్య సమరంలో తెనుగువారు నిర్వహించిన పాత్రకు ప్రతీకగా ఒక స్వాతంత్ర్యోద్యమ వనాన్ని, భవనాలను శిల్పకళ ఉట్టి పడేట్టుగా నిర్మించవలసి, అది భారతీయులందరికీ ఒక యాత్రా స్థలంగా చేయడానికి ప్రకాశం శత జయంతి సంఘం అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిర్ణయించారని శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇవ్వాళ జూబిలీ హాలులో జరిగిన ప్రకాశం ప్రదర్శన సభలో మాట్లాడుతూ చెప్పారు.

ప్రకాశంగారి సాహచర్యము తమకు ఉండవచ్చుగాని, వారికి ఉన్న గుణాలలో శతాంశమైనా లేని తాము ప్రకాశంగారిని గూర్చి మాట్లాడటానికి అధికారం కలిగిలేమని శ్రీ విశ్వనాథం అన్నారు.

ఆంధ్ర ఉద్యమం, స్వాతంత్ర్య సమరంలో ప్రకాశంగారు నిర్వహించిన పాత్ర చాలా గొప్పదన్నారు.

ఉద్దండులైన రచయితలు గల 'స్వరాజ్య' పత్రిక సంపాదకులుగా బ్రిటిష్ ప్రభుత్వానికి పక్కలో బల్లెంగా ఉంటూ స్వయంగా ఆయన ఎన్నో రచనలు చేశారని, అలాంటి స్వరాజ్య పత్రికలు ఈ ప్రదర్శనలో పెట్టిన ఒకపత్రికైనా మనవో ఎక్కడా కనిపించక పోవడం విచారకరమన్నారు.

ధైర్యము, త్యాగము లక్షణాలు కలిగిన మూర్తి వారని, వారి పేరు చిరస్థాయి చెయ్యడానికి ముఖ్యమంత్రిగా శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు ఈ ఉత్సవ సంఘాన్ని చేయగా శ్రీ నరసింహారావు ముఖ్యమంత్రి అయ్యాక ఎంతో ఉత్సాహంతో కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నందుకు ధన్యవాదాలు చెప్పారు.

తాము అన్ని జిల్లాలు చూశామని, ప్రకాశంగారి పేరిట కళాశాలల్లో పతకాల ఏర్పాటు, పత్రికా రచన క్షేత్ర సంస్థ ఏర్పాటు, భవనాల నిర్మాణం చేస్తామని చాలా చోట్ల చెప్పారని ఇది శుభసూచకమని, ప్రకాశంగారి చిత్రప్రదర్శనాన్ని స్వాతంత్ర్యోద్యమంలో ముఖ్య పాత్ర నిర్వహించిన నవ్వరులుగారు ప్రారంభించడం శుభసూచకమని చెప్పారు.

—:o—

నాగర్‌కోయిల్, ఆగస్టు 23: త్రివేండ్రం—కన్యాకుమారి—తిరునల్వేలి రైలు మార్గానికి కరుకుస్థానాన్ని చేయటానికి సెప్టెంబర్ 6వ తేదీన కన్యాకుమారికి వచ్చినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాగర్‌కోయిల్ కూడా సందర్శించగలరని తెలుస్తున్నది.

## ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రపక్షామం

రాజ్యసభలో శ్రీ వి. బి. రాజు వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23: ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 21జిల్లాలోను 19 జిల్లాలో దుర్భిక్ష పరిస్థితి తీవ్రంగా వున్నదని నేడు రాజ్యసభలో శ్రీ వి. బి. రాజు (కాంగ్రెసు) చెప్పారు.

గత యేడాదిలో వచ్చిన దుర్భిక్ష స్థితి కొన్నిచోటులో ఈ యేడాది మరింత తీవ్ర రూపం దాల్చినదని, పంటలు ఎండి పోయినవని త్రాగటానికి నీరు లభించడం లేదని పశుగ్రాసం లభించనందున రైతులు తమ పశువులను కబేళాలకు పంపుతున్నారని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ఈ పరిణామాల వల్ల శాంతి, భద్రతల పరిస్థితి కూడా ఏర్పడుతున్నదని ఆంధ్రప్రదేశ్‌లో వాస్తవంగా ఏ పరిస్థితులు వున్నదీ, క్షామ ప్రాంతాలలో ఎట్టి చర్యలు తీసుకుంటున్నదీ ప్రభుత్వం ,పార్లమెంటుకు విశదీకరించాలని శ్రీ రాజు కోరారు.

ఆంధ్రప్రదేశ్ ఏటా ఆరు లేక ఏడు లక్షల టన్నుల బియ్యం కేంద్రానికి పంపుతున్నదని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కు మరికొన్ని ఇవ్వాలని కోరిన ఏడిని నుంచి చేయాలని ఆయన కోరారు.

## మేరుసమానధీరుడు, దూరదృష్టి గల ప్రజా నాయకుడు టంగుటూరి ప్రకాశం

హైద్రాబాద్‌లో ఆంధ్ర కేసరి ఛాయాచిత్ర ప్రదర్శన ప్రారంభిస్తూ గవర్నర్ ఖండూభాయ్ దేశాయ్ జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 23:

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, మణిపూర్ నుంచి ద్వారక వరకు ఎందరో భారతీయులను స్వాతంత్ర్య సముపార్జనకు నడుముకట్టి పని చేయడానికి ప్రేరేపించిన మహాధీరులయిన నాయకులలో ప్రకాశంగారు ఒకరని. రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నేడిక్కడ జోహార్లర్పించారు.

ప్రకాశం శతజయంతి సందర్భంగా జూబిలీ హాలులో ఏర్పాటయిన ప్రకాశం జీవిత సంఘటనల ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ మధ్యదళారులకు తీసివేసి, దున్నేవాడికే భూమి నివ్వాలనే కార్యక్రమాన్ని, ఉత్పత్తి వినియోగదారుల సహకార సంఘాలను స్థాపించి, భావితరాలకు మార్గదర్శి అయిన నిర్మాణ కార్యక్రమదక్షుడు శ్రీ ప్రకాశంపంతులు అని ఆయన పేర్కొన్నారు.

సభకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. మంత్రులు, ప్రభుత్వాధికారులు, అధికారులు పలువురు వచ్చారు.

సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ పి. రామనరావు మాట్లాడుతూ, ప్రకాశం ప్రదర్శన అనుస్రగంగా వుండవచ్చుగాని, పిలైనంతవరకు అనేక సంఘటనలను తెలిపే ఛాయా చిత్రాలను ప్రదర్శించామని, దాన్ని గవర్నర్‌గారు ప్రారంభిండం ముదావహమని చెప్పారు. ప్రకాశం శత జయంతి ఉత్సవాలు 1973 ఆగస్టు 23 వరకు జరుగుతాయని, అనేక విద్యా సంస్థలకు, ప్రాజెక్టులకు, సంక్షేమ కార్యక్రమ ప్రాజెక్టులకు ప్రకాశం పేరు పెట్టాలని ముఖ్యమంత్రి ఆధ్వర్యాన వున్న శతజయంతి ఉత్సవ సంఘం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

అక్టోబరు 16 వ తేదీన తంతి తపాలా శాఖవారు ప్రకాశం స్టాంపు ఒకటి ప్రచురిస్తారని ఆయన ప్రకటించారు. శతజయంతి సంఘ ఉపసంఘంవారు జిల్లాలన్నీ తిరిగి ఉత్సవ ఏర్పాట్లు చేసివచ్చారని ఆయనచెప్పారు. ప్రకాశం జన్మదినమాసంగా ప్రకాశించిన నాయకులలో ఒకరని, ప్రకాశం అంటే ఆంధ్ర దేశమేనని ఈ ఉత్సవాలు జయప్రదంగా జరగాలని ఆయన అన్నారు.

గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ తమ ప్రసంగంలో ఇలా చెప్పారు : "ప్రకాశం జీవితంలో కొన్ని సంఘటనలను ప్రదర్శించిన ఛాయా చిత్ర ప్రదర్శనాన్ని నన్ను ప్రారంభించమని చెప్పినందుకు నేను ధన్యవాదాలు చెబుతున్నాను. మన భారతమాతకన్న మహాధీరులయిన పుత్ర రత్నాలలో ప్రకాశంపంతులుగారు ఒకరు.

"మహారాష్ట్రకు తిలక్ మహాశయుడు నిట్లే, ఆంధ్రవారికి ప్రకాశం అటి. త్యాగము, నిరపేక్ష ప్రకాశాన్ని దేశమంతటి లోను గొప్పవాడ్నిగా చేశాయి. పరదాస్య విమోచనకు నడుముకట్టి పనిచేసిన మహానాయకులలో ఆయన ఒకరు. గాంధిజీ పిలుపును అందుకొని, మంచి ఆదాయం వచ్చే రోజులలో న్యాయవాద వృత్తిని వదలిపెట్టి తన జీవితాన్ని స్వాతంత్ర్య ఉద్యమానికి అంకితం చేసిన మహా మనీషి.

"అనేక రంగాలలో ఆయనదే ముందడుగు నిర్మొహమాటంగా మనసులో వున్నది జంకు గొంకులేకుండా మాట్లాడే స్వభావం ఆయనది. వారిది ఉదేక స్వభావమని చెప్పినా అంతటి యోచనాపరుడు, అంతటి దీర్ఘదర్శి, భావాన్ని, కార్యాన్ని సమన్వయంచేసి ప్రవర్తించిన నిర్మాణ కార్యకర్త మరొకరులేరు. రాజకీయాలు అంటే ఆయనకు ఎంత ఆసక్తో, ఖద్దరు, కుటీర పరిశ్రమలు, ఆస్పృశ్యతా నివారణ, గ్రామ స్వరాజ్యం, ఇవన్నీ ఆయన కన్నకలలు. వాటి సాధనకు ఆయన అహర్నిశలు కృషి చేశారు.

"ఆయన అక్షరాలా గాంధి అనుయాయుడు. త్రికరణశుద్ధితో ఆయన అధికారంలో వున్నప్పుడు, లేనప్పుడు కూడా ఆ కార్యక్రమాలను అమలుచేసిన నాయకుడు. కుట్రలు అంటే ఆయనకు విరగివు. వారి తర్వాత తరానికి చెందిన మాబోటి వాళ్లము వారి ప్రేరణవల్లనే వారు కల్గించిన ఉత్తేజంవల్లనే స్వరాజ్య సమరంలోకి ఉరికాము.

"అయితే గాంధిగారితో సహితము ఆయన అభిప్రాయభేదం వచ్చినప్పుడు బాహాటంగా చెప్పగలిగిన ధైర్యశాలి. ఆయన అంతరంగం నిష్కల్మషమైనది. ప్రజలను ఎంతో ప్రేమించాడు. పేదలను ప్రేమించాడు.

"1937లో మంత్రి అయినప్పుడే— ఈనాడు మనం గొప్పగా చెబుతున్నటువంటి కార్యక్రమాన్ని జమీందారీల రద్దుకు అంకు

(మిగతా 6వ పేజీలో)

## ఆర్. ఎం. ఎస్. సభలో కొట్లాట: ఒక వ్యక్తి తలకు గాయాలు

విజయవాడ, ఆగస్టు 23: విస్సన్నపాయంత్రం స్థానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన ఆర్. ఎం. ఎస్. మూడు, నాలుగు తరగతుల ఉద్యోగుల సంయుక్త సమావేశం గందరగోళంతో ముగిసింది. ఆంధ్ర సర్కిల్ పోస్ట్‌మాస్టర్ జనరల్‌కు వ్యతిరేకంగా తలపెట్టిన ఆందోళనా కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటయింది. ఈ ఆందోళన విషయంలో వివిధ శాఖల అభిప్రాయాలు తెలుసుకోవడం జరగలేదని కొందరు సభ్యులు ఆందోళనకు వ్యతిరేకులని తెలుస్తున్నది.

ఆ వ్యతిరేకులయినవారు నిన్నటి సమావేశంలో సమావేశ కర్తలనుంచి కొన్ని అంశాలపై వివరణ కోరినప్పుడు, సమావేశకర్తలు సమాధానా లివ్వడానికి నిరాకరించారు. ఈ లోగా అయిదుగురు సభ్యులు ఒక సభ్యునిపై ఇనుపకుర్చీ దాడిచేసి అతని తల పగలకొట్టారు. ఈ విషయం విజయవాడ 5 వ నెంబర్ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తులో వున్నది.

## "విశ్వసుమత" నౌక జలప్రవేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 23: హిందుస్థాన్ నౌకా నిర్మాణ సంస్థ నిర్మించిన 62 వ నౌక విశ్వసుమత నేడు విశాఖపట్నంలో జలప్రవేశం చేసినది.

13400 డి. డబ్ల్యు. టి శక్తి గల ఈ వాణిజ్య నౌక భారత నౌకా వాణిజ్య సంస్థకోసం నిర్మించబడింది.

—:o—

## 29 న వెనుకబడిన తరగతుల శాసనసభ్యుల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 23: వెనుకబడిన తరగతులకు చెందిన కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశాన్ని శాసనసభా కాంగ్రెస్ పక్షం కార్యదర్శి శ్రీ తులసీదాస్ ఆగస్టు 29 న యిక్కడ ఏర్పాటు చేస్తున్నారు.

యర్షిక్ష పరిస్థితితో పాటు, వెనుకబడిన తరగతులకు సంబంధించిన సమస్యలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది.




## నర్సాపురం పురవీధులలో 'మున్సిపల్ టీచర్ల' యాచన

నరసాపురం, ఆగస్టు 23 : మున్సిపల్ ఉపాధ్యాయులు గత 14 రోజులనుండి నిరవధికముగా సమ్మెచేస్తూ తమ దీనావస్థను ప్రజలకు తెలుపు జేయడానికి గాను సామూహిక యాచనా కార్యక్రమం చేపట్టి పురవీధుల వెంబడి యాచన కార్యక్రమం ప్రారంభించారు. సమ్మె ప్రారంభమై 14 రోజులైనా మున్సిపాలిటీ కాని, ప్రభుత్వంగాని సమ్మె విరమింప జేయుటకు ఏ ప్రయత్నము చేయనందుకు పురజనులు తీవ్ర అసమ్మతి తెలుపుతున్నారు.

స్థానిక యువకవిత్రి నారాయణమూర్తి కళాశాల అధ్యాపకులు ఉపాధ్యాయులకు సహకారంగా 21వ తేదీన తమ విధులను నిర్వర్తించ లేదు. స్వ.ని.

## స్వాతంత్ర్యయోధుల ఫింఛను దరఖాస్తులు

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : స్వాతంత్ర్య యోధులు ఫించనుకై దరఖాస్తులు పంపుకొనటానికి గడువు లేదనీ, వారు దరఖాస్తులు పంపుకొనటానికి వీలున్నదనీ నేడు లోక్‌సభలో ప్రభుత్వము ప్రకటించింది.

స్వాతంత్ర్య యోధులు దరఖాస్తులు పంపుకొనటానికి సౌకర్యాలు కల్పించవలసిందిగా రాష్ట్రాలను కోరినట్లు కూడా ప్రభుత్వం తెలిపింది.

## స్వయం వ్యక్తిత్వ సాధనకు కృషి చేయడం ఆంధ్రుల కర్తవ్యం

ముఖ్యమంత్రి నరసింహారావు ఉద్బోధ: ప్రకాశాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23 : ఇతర రాష్ట్రాల వారితో పోల్చినప్పుడు తెనుగువారికి ఒక వ్యక్తిత్వము, స్వరూప నిర్ణయము ఇంకా ఏర్పడినట్లు కనిపించదని, అందుకు ఇతర రాష్ట్రాలల్లో కలిసివుండడం, కలిసినా, కలుసుకున్నా కలిసి వుండాల్సి రావడం కొంతవరకు కారణమని, ఆ వ్యక్తిత్వాన్ని నిర్మించాలంటే ఒక వ్యక్తి అవసరమని గ్రహించాలని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇవాళ జూబిలీహాలులో జరిగిన ప్రకాశం ప్రదర్శన ఉత్సవానికి అధ్యక్షత వహిస్తూ ఉద్బోధించారు. ఎవరికీ వ్యక్తిత్వం రాకుండాచేసే ప్రత్యేకత తెనుగువారికి వున్నదని, ప్రకాశం పేరు చెప్పి తెనుగువారంతా ఏకమై భావితరాలకోసం, తెనుగు దేశ శ్రేయస్సుకోసం కలసి పని చేయాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీ నరసింహారావు ఇలా చెప్పారు : "మనకు ఒక వ్యక్తిత్వాన్ని నిర్మించాలంటే ఒక వ్యక్తి అవసరం. ఇతర రాష్ట్రాలలో వున్న సంగతులు చూస్తే ఆ రాష్ట్రం పేరు చెబితే ఫలానివారు అని స్మరణకు వచ్చేస్తుంది. వారి పేరు చెప్పనవసరం లేదు. అయితే మన ప్రత్యేకత ఏమంటే, ఎవరికీ వ్యక్తిత్వం రాకుండా చేసే లక్షణం. ఇంతవరకూ అదే చేస్తూ వచ్చాము (నవ్వు). ఇకనైనా మనం వ్యక్తిత్వాన్ని నిరాకరించుకోవాలి. వ్యక్తిత్వం వస్తూంటే విభేదాలు చేరుతూనే వుంటాయి. ప్రత్యక్షంగా అందరు దోహదం చేస్తే అది తండ్రగా సాధ్యం అవుతుంది. స్వాతంత్ర్య సముపార్జనలో నాయకులను నమించిన అందరు నాయకులల్లో ప్రకాశం పంతులుగారి వ్యక్తిత్వం సంపూర్ణమైనదిగా వున్నది. అందువల్ల వారిని మన నాయకులుగా స్వీకరిస్తే, ఆయన చరిత్రలోనూ ఇలా ఎవరు ఇబ్బంది లేదు. [illegible]

(మిగతా 6వ పేజీలో)

హోం యిమోషనల్ వైద్య విధానమునై తెలుగులో సమగ్రమైన పోస్టల్ బ్యూటీస్ ఇవ్వబడును.
ప్రాస్పెక్టస్ కొరకు మాకు వ్రాయండి.
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోలిస్టిక్ మెడిసిన్,
27-1—24, ఏలూరు రోడ్,
గవర్నరుపేట, విజయవాడ-2

మిషినరీ & పని ముట్లు

కరమ్ (KARAM) వారి జాంటల్ బోరింగు మిషను మరియు రాడ్స్ & పారి జాంటల్ బోరింగు మిషను వివిధ పరిమాణములలో అర్డర్లపై లభించగలవు. ప్రభుత్వ శాఖలందు ఋణములకూడా యేర్పాటు చేయబడును. వివరములకు: M/S. Ajantha Trading Company, 121, Lloyds Road, Madras-86, Phone: 810209

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నోటిఫికేషన్

హైదరాబాద్ మరియు వరంగల్లు జిల్లాలలో గల రెండు సిమెంటు ఆయుర్వేదిక్ కళాశాలలందును, మరియు హైదరాబాద్ జిల్లాలో గల 5½ యేండ్ల ఆయుర్వేద మెడికల్ డిగ్రీ కోర్సులందు ప్రవేశములు పొందు నిమిత్తము:—

పై కళాశాలలో గల 5½ యేడాది B. A. M. S. ఎం., బి. యస్. ఎం. ఎస్. డిగ్రీ కోర్సులు మొదటి సంవత్సర తరగతులలో ప్రవేశములు పొందుటకై దరఖాస్తులను అందు కొనుటకు ఆఖరు తేది 30—8—1972.

ఇతర వివరములకు పత్రికలు ప్రాస్పెక్టస్ కొరకు వ్రాసి కింది అడ్రసుగల వారికి వ్రాయగలరు.

డి. శివనందన్,
డైరెక్టర్,
ఇండియన్ మెడిసిన్స్ అండ్ హోమియోపతి,
హైదరాబాద్

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము బిల్ పెండరు నోటీసు

38/A4/71 తేది 25-3-72

వివరణ తేది 14-8-72

ఈ క్రింద పేర్కొనబడిన కంట్రాక్టు పనులకుగాను సీలు వేసిన టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించిన తేది 17—8—72 నుండి 21—9—72 కు పొడిగించబడినది.

టెండరు ఫారములు యిప్పటికు నిర్ణయించబడిన కాలము 15—9—72 నుండి 18—9—72 తేదీల వరకు పొడిగించబడినది. టెండరు ఫారములు కొరకు చలానాతో కూడిన దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది కూడ 14—9—72 వరకు పొడిగించబడినది.

మిగిలిన షరతులన్నియు యథావిధంగా యుండును.

(1) 306 కి.మీ. మైలు 60/8)లో బెనారస్ కెనాల్ కామిరిన్ రోడ్డులో వంతెన పునర్నిర్మాణము.

(2) 389 కి.మీ. (మైలు 111/8)లో బెనారస్ కెనాల్ కామిరిన్ రోడ్డులో వంతెన పునర్నిర్మాణము.

(3) 240 కి.మీ. (మైలు 19/4—5) లో బెనారస్ కెనాల్ కామిరిన్ రోడ్డులో వంతెన పునర్నిర్మాణము.

(డి. శ్రీనివాసమూర్తి)
సూపరింటెండింగ్ ఇంజనీరు,
కడప సర్కిల్, కడప.

## శ్రీశ్రీశ్రీ పీఠ బహ్మాం భక్తులకు విజ్ఞప్తి

మహా భక్తులారా!

మేము శ్రీ పోతులూరి వీరబ్రహ్మస్వామి సేవలు గత ఆరు సంవత్సరములనుండి చేయుచూ, వెతుకుచున్నాము. కాబట్టి ఎవరైన భక్తులు క్రింది తత్వమునకు అర్థం చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

తత్వము: "శం జన్మ మిక దుర్లభ మురా వోరి సా జన్మ సాకార నడుచిది గనరా ॥శం॥ పంచాక్షరీ మంత్రం పఠన చేయరన్న పఠన చేసిన యముడు పారిపోవునన్నా, పారి పోతి అంబ ఫల మిచ్చునన్న, ఫలము నందిన వాడు పరమ గురుడన్న ॥శం॥ మూడు ఆరు నాకిళ్ళు మాయవలెనన్న మూక్తి నాకిట గలిచి తలుపుదీయన్న ॥శం॥ తలుపు తీసిన అంబ తేజ మిచ్చిన్న, తేజమందినవాడు రాగురుడో అయ్య ॥శం॥ ఆరు నదుబలీద అమి యున్నదన్న అంబతో దురాంబ ఆట్లాడునన్న, ఆటాటలో మంచి అర్థమునదన్న అర్థ మెరిగినవాడు వారిగురుడన్న ॥శం॥ నాసికములో దృష్టి నడిపించుమన్న నడిపించి వారి నీవు నమ్మియుండన్న, నమ్మి నవరత్నములు పీఠ యొక్కన్న పీఠమెక్కిన అంబ పిలచునో యన్న, పిలిచినంతట నీవు నిలుచుండుడన్న, నిలిచినంతట వాడు నిజము గురుడన్న, జంట క్రోవుల తెలిసినంటి యూడన్న అంటి యూడి మేన్మరిచి యుచ్చె నిలువన్న, మేను మరచి మంట నాదము వినుమన్న నాదము విని పోతులూరి నమ్మియుండన్న ॥శం॥".

ఈ అర్థం చెప్పి నవ రత్నముల పీఠమును ఎక్కినవారే నిజ గురువు. వారే మోక్షం, ముక్తి ఇవ్వాలి. కాన వారు పరిష్కరైనా చూపించాలి లేక పరి చిన్నదైనా పెట్టాలి. లేదా పరమ బ్రహ్మం స్వయంగా వచ్చి తోకముడు నొడించి పై తత్వమునకు అర్థం విప్పి అప్పుడే పరబ్రహ్మ అవతారి దేవుడనని మేము కోరుచున్నాము.

ఇట్లు,
[illegible] శంకరమ్మ
అనంతం,
కోటిమునుపల్లి (నందికొట్కూరు తాలూకా, కర్నూలు జిల్లా.)

## మోపిదేవిలో 'స్కూలు కాంప్లెక్సు'

### కృష్ణాజిల్లా డి. ఇ. ఒ. చే ప్రారంభం

మోపిదేవి, ఆగస్టు 23: కృష్ణాజిల్లా అవనిగడ్డ పంచాయితీ సమితికి చెందిన మోపిదేవి జిల్లా పరిషత్ హైస్కూలులో "స్కూలు కాంప్లెక్స్"కు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యస్. వెంకటస్వామి ప్రారంభోత్సవం జరిపారు. అవనిగడ్డ సమితి అధ్యక్షులు శ్రీ మండల వెంకట స్వామి అధ్యక్షత వహిస్తూ, దేశంలో విద్యా స్థాయి పెరగ వలసిన ఆవశ్యకత కలదని మాతృభాషను బోధనాభాషగా వుండాలనే వారించేవారనేకమంది వారి బిడ్డలను ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చదివించడం శోచనీయమన్నారు.

అతిథులకు కాంప్లెక్స్ చైర్మెన్ శ్రీ పమర్తి సీతారామశర్మ, డిప్యూటీ యస్ పెక్టరు ఆఫ్ స్కూల్సు (కార్యదర్శి) శ్రీ వి. రామారావు స్వాగత మిచ్చారు. శ్రీ శ్రీనివాస అయ్యంగార్ మాట్లాడుతూ యీ పథకం క్రింద 28 పాఠశాలలు గలవని, 15 గ్రామాలలో 3000 విద్యార్థి, విద్యార్థినులు యీ పథకం క్రింద విద్య అభ్యసిస్తారని తెలియ జేశారు.

శ్రీ యస్. వెంకటస్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక పూర్వము ఆర్థిక స్థోమతగలవారే చదువునందు ఆసక్తి చూపారని, అనంతరం ఎక్కువ మంది చదువు కోవడానికి అవకాశాలు కల్పించడ్డాయనీ, విద్యాప్రమాణాలు తగ్గిపోయిన మాటవాస్తవమనీ అంగీకరిస్తూ తిరిగి ఆట్టి ప్రమాణాలు పెంచడానికి యిటువంటి స్కూలు కాంప్లెక్సు అవసరమని అన్నారు. కృష్ణాజిల్లాలోనే కాక రాష్ట్రంలోనే మొట్టమొదట స్థాపించబడ్డ స్కూలు కాంప్లెక్సుకు విశిష్ట స్థానం లభించిందనీ, అది ఉపాధ్యాయుల త్యాగశీలత, కృషిపై ఆధారపడి వున్నదనీ తెలియ జేశారు.

శాసనమండలి సభ్యులు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రంలో వలె మన రాష్ట్రంలో కూడా, పాఠశాల అభివృద్ధి పథకాలను అమలు పర్చాలన్నారు. పాఠ్య ప్రణాళికలను, విద్యాపథకాలను తయారు చేసే ముందు ఉపాధ్యాయుల సలహాలు పొందడం అవసరమన్నారు.

సభలో శ్రీయుతులు టి. కోటేశ్వరరావు, ఎం. వి. కృష్ణారావు, జి. ఎస్. వి. రామారావులు స్కూలు కాంప్లెక్స్ అమలుజరుగవలసిన తీరును తెలియజేశారు. అధ్యక్షులవారి తుది పలుకులలో మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ తమ భేదములను విస్మరించి త్యాగాన్ని అలవర్చుకోవాలని సలహానిచ్చారు.

—:o:—

## నెలసూరిలో ప్రకాశం విగ్రహం భాట్టం ఆవిష్కరణ

గుడివాడ, ఆగస్టు 23: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేటి ఉదయం నెలసూరిలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అదేరోజు సాయంత్రం కృష్ణాజిల్లాలోని నందిగ్రామంలో కొత్తగా నిర్మించిన ఆంధ్ర కేసరిగురుకులాన్ని ప్రారంభోత్సవం చేస్తారు. ఈనెల 25 నుండి 28 వరకు మంత్రి విశాఖపట్నంలోని దుర్భిక్ష ప్రాంతాలను సందర్శిస్తారు. నవంబరు 30 న కృష్ణాజిల్లా దివిలూకా కూచివూడిలో సిద్ధేంద్ర క్షేత్రంలో జరిగే సిద్ధేంద్రయోగి జయంతి ఉత్సవాలలో (పాల్గొంటారు. తమ పర్యటన కార్యక్రమాన్ని మంత్రి నిన్న గుడివాడలో పత్రికా విలేకరులకు తెలియజేశారు.

(స్వ.వి)

—:o:—

చండీమర్, ఆగస్టు 23: హిస్సార్ జిల్లాలో, కుటుంబ నియంత్రణ ప్రత్యేక కార్యక్రమం కింద సెప్టెంబరు 15 నుంచి నెల రోజులలో 21 వేల మందికి సంతాన నిరోధక ఆపరేషనులు చేయడానికి నిర్ణయించింది.

## జ్యోతిషము

జాతకాలు, పేరు మార్పు

12 నెలలు జాతకము రు. 2/— పత్రిలు 3 రు 2/— వి. పి. పి. వారి ఆదాయం పూర్తి పేరు, సమారువయస్సు, జాతకం వ్రాసిన తేది, టైము తెలిసిన చాలును. పాసుగాన్ జ్యోతిషాలయము, 2వ లైను, పల్లారి పేటలు, పోస్టు నెం. 21406 గుంటూరు 2—

## మిలిటరి ఇంజనీరు సర్వీసెస్

ఈ క్రింద వివరించిన పనులకు సంబంధించిన టెండర్లకు దరఖాస్తులు 28—8—72 వరకు రాయాలు చేయవలసినదిగా చీఫ్ ఇంజనీరు, దక్షిణ జోన్, పోర్టు బ్లెయిర్ జెట్టీ, మద్రాసు—9 వారు కోరుచున్నారు.

(1) అరువంకాడు, కార్టయిట్ ఫ్యాక్టరీ యందు వెలిసైపు యాంక్లిఫికేషన్ పనులు—స్టీమేటు ఖరీదు రు. 8.70 లక్షలు.

(2 అనమ 23 ఇడి యందు సింగిల్ కామడేషన్ మరియు మెస్ నిర్మాణము. స్టీమేటు విలువ రు. 17.39 లక్షలు.

వివరములకు తేది 23—8—72 గం. ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 683(583)/72

## ఇందిరాగాంధీ కార్యక్రమాలపై శ్రీ రంగా పరిపూర్ణ విశ్వాసం

### ఆంధ్రరత్న భవన్‌లో విజయవాడ కాంగ్రెస్ చేసిన ఘన సన్మాన సభలో వివరణ

విజయవాడ, ఆగస్టు 23: 'తండ్రి తాతల' లాంటి కాకలు తీరిన యోధులతో ధైర్య శౌర్య సత్తా, సామర్థ్యాలతో పోరాడి తిరుగుబాటు చేసి, ప్రజలకు స్వాతంత్ర్యాన్ని కర్మమయ్యే భాషలో మాట్లాడి వారిని కదిలించిన శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెసుకు నూతన జవసత్వాలను ఇచ్చింది. ప్రజలామె మాటలకు కదిలారు. నేడామె నాగ్దానం చేసిన కార్యక్రమాలున్నాయిలవినెరవేరాలి. వాటికి చేయూత నివ్వటానికి ప్రజల కోసం నేను కాంగ్రెసులో చేరాను. ఈ నాటి కాంగ్రెసులో అవసరమైన మార్పులన్ని వచ్చాయి అని కాంగ్రెసులో చేరిన ఆచార్య ఎన్. జి. రంగా నిన్నసాయంకాలం విజయవాడ సిటీకాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన ఘనస్వాగత సత్కారాలకు సమాధానంగా వివరించారు.

సమావేశానికి రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షత వహిస్తూ, రంగాగారు నేడు దేశంలో గల అన్ని పార్టీల నాయకులకు ఆదికాలంలో నేతృత్వాన్ని తాంగ పాఠశాలల ద్వారా శిక్షణ యిచ్చారని వారు కాంగ్రెసులో చేరటం మహత్తర సంఘటన అని పేర్కొన్నారు. శ్రీ గౌతులచ్చన్న కూడా శ్రీ రంగాని అనుసరించే విషయం ఆలోచించాలని సూచించారు.

శ్రీ రంగా 20 సంవత్సరాల క్రితం వదిలిపోయిన ఆంధ్రరత్న భవన్‌లోకి నేడు అడుగు పెట్టారు. వారిని మనంగా పూరేగిస్తూ వేద మంత్రయుక్తమైన ఉశీర్వచనాది లాంచనాలతో పూల మాలలతో ముంచెత్తుతూ స్వాగతించిన కాంగ్రెసు కార్యకర్తలు చరిత్రాత్మకమైన పెట్టణ కాంగ్రెసు భవనంలోకి తీసుకొనివచ్చారు.

శ్రీ రంగా కాంగ్రెసులో యింతటి మార్పు వైతన్యం వస్తాయని తాను అనుకోలేదుఅన్నారు. ప్రజల ఎదుట శ్రీమతి యిందిరాగాంధి చేతిలో "ఎత్తుగా వోడిపోయినారా" ఒకసారికాదు రెండు సర్యాయాలు అని పేర్కొంటూ యీ నోటిని ప్రజల కోసం స్వీకరించి ప్రజలకోసమే రైతు కూలీరాజ్య స్థాపన కోసరమే యీ నాడు కాంగ్రెసులో చేరిపోయామని స్పష్టం చేశారు.

ఇంకా యిలా అన్నారు: శ్రీమతి ఇందిరాగాంధి శ్రామిక జనుల భాషలో మాట్లాడింది. 'గుర్తు'తో ప్రమేయం లేకుండా వారిలో ఒక "వూపు" వచ్చింది. వారు కదిలినారు. లేచినారు. ప్రజల ప్రక్కనే కాంగ్రెసు ఉండాలి. ప్రజల ప్రక్కన "ఇందిరమ్మ" ఉన్నది. కనుక ప్రజల ప్రక్కన వారి పేవకై యిన్ని దశాబ్దాలుగా కృషి చేస్తున్న నేను ఆమెకు మద్దతు యివ్వటానికి ఆమె వాగ్దానాలను నెరవేర్చటంలో చేయూత యిస్తే తిరిగి కాంగ్రెసువాణ్ణి అయ్యాను.

1925లో 5 ప్రజకోసమై తే నేను నడుం కట్టానో ఆ ప్రజ ఈ నాడు "ఇందిరమ్మ"తో ఉన్నారు కనుక ప్రజల కావాలి అంటేవారి ఆశయ సిద్ధికావాలి. వారి ప్రతికావాలి అంటే ఆమెతో కలిసి పనిచేయాల్సిందేనన్న నిర్ణయానికి వచ్చాం.

వాస్తవానికి యీ విషయం 1972 నాటికే గ్రహించామని కూడా శ్రీ రంగా వివరించారు. తమకు 1972లో అభ్యర్థులను పెట్టాలని కూడా అనిపించలేదు ఉన్నారు. దేశంలో ప్రతి పక్షాలుండరాదని తాము అనలేదు అని ప్రజలకై ఉద్దేశించిన కార్యక్రమాలు గల పార్టీలుండాలి కాని కేవలం వ్యతిరేకించే పార్టీలు కాదని అన్నారు.

కాంగ్రెసువారు "తగాదాలు" రాజకీయపు పోటీలు స్పర్థలు విడనాడి శ్రీమతి గాంధి కార్యక్రమాన్ని కొనసాగించి రైతుకూలీ గ్రామీణులకు సుఖశాంతులివ్వాలని శ్రీ రంగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ రంగాను సిటీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పండూ సాహెబ్, శ్రీరాంపల్లె సద్యుడ్ అప్పలస్వామి, శ్రీ తాతినేని జనార్థనరావులు మాతృ వస్త్రాలతో సత్కరించారు. ఈ సమావేశానికి స్వతంత్ర పార్టీనివదిలి శ్రీ రంగాను అనుసరించిన ఎం. ఎల్. ఏ యడ్లపాటి వెంకటరావు స్వతంత్ర సిటీ కార్యవర్గాన్ని వదిలి కాంగ్రెసులో చేరిన శ్రీ నజ్జకోట సూర్యనారాయణ రావు చౌదరి ఎం. ఎల్. సి. శ్రీ రోశయ్య పీర మానవేని సుబ్బారావు పట్టణ కాంగ్రెసు ప్రముఖులు పెద్ద సంఖ్యలో ఆనందాతిరేకాన్ని వెల్లడి చేసే కాంగ్రెసు కార్యకర్తలు హాజరైనారు.

శ్రీ చదలవాడ వెంకటరావు స్వాగతంచెప్పారు. శ్రీ తుర్లపాటి కుటుంబరావు రంగాగారి రాజకీయ జీవిత చరిత్రను విపులీకరిస్తూ శ్రీ రంగా ప్రజల మనిషి. వారిలాగే మరొక సేవాతత్పరుడైన శ్రీ తెన్నేటి విశ్వనాథం కూడా కాంగ్రెసులో చేరాలి" అని విజ్ఞప్తి చేశారు.

శ్రీ రంగాను పార్టీలోకి స్వాగతం చెప్పుతూ హర్షాతిరేకంతో శ్రీయుతులు రోశయ్య, వడ్డి పాటి వెంకట్రావు, దమ్మాలపాటి రామారావు ఎం. ఎల్. ఏ అసన్‌పాషా(ఎం. ఎల్. ఏ) బుచ్చి రామశేషయ్య, ఎం. అప్పలస్వామి, శ్రీమతి చెన్నుపాటి విద్య, శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రభృతులు మాట్లాడారు. శ్రీ రంగా పార్టీలో కార్యక్రమం కోసం చేరారు కాని పదవులకోసం కాదు. అని వారు ప్రశంసించారు. సిటీ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కోట సుబ్రహ్మణ్యం సన్మాన పత్రం సమర్పించారు. సిటీ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. రావువారావు నాయుడు వందన సమర్పణ చేశారు.

## బాంబు ప్రేలి ఆరుగురి మృతి

### పల పురికి గాయాలు

బెల్‌ఫాస్ట్, ఆగస్టు 23: న్యూలీ రిపబ్లికన్ లో నిన్న ఒక బాంబు ప్రేలి ఆరుగురు వ్యక్తులు మరణించారు. పలువురు గాయపడ్డారు.

ఐరిష్ రిపబ్లిక్‌లో గల సమీపపు పట్టణపు ఒక క్లబ్బుపై దాడి పద్ద ఈ ప్రేలుడు సంభవించింది.

## సిమెంటు పరిశ్రమలో సమ్మె

### ప్రధాని జోక్యానికి యజమానుల సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 23: సిమెంటు పరిశ్రమలో ప్రస్తుతం కొనసాగుతున్న సమ్మెను అంతమొందించేందుకు జోక్యం చేసుకోవలసిందిగా ఆ పరిశ్రమ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కోరింది.

సిమెంటు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. డి. పి నిన్న ఢిల్లీలో ఈ విషయం పత్రికా విలేకరుల గోష్ఠిలో తెల్పుతూ, ప్రధానమంత్రితో సమావేశం కోసం తాము అభ్యర్థన చేశామన్నారు.

సిమెంటు పరిశ్రమలో వేతనాల వివాదానికి న్యాయ సమ్మతము, సామరస్య పూర్వకము అయిన పరిష్కారం సాధించడానికి కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ చేసిన ప్రతిపాదనలను కార్మికులు తిరస్కరించినందున మొన్న జరిగిన చర్చలు విఫలమయ్యాయని ఆయన తెల్పారు.

## ఇద్దరు కేంద్ర ఆర్థిక శాఖ అధికారులపై ప్రాసిక్యూషన్ చర్యలు

### సి. బి. ఐ. సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 23: గత మూడు సంవత్సరాలలో తమ ఆదాయ వనరులకు మించి సంపద కలిగి ఉన్నందుకు కేంద్ర ఆర్థిక శాఖకు చెందిన ఇద్దరు మొదటి తరగతి అధికారులను ప్రాసిక్యూట్ చేయవలసిందిగా సి. బి. ఐ. సిఫార్సు చేసిందని రెవిన్యూ, ఖర్చు శాఖమంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ నిన్న రాజ్యసభలో లిఖిత పూర్వకంగా తెలియజేశారు.

ఒక కేసులో కేంద్ర నిఘాసంఘం సలహా సంప్రదింపులతో వ్యవహారం పరిశీలనలో ఉన్నదనీ రెండవ కేసులో ప్రాసిక్యూషన్ చర్యలు ప్రారంభమయ్యాయనీ, ఆ కేసు ఇప్పుడు కోర్టు పరిశీలనలో ఉన్నదనీ ఆయన వివరించారు.

—:o:—

## ఆగస్టు 26 న కూడా లోక్‌సభ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 23: ఆగస్టు 26 వ తేది శనివారంనాడు కూడా సమావేశం కావాలని లోక్‌సభ నిర్ణయించుకున్నది. సభా కార్యకలాపాలకు మరి కొంత సమయం లభించగలందులకై ప్రస్తుతసమావేశం ముగిసే వరకు భోజన విరామానికి స్వస్తి చెప్పాలని కూడా సభవారు నిర్ణయించుకున్నారు.

## గోదావరి బరాజ్ నిర్మాణం తీరు: కేంద్రం అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 23: గోదావరిబరాజ్ నిర్మాణ కార్యక్రమం సానిరకంగా జరుగుతుండడం పట్ల కేంద్రం తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, పరిస్థితిని సమీక్షించి, అక్కడ కొత్త అధికారులను నియమించి నాణ్యత పట్ల శ్రద్ధతో పని జరిగేట్లు చూడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ కురేశ్ నిన్న లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో పై విషయం తెలియజేశారు.

నీటి పారుదల అనేది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమే అయినప్పటికీ, గోదావరి బరాజ్ నిర్మాణం పద్ధతి పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదే అయినప్పటికీ బరాజ్ నిర్మాణం పని సానిరకంగా వుండడం అక్కడ వున్న ప్రస్తుత అధికారుల పై వచ్చిన ఆరోపణలను గురించి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిందని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్, దిగువ సీలేరు ప్రాజెక్టులకు అవసరమైన సహాయం అందజేయడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం భావించిందని, అందువల్ల ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి అమోదించబడ లేదని శ్రీ పి. నరసింహారెడ్డికి మంత్రి తెలియజేశారు.

మరొక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, నీటిపారుదల పథకాలు గల భూముల నుంచి రైతులు పొందుతున్న అధిక లాభాలను పరిగణనలోకి తీసుకుని నీటి తీరువా రేట్లను తగు విధంగా పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం కోరిందని చెప్పారు.

ఆంధ్రలో కాల్వక్రింద సాగయ్యే భూములకు నీటి తీరువా రేట్లు, వరి పండించే భూములకు ఎకరాకు పదిహేను రూపాయలు, జొన్నకు 10 రూపాయలు, వేరుకు 22.5 రూపాయలు మామూలు చేస్తున్నారు. మహారాష్ట్రలో వేరుకు పండించే భూమికి 120 నుంచి 180 వరకు మామూలు చేస్తున్నారు.

## బదిరు తాలూకాలో పరిమితికి మించిన కమతాలు 1392

బందరు, ఆగస్టు 23: పది ఎకరాల పరిమితికి పైబడిన మాగాణి భూమి లేదా 25 ఎకరాలకు మించిన మెట్ట భూమి కల వ్యక్తులు బందరు తాలూకాలో 1392 మంది ఉన్నారనీ మొత్తం 66000 ఎకరాల భూమి ఈ కమతాల క్రింద ఉన్నదనీ తహసీల్దారు శ్రీ కె. అదినారాయణ నిన్న తెల్పారు.

తాలూకాలో మొత్తం 97 వేల ఎకరాల భూమి సాగు అవుతున్నట్లు కూడా ఆయన చెప్పారు. ఈ సమాచారం జిల్లా అధికారులకు సకాలంలో అందజేయబడిందని వివరించారు.

(స్వ.వి)

## పరిశ్రమల అభివృద్ధి శాఖ తీరు తెన్నులు

### కేంద్ర మంత్రివర్గ సమీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 23: పరిశ్రమల అభివృద్ధి శాఖ పని చేస్తున్న తీరు తెన్నులు నిన్న కేంద్రమంత్రివర్గ ఇష్టాగోష్ఠి సమావేశంలో సమీక్షించబడినట్లు తెలిసింది.

ఈ శాఖను తాము చేపట్టింది లగాయతూ తీసుకున్న చర్యలను శ్రీ సుబ్రహ్మణ్యం తమ సహచరులకు వివరించారు. మంత్రివర్గ ఇష్టాగోష్ఠి సమావేశంలో లంతకు ముందు మరొకసారి కూడా చెప్పిన తీరు తెన్నులను మళ్లీ ఎండుకోవడం జరిగింది.

## వానలు లేక వేసిన కొంచెం వరి నాట్లు కూడా మాడిపోతున్నాయి

### నూజివీడు, తిరువూరు తాలూకా రైతుల ఆవేదన: వ్యవసాయమంత్రి శ్రీ కాకాని స్వయంగా పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

నూజివీడు, ఆగస్టు 23: తీవ్రమైన అనావృష్టి కారణంగా కృష్ణాజిల్లాలోని మెట్ట ప్రాంతాలైన నూజివీడు, తిరువూరు తాలూకాలోని రైతులు వరినాట్లు మామూలుగా వేసే పైరులో మూడో వంతు మాత్రం 'నాట్లు' వేశారు. కాని యిదే ఆగస్టులో 'దినుకు' రాలనందున నేలపాలై పోతున్నది. ఈ తాలూకాల్లోవేసేమెట్ట వంటలైన వేరుసెనగ, నువ్వులు మొదలైనవి పూర్తిగా పోయినట్లే చెప్పవచ్చును.

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నేడే ఇరువూరాల్లోనే అనేక గ్రామాలు పర్యటించి రైతుల కష్టాలను తెలుసుకున్నారు. 'నెర్రెలు' బారిన పైరులు నీరు లేక సగగం వూడ్చి వదిలేసిన పొలాలు చూశారు. కర్రు నులు, చౌక బియ్యం డిపోలు వెంటనే రాగలవని మంత్రి వివరించారు. ఆయా గ్రామాలలో ఏ పనులవల్ల రైతు కూలీలకు ఉపాధి కలుగుతుందో తెలపమని, తదనుగుణంగా కరువు పనులు మంజూరు చేయటం జరుగుతుందని మంత్రి హామీ యిచ్చారు.

అడివెన్కలం, ఆగిదిపల్లి, నూజివీడు మూర్జాపురం, మునుసూరు, రమణక్కపేట విస్సన్నపేట, యిఫీర్కాలలోని దుర్భరమైన కల్లటూరు, ఈదులగూడెం, గొల్లపల్లి రేపల్లె, వాగులపాడు పాతురెడ్డిపల్లి కోర్నకుంట, చింతలపల్లి, దిగవల్లి, విస్సన్నపేట సమితిలోని కోటపాడు, చేమిరెడ్డి మొదలైన అనేక గ్రామాలలో మంత్రి ఎందరి సంఖ్యలో రైతుల కష్ట కష్టాలు విన్నారు. ఎవరు చెప్పినా ఒకటే కథ, చెరువు లెండిపోయాయి. ఎకరాకు రు 200 దాకా పెట్టి పెట్టుబడి పోయింది. 'నాట్లు' అసలు వేయలేని స్థితి లేదా వేసినా ప్రయోజనం లేని స్థితి. చింతలపల్లి లాంటి గ్రామాలలో ఎలక్ట్రిక్ మోటారు పంపుసెట్లున్నా విద్యుచ్ఛక్తి కొరత లేదా బకాయిల కారణంగా సర్వీసుల 'కోత' విధింపు బాధ. పశువులకు గ్రాసం లేదు. పాలకేంద్రీకరణ కేంద్రాలు మంజూరై ఉన్న గ్రామాల్లో 'పాలు'లేవు. ఆ వ్యాపారం దెబ్బతిన్నది. ఈ తాలూకాల రైతులకు 4 సం.లుగా యీ అనావృష్టి బాధ ఉన్నది. నూజివీడు తాలూకాలో 30 వేల ఎకరాలకి 15 వేల ఎకరాలకన్నా ఎక్కువ నాట్లు పడలేదు.

తిరువూరు తాలూకాలో 48 వేల ఎకరాలకి చెర్వు లెండిపోయి 16 వేల ఎకరాలలోమాత్రం ఆకుమళ్లు వూడ్చారు. విస్సన్నపేట సమితి ప్రాంతమేతీసుకున్నట్లయితే 25 వేల ఎకరాకి 16వేల ఎకరం నాట్లు పడితే 8 వేల ఎకరం దాకా ఎండిపోయింది.

శ్రీ కాకాని రైతులకు ధైర్యం చెప్పి కరువు పనులు, చౌకడిపోలు, ఉచిత విత్తనాలు మొదలైన సౌకర్యాలు సద్వినియోగంపై అనేక సూచనలు చేశారు. రైతుల వద్ద పిటిషన్‌లు తీసుకున్నారు. కోళ్ల పెంపకం లాంటి ఇతర వ్యాపారాలను పెట్టుకొనేటందుకు ప్రభుత్వ సహాయం ఉన్నదని వివరించారు.

7 వేల జనాభాగల ఆగిదిపల్లి నాలుగు చెరువులున్నా వీరులేక 1500 ఎకరాల దాకా వరి నాట్లు ఎండిపోయాయి. వేరుశనగకురువుగడ్డలు పూర్తిగా నాశనం. ఇక్కడ జరిగిన సభలో గ్రామవాసులు మంచినీటికై వరాహపుష్కరి కోనేరులో పరమ్మత్తు కోరారు.

ఈ తాలూకా 30 వేల ఎకరాల దాకా 312 చెరువులపై ఆధారపడుతుంది. ఈ మాగాణి అంతా పోయింది. 24 వేల జనాభాగల నూజివీడు గ్రామంలో మంచినీటి కొరత నివారణకై రిగ్గు వేయగలమని మంత్రి హామీ యిచ్చారు. మొర్జాపురంలో చెర్వు ఎండిపోయింది. పాలుచెడ్డిపాలెం నగం పొలంలో నాట్లు పడలేదు. పడ్డనగం దక్కే అవకాశం తక్కువని.

ముసునూరులో నల్లచెరువులో నీరు లేదు. 14 వందల ఎకరానికి 400 ఎకరా అయినా పైరు ఎదగలేదు.

గోపవరం వద్ద "తమ్మిలేరు" ప్రాజెక్టు నుంచి వీరికి నీరు కావాలని అభ్యర్థించారు. కాట్రేడుపాడు, ముసునూరు అడవుల్లో, అధికారులు పెడుతున్న ఇబ్బందులను రైతులు వ్యవసాయ కూలీలు వివరించారు. మంత్రి శ్రీ కాకాని వివాదించుటలమని హామీ యిచ్చారు.

మూడు వేల జనాభాగల రమణక్కపేటలో 330 ఎకరాలకు 120 మాత్రం వరినాట్లు వేశారు. కాని "అశలేదు" తుమ్మూరు కాల్వ నుంచి నీరు, విద్యుచ్ఛక్తి సక్రమ సరఫరా నీరు కోరారు.

ఈ 5 సంవత్సరాల కాలంగా అనావృష్టి పీడిస్తున్నందున రైతులు అప్పుల తీర్చేని స్థితిలోలేరని, సహకార బ్యాంకుల ఋణాలు సైతం బకాయిలు పేరుకు పోయాయని వివరించారు. కోటపాడు చేమిరెడ్డిపల్లి లాంటి గ్రామాల్లో పశుగ్రాసంలేదు. మామూలు రేటుకు రెట్టింపు ధరకి అమ్ముతున్నది.

నూజివీడు తాలూకా 81 గ్రామాలు కూడా అనావృష్టికి గురి కాగా, తిరువూరు తాలూకాలో 85 గ్రామాలకు 45 గ్రామాలలో దుర్భిక్షం ఏర్పడ్డది. వేసిన మెట్ట వంటలు ఎదగక పోగా పురుగు పట్టింది.

ఉదయం కాక ముందే పలు గ్రామాల్లో వ్యవసాయ కూలీలు చౌక బియ్యం డిపోల వద్ద క్యూల్లో చేరుతున్నారు.

పొలాల్లో పనిపాటలు చేసే దృశ్యాలు లేవు. పచ్చని చేలకు బదులు ఎండిపోయిన తలలు, రంగుపోయిన మొక్కలు, నెర్రెలు పడలిపోట్టిన భూములు కనపడ్డాయి.

శ్రీ కాకాని వెంకటరత్నం విస్సన్నపేట సమితిలోని రెడ్డిగూడెం రంగాపురం ముప్పుగ గ్రామాలను కూడా చూశార

# 4 లేబిళ్లకు మీకు

# ఉచితమా

## ఒక జార్ రికరి

ఇప్పటినుండి మీ రికిరి జార్ మీదనున్న లేబిళ్లను భద్ర పరచండి. కప్పు, సాసరు చినగకుండా. 4 లేబిళ్లు యిచ్చి మీకు దగ్గరగా నున్న డీలరునుండి ఉచితముగా ఒక 50 గ్రాముల జారును పొందండి. మీ ప్రత్యేకమైన కాఫీ —రికరి ఇన్‌స్టెంట్.

చిక్కనైన విలువైన, సంతృప్తి కలుగ చేసే మీకు ఇష్టమైన కాఫీని సేవించండి.

ఈ అవకాశము ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మరియు ఒరిస్సా రాష్ట్రములోని కొన్ని ప్రత్యేక పట్టణములలో మాత్రమే.




కొత్తది! అధికస్ట్రాంగ్

రికరి ఇన్‌స్టెంట్

ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ

గడువుతేదీ! ఈ అవకాశము 30 సెప్టెంబరు 1972వరకే

ACIL-180-303-TEL




మచిలీపట్నంలోని ఆంధ్ర సైంటిఫిక్‌కంపెనీ కంట్రోలరుగా నియమితులైన కర్నూల్ డి. ఎమ్. స్వామికి కృష్ణాజిల్లా వాణిజ్యమండలి (మచిలీపట్నం) వారు సన్మానించిన దృశ్యం. వేదికపైన కూర్చున్న వారిలో మండలి అధ్యక్షులు శ్రీ మునుగూరి జగన్నాథ రావు, శ్రీ సామి వున్నారు. మైక్‌వద్ద నిలబడివున్నది మండలి మాజీ—అధ్యక్షులు శ్రీధరం.

# 500మందిస్వాతంత్ర్యయోధులకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ సన్మానం

వరంగల్లు, ఆగస్టు 23 : హైదరాబాద్ సంస్థానాన్ని మాతృదేశంలో సంలీనంచేయాలని పోరాటం సాగించిన వారికీ, దేశ స్వాతంత్ర్య ద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లినవారికీ సుమారు అయిదువందల మందికి వరంగల్ జిల్లా కాంగ్రెసు పక్షాన స్వాతంత్ర్య దినోత్సవం నాడు బహిరంగ సన్మానం జరిగింది.

మొగిలయ్య స్మారక భవనంలో జరిగిన ఈ సభకు డాక్టరు టి. ఎస్. మూర్తి అధ్యక్షత వహించి సన్మాన పత్రాలను స్వాతంత్ర్య యోధులకు సమర్పించారు.

శ్రీ భండారు చంద్రమవులీశ్వరరావుగారు ప్రసంగిస్తూ ఈనాటి స్వాతంత్ర్యానికి అప్పటి యోధులు పునాది రాళ్లనంటివారు అన్నారు.

ఆదిలో స్వాతంత్ర్య సమరంలో బలి అయిన వారి ఆత్మశాంతికి మవునంగా ఒక నిముషం ప్రార్థన చేశారు.

శ్రీయుతులు భండారు ప్రసాదరావు, మానుకోట పాప్పయ్యలు శ్రీ లింగయ్య, శ్రీ అమర్‌నాథ్, శ్రీ గోవిందరావు, మాటూరి నరసింహారావు, హనుమయ్య, దుగి సెటి వెంకటయ్య, మాట్లాడిన తరువాత సన్మాన పత్రాన్ని జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. రంగారావు చదివారు. ఆ తరువాత సేలు వరసన ఒక్కొక్కరిని ఆహ్వానించి ఖద్దరు మాలవేసి సన్మాన పత్రాలు నందిచారు.

## గుడివాడలో స్వాతంత్ర్య యోధుల సమావేశం

గుడివాడ, ఆగస్టు 23 : గుడివాడపట్టణ, తాలూకా స్వాతంత్ర్యయోధుల సమావేశం 26వ తేదీన కవిరాజ కళామందిరంలో జరుగుతుందని, స్వాతంత్ర్యయోధుల పెన్షన్ విషయములు మొదలైనవి చర్చింపబడునని సమావేశమునకు అందరూ హాజరు కావలసిందిగా గుడివాడ పట్టణ, తాలూకా స్వాతంత్ర్య యోధుల అధ్యక్షుడు శ్రీ వలసాని సీతారామయ్య కోరుతున్నారు. (స్వ.వి.)


మరకీతము, ఉపయోగకరము అయిన

## ఆంబిథియన్

ఎక్కువ కాలము స్థిరముగా పని చేస్తుంది

అంబిథియన్ .... ప్రత్యేకము అధిక శక్తి నందించు క్రొత్త సంహారిణుల పెట్టవ పేరు.

ఇది మొండి బారికి చెంది, చంపుటకు వీలుగాని పీడల మధ్యంతని నాళములలో ద్వివిధ శక్తి గంది.

అంబిథియోన్ ఆరోగ్యకరము, లాభదాయకముగా పంటలను పెంచుటకు సహాయ పడునదిగా పరీక్షించి జుజువు చేయబడినది.

సైనమిడ్ ప్రపంచమంతటా వ్యవసాయసంబంధిత పేర చేస్తున్నది, అగ్రికల్చరల్ డివిజన్

## సైనమిడ్ ఇండియా లిమిటెడ్

పి. ఓ. బాక్సు నెం. 9109, బొంబాయి—25.

* రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్ ఆఫ్ అమెరికన్ సైనమిడ్ కంపెనీ.


# ఆకాశవాణి

శుక్రవారం ఆగస్టు 25

## హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళ ధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తి ముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 7.25 సంకీర్తనం 7.45 వయొలిన్ 8.20 లలితా పంచనదన్

మ. 11.45 పాటశాలలకు 12.05 లలితా పంచనదన్ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 తరుణి మండలి 2.10 పాటశాలలకు

సా. 5.30 విజయవాడనలె 5.55 సుభ సంవత్సరం 6.05 ప్రాంతీయ వార్తలు 6.55 సేద్యసమాచారం 7.00 అనగ అనగ 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.45 కవితా స్రవంతి 8.00 నడుస్తున్న చరిత్ర 8.15 వయొలిన్ 9.15 భారత్‌భారతి 9.30 హరికథ 10.30 ప్రసారసమాప్తి.

## హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 7.05 కర్ణాటక సంగీతం 7.30 నవ్వుల పువ్వులు 7.30 ఫిల్మ్‌గానే 7.50 రేడియో కళాశాల 8.10 కర్ణాటక సంగీతం 8.25 చిత్రసీమ 9.00 భీమసేన్ జోషి.

మ. 2.00 వాద్యసంగీత్ 2.20 ఫిల్మ్ గానే

సా. 5.30 సుగంసంగీత్ 5.45 ఫిల్మ్ గానే 6.10 పాశ్చాత్యసంగీతం 6.40 చైతన్య స్రవంతి 7.05 లలితసంగీతం 7.20 కథా గీతిక 8.05 మరాటీ కార్యక్రమము 9.00 టైరంగ్ 9.30 వాద్యసంగీత్ 10.30 ప్రసారసమాప్తి.

## విజయవాడ

(357.1 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రబోధ గేయాలు 7.15 గాంధిమార్గము 7.25 అరియక్కుడి 8.20 హైదరాబాద్ వలె

మ. 11.45 పాటశాలలకు 12.05 వయొలిన్ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 తరుణి మండలి

సా. 5.30 వయొలిన్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వద్యపటవం 6.30 చిత్ర తరంగిణి 6.55 కబుర్లు 7.15 పంటసీమలు 7.45 యువభారతి 8.00 నడుస్తున్న చరిత్ర 8.10 ఈ మానవు పాట 8.15 ఉభయ కుశలోపరి 9.15 భారత భారతి 9.30 శ్రీరామ సుగ్రీవ మైత్రి 10.30 ప్రసారసమాప్తి

## మద్రాస్—ఎ

(416.7 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.04 తుది స్పాదల్‌గల్ 6.35 గాంధి అంజలి 7.00 ఇన్నై పాడల్‌గల్ 7.25 శీర్కాళి గోవింద రాజన్ 7.45 టి. వి. రత్నం 9.04 చిత్ర గానం

మ. 11.30 పాటశాలలకు 11.50 వాద్యసంగీతం 12.04 వాద్యసంగీతం 12.50 ఎం. ఎల్. కృష్ణమాచారి 1.04 స్త్రీలకు 1.30 వాద్యగీతం 2.30 గాత్రం 3.04 మెల్లిస్సై

సా. 5.00 ప్రకృతులు 5.04 నాదస్వరం 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 7.25 గ్రామీయ కళై 8.04 నాటిక 8.20 ప్రసంగం 8.40 మెల్లిస్సై 8.55 మెల్లిస్సై 9.15 వయొలిన్ 10.30 హిందూస్థానీ సంగీతం 11.04 ప్రసార సమాప్తి.

—:o:—

## బందరు ప్రాంతంలో 60 చేపలు పట్టే లైసెన్సులు

బందరు, ఆగస్టు 23 : స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా హరిజనులకు జాలరులకు 60 చేపలు పట్టే లైసెన్సులు ప్రభుత్వ ఆదేశాలనుసరించి ఉచితంగా ఈ ప్రాంతంలో ఆరు గ్రామాల వారికి యివ్వాలని ఫిషరీస్ ఇన్స్పెక్టరు శ్రీ ఎన్. పి. శాస్త్రి చెప్పారు.

మామూలుగా ఈ లైసెన్సుకు రుసుము పాలుమ రు. 16లు, జాలరులకు, హరిజనులకు క్యూమిలేటివ్‌టరక్ డిపాజిట్ పథకం కూడా ప్రారంభించారు.


# రేపే విడుదల!

ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

| | | |
|---|---|---|
| విజయవాడ | ... | జైహింద్ టాకీస్ |
| గుంటూరు | ... | లిటిల్ కృష్ణా |
| విశాఖపట్టణం | ... | పూర్ణా థియేటర్ |
| నెల్లూరు | ... | వినాయక్ సినిమా |
| రాజమండ్రి | ... | విజయా టాకీస్ |
| కాకినాడ | ... | సత్యగౌరి టాకీస్ |
| తెనాలి | ... | స్వరాజ్ టాకీస్ |
| ఏలూరు | ... | వేంకట్రామా టాకీస్ |
| మచిలీపట్నం | ... | దుర్గా మహల్ |
| గుడివాడ | ... | శ్రీనివాస సినిమా |
| విజయనగరం | ... | అలంకార్ థియేటర్ |
| శ్రీకాకుళం | ... | శీతారామ్ టాకీస్ |
| భీమవరం | ... | గోవర్ధన్ పిక్చర్ ప్యాలెస్ |
| అమలాపురం | ... | కమలేశ్వర టాకీస్ |
| అనకాపల్లి | ... | రమణ పిక్చర్ ప్యాలెస్ |
| తాడేపల్లిగూడెం | ... | ప్రభాత్ టాకీస్ |
| హైదరాబాద్ | ... | దీపక్ మహల్ |
| హైదరాబాద్ | ... | రీగల్ టాకీస్ |
| సికింద్రాబాద్ | ... | అంజలి టాకీస్ |
| వరంగల్ | ... | రామా టాకీస్ |
| ఖమ్మం | ... | వెంకటలక్ష్మి టాకీస్ |
| కర్నూలు | ... | సాయిబాబా టాకీస్ |
| కడప | ... | బాలాజీ టాకీస్ |
| అనంతపురం | ... | వెంకటేశ్వర టాకీస్ |
| తిరుపతి | ... | మహావీర్ టాకీస్ |
| బళ్ళారి | ... | సంగం థియేటర్ |
| చిత్తూరు | ... | గురునాథ్ టాకీస్ |
| ప్రొద్దుటూరు | ... | రవునక్ పిక్చర్ ప్యాలెస్ |

శక్తి మూవీస్

# ఇన్‌స్పెక్టర్ భార్య

కథ-మాటలు-చిత్రకథ-పర్యవేక్షణ ఎన్.టి.త్రిలోకచందర్

దర్శకత్వం-మిత్రపత్రి నారాయణరావు-జి.జయశేఖర్

సంగీతం-కె.వి.మహాదేవన్




# "సుఫల 15:15:15

## నా పంటలను బంగారంగా మార్చినట్టు-ఈ రజతోత్సవం స్వర్ణోత్సవంగా మారాలి"

దేశస్వాతంత్ర్య రజతోత్సవ సమయంలో ఇది, అతను యథాలాపంగా వెలిబుచ్చిన కోరికమాత్రం కాదు. దేశమంతటా సస్యవిప్లవానికి చేయూతనిచ్చిన వేలాది యువజన అభ్యుదయ కర్షకుల లాగనే, ఆయేటి కాయేడు దాని సుస్థిరతకు దోహదంచేయాలని అతను సంకల్పం కట్టుకున్నాడు. నిజమే! సంకీర్ణరసాయన ఎరువైన సుఫల 15:15:15 ట్రాంబేయారియాలను విజ్ఞతతో వినియోగించడంవల్ల ఇది సాధ్యపడింది. పండించేపంట ఏదైనాకానివ్వండి, సుఫల ట్రాంబేయారియాల వినియోగంతో నిర్దిష్టప్రాంతంలో, నిర్దిష్టగడువులో ఫలసాయం-దిగుబడి అత్యధికమవుతుంది. అద్వితీయమైన అత్యధిక దిగుబడికి, మొట్టమొదట, ఎఫ్. సి. ఐ. వారిచేత మీసేల పరీక్షచేయించండి.

FCI

ఏరియా ఆఫీస్

## ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి. (ట్రాంబే యూనిట్)

(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)

5-10-173 ఫతే మైదాన్ రోడ్, హైదరాబాద్-4

KJ...JN-SCM-5

## సెలవు

ఆగస్టు 24వ తేదీ గురువారం శ్రావణ పూర్ణిమ సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. 25వ తేదీ గల పత్రిక వెలువడదు.

మేనేజర్
ఆంధ్రపత్రిక

## గంటల పంచాంగం

శ్రీ పరీధావినామ సం. శ్రావణ శు. పూర్ణిమ
1972వ సం. ఆగస్టు 24 గురువారం
గుణు: శు. పూర్ణిమ: రా. 11.52,
భద్రిష్ట: రా. 9.14, వర్జ్యం: తె. 4.07 మొదలు 5.39 వరకు.

1972వ సం. ఆగస్టు 25 శుక్రవారం
శుక్ర: బ. పాడ్యమి: రా. 10.03, శతభిష రా. 8.13, వర్జ్యం: రా. 2.14 మొదలు 3.44 వరకు.

## శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
(1938 - 1972)

## ఆంధ్రపత్రిక

ఒకులేయని యొనరించిన
నిరుపమ యజ్ఞమియము తన పునంబునకగు దా
నొనులకు నని పేయకనికి
కళాయణము పరమ ధర్మప్రథమంబెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావినామ సం. శ్రావణ శు. పూర్ణిమ:
గురు వారం

## ఆంధ్రకేసరి శతజయంతి

—:o:—

ప్రతి దేశంలో మహాపురుషులు జన్మిస్తారు. అట్లాగే ఒకదేశంలోని ప్రతి ప్రాంతంలో మహాపురుషులు జన్మిస్తారు. వారి వలన ఆ దేశము, ఆ ప్రాంతము ఉత్తేజితమై ముందు నడకకు, అభ్యున్నతికి ప్రోద్బలాన్ని, ప్రచోదనాన్ని పొందుతూ ఉండటం ఉంటుంది.

ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు గారు ఉన్నారంటే, వారు అఖిల భారతాన్ని, ముఖ్యంగా దక్షిణ భారతాన్ని తమ సాహసంచేత త్యాగంచేత ఉర్రూతలూగించారు. ఆ యన ముద్ర ఒక్క తెలుగు ప్రజలు నివసించే ప్రాంతాలలోనే గాక తదితర ప్రజలు నివసించే ప్రాంతాలమీద గూడా గాఢంగా పడింది.

అందుచేతనే ఇప్పుడు ఆయన శతజయంతి సందర్భంలో ఆయా ప్రాంతాలవారు గూడా ఆయనకు జోహార్లు అర్పిస్తున్నారు.

ప్రకాశం పంతులు జీవిత చరిత్రను, ఆయన సాహసాలను ఇక్కడ తడవ వలసిన పని లేదు. ఆ చరిత్ర అంతా జగద్విదితమైనటువంటిది.

అయినా ఇప్పుడు మనం ఆయన్ను గురించి కొన్ని ముఖ్య విషయాలను భావించవలసి ఉంటుంది. ప్రకాశం పంతులుగారు భయం లేని మనిషి. సాహసోపేతుడైన మనిషి. వ్యక్తి జీవితంలో సహజ లక్షణాలుగా ఉన్నవి, అనంతర కాలంలో ప్రజలు భావించి నేర్చుకొనవలసిన గుణాలుగా పరిణమిస్తాయి. ప్రజలు ఆ గుణాలను పాటించి, ఆ పద్ధతిలో నిర్భీతులుగా సాహసోపేతులుగా తమ్ము తాము మలచుకొనడానికి అవి ఆధారాలవుతాయి. అటువంటి గుణాలు ఆధారంగా ఒక జాతియొక్క రూపు దిద్దబడుతూ ఉంటుంది. కొందరు గతాన్ని గురించి చులకన చేసి మాట్లాడుతారు గాని, ఏ జాతి జీవితంలో అయినా పరే గతము, వర్తమానము, భవిష్యత్తు సదుగుపేకలవతుగా ఉండి, జాతి యొక్క చరిత్రను చిక్కని నేతగా రూపొందిస్తూ ఉంటాయి

అందుకే ప్రతి జాతి తన పూర్వపురుషులను సంస్మరించుకుంటూ, వర్తమానాన్ని దిద్దుకుంటూ, భవిష్యత్తుకు బాటలు నిర్మించుకుంటూ ఉంటుంది.

ఇటువంటి చరిత్రలో మహాపురుషుల శతజయంతులు మొదలైనవి ప్రజలను కర్తవ్య ఉన్ముఖులను చేస్తూ ఉంటాయి. గతాన్ని వర్తమానంతో, వర్తమానాన్ని భవిష్యత్తుతో అనుసంధించుకోగలందుకు మార్గాలను ఉపదేశిస్తూ ఉంటాయి.

ఆంధ్రకేసరి శతజయంతి ఆంధ్ర ప్రజలలో ఈ రకమైన కర్తవ్య ఉన్ముఖత్వానికి ప్రోది చేయగలిగినదవడంలో సందేహం ఏమీ లేదు.

—:o:—

## రాజమండ్రి మంచినీటి పథకం

### శ్రీ బి. మల్లిఖార్జునరావు వివరణ

రాజమండ్రి, ఆగస్టు 23 : రాజమండ్రి నియోజక వర్గం శాసన సభ్యుడు శ్రీ బత్తుల మల్లిఖార్జునరావు పత్రికల వారితో ముచ్చటిస్తూ, "రాజమండ్రి విస్తృత మంచి నీటి పథకం 'బి' దశ పూర్తి చేయటానికి పదునాలుగు లక్షల 50 వేల రూపాయలను తమ జామినుపై రాజమండ్రి మునిసిపాలిటీకి ఇవ్వవలసిందిగా జీవితమీమా సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేశారని చెప్పారు.

గొట్టములను భూమిలో వరుసటకు మరో రు 53,000 లను మంజూరు చేసిందని, రాజమండ్రి ఇన్పిసుపేటలో 22, 23 వార్డులలోని మంచినీటి ఇబ్బందిని ఎదుర్కొనుటకు 30 గొట్టపు బావులను త్రవ్వుటకు 45 వేల రూపాయలను మంజూరు చేసిందని తెలియ జేశారు.

"ఇప్పటి హోమియోపతి కళాశాలలో డెనెక్షన్ హాల్ (శవాలను కోసే విభాగం)నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదించింది, కళాశాలను త్వరలోనే ప్రభుత్వం గుర్తించ వచ్చునని కూడా శ్రీ మల్లిఖార్జునరావు చెప్పారు.

"ఇప్పటికి 3 వెయ్యేళ్లలో ఉన్న వాలాచెరువు వద్ద 150 విద్యుత్తరవో, కుటీర పరిశ్రమదారులకు, రోడ్డు, నీటి, విద్యుచ్ఛక్తి సౌకర్యాలతో నివేశన స్థలాలను ఇచ్చుటకు ప్రభుత్వం నిర్ణయించిందని, వలయువారు దరఖాస్తులు పెట్టవచ్చునని, పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు తమతో చెప్పారని" శ్రీ మల్లిఖార్జునరావు తెలియజేశారు.

—:o:—

## సెప్టెంబరు 10 న రాష్ట్రంలో ప్రదర్శనలు

### వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నిర్ణయం

విజయవాడ, ఆగస్టు 23 : సి. ఐ. టి. యు. అధ్యక్షతన గల రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం, రాష్ట్ర రైతు సంఘాలు ఆహారధాన్యాల చౌక దుకాణాల సంఖ్య పెంచాలని, కంట్రోలు ధరకు అత్యవసర సరుకులను విక్రయించాలని కోరుతూ సెప్టెంబరు 10వ తేదీన రాష్ట్రంలోని అన్ని పట్టణాలలో, గ్రామాలలో ప్రదర్శనలు జరుపుతారు.

మొన్న సి. ఐ. టి. యు. జరిపిన సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానం చేశారు. ఇటీవల నగరాలు, పట్టణాల స్థాయిని పెంచిన దరిమిలా కేంద్రోద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ఇళ్ల భత్యం, నగర భత్యం ఇవ్వాలని కూడా వీరు కోరారు. గుంటకల్ రైల్వే డివిజనును దక్షిణ రైల్వేనుండి వేరు చేసి దక్షిణమధ్య రైల్వేలో చేర్చాలని కూడా వీరు కోరారు.

# ఒంగోలు కరెంటు వినియోగదార్ల అగచాట్లు

ఒంగోలు, ఆగస్టు 23 : ఒంగోలు పట్టణములోని కరంటు వినియోగదార్లు ఎలక్ట్రికల్ రెవిన్యూ వారి బాధలకు తట్టుకొనలేక కరంటు సప్లయిని మానుకుంటే బాగుండుననే అభిప్రాయానికి వచ్చారు.

కరంటు వినియోగదార్లు చెల్లించిన మొత్తములను సక్రమముగా రిజిష్టర్లలో వ్రాయడంలేదు. మరలా డిమాండు పంపుచూ అవి కట్టని వారికి కరంటును అపుచేస్తూ అనేక యిబ్బందులు పెట్టుచున్నారు. కరంటుకు అలవాటుపడిన ప్రజలు తప్పనిసరిగా ఒకసారికట్టినా (వారు రశీదులను పోగొట్టుకున్న కారణంగా) మరలా కట్టవలసిన పరిస్థితి ఏర్పడుచున్నది.

ఇదికాక రెండు, మూడు సంవత్సరాల క్రితం రశీదును అడగటం, వాటిని వెతుకుటకుకూడా వ్యవధి ఇవ్వకుండా పూయాలు పీకడం జరుగుచున్నది.

అసలు డిపార్టుమెంటువారు 2 సంవత్సరాల నుండి ఏమిచేయుచున్నారు ? వారు ప్రజలు కట్టిన బిల్లులను సక్రమంగా రిజిష్టర్లల్లో వ్రాస్తే, ఇప్పుడు ఎందుకు అడగవలసిన అవసరం వచ్చింది ? రెండు సంవత్సరములనుండి బిల్లు కట్టకపోతే కరంటు ఎందుకు ఆపలేదు? మరి ప్రజలు ఈ రశీదులను ఎంతకాలం భద్రపరచగలరు అని వాడకందార్లు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వమువారు కూడా కొన్ని రికార్డులను అరువేలల తరువాత తగులపెట్టటం జరుగుతుంది. అలాంటప్పుడు ప్రజలు అందులో చదువులేనివారు ఎలా ఈ రశీదులు దాచగలరు ?

ఇదికాక పట్టణములోని దాదాపు 5000 కరంటు వినియోగదార్ల మీటర్లకు ఎక్కువ భాగం రీడింగు కార్డులులేవు. పట్ట ప్రకారం ప్రతిమీటరుకు ఒకకార్డు పెట్టటం, దానిమీద ప్రతినెల రీడింగు వ్రాయటం జరగవలసి వున్నది. కాని ఇవి ఏవి జరగటంలేదు. పైగా వారి యిష్టమువచ్చినట్లు బిల్లులు పంపటం సంవత్సరం చివర మొత్తము మిగిలిన బిల్లు పంపటం, దానికి వ్యవధి లేకుండా పూజను తీసివేయటం జరుగుతున్నది.

ఇవ ప్రజలు కట్టిన డబ్బు, (బిల్లులు పోగొట్టుకున్నవారు) ఏమవుతున్నది, ఇది డిపార్టుమెంటు రిజిష్టర్లలో ఎక్కువగా ఏవైనా వున్నదా ? పై ప్రశ్నను గురించి ప్రభుత్వంవారు ఒకనెల ఒంగోలు పోస్టు ఆఫీసులో ఒ. సి. ఎ. కు ఎన్ని ఏం. వో.లు వోయినాయి ? ఎంత మొత్తము జమ అయినది ? పరిశీలిస్తే ఇంతకాలం ఈ డిపార్టుమెంటువారు ప్రజలను ఏమిచేసింది తెలియగలదని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. (స్వ.వి.)

—:o:—

## కేరళ ప్రధాన న్యాయమూర్తిపై కేసు

### పుట్టిన తేదీ తప్పుగా చెప్పినట్లు ఆరోపణ

కొచ్చిన్, ఆగస్టు 23 : కేరళ ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి. సి. రఘువన్‌పై మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎ. ఐ. జబీల్ క్రిమినల్ కేసు పెట్టారు. శ్రీ రఘువన్ 1959లో హైకోర్టు ఆదనపు న్యాయమూర్తిగా నియమించబడినప్పుడు గవర్నర్‌కు ఆయన తెలిపిన పుట్టినతేదీ తప్పుఅని శ్రీ జబీల్ ఆరోపించారు. ఈ ఫిర్యాదును ఎర్నాకులం జిల్లామేజిస్ట్రేట్ నిన్న దాఖలు చేసికొన్నారు.

పై నేరం భారత్ శిక్షాస్మృతి 199 (తప్పుడు సాక్ష్యం), 420 (మోసం) శక్షలకింద శిక్షార్హమని దరఖాస్తులో పేర్కొన్నారు.

సమనులు జారీ చేయాలని మేజిస్ట్రేటు ఉత్తర్వు జారీ చేసి, సెప్టెంబర్ 19న విచారణకు వాయిదా వేశారు.

## మంత్రుల, శాసనసభ్యుల మిగులు భూములు స్వాధీనం

ఖమ్మం, ఆగస్టు 23 : భూసంస్కరణల బిల్లు శాసన సభల ఆమోదం పొందిన వెంటనే మంత్రులు, శాసన సభ్యులు పరిమితులకు మించి తమకు గల భూమిని ఎట్టి నష్ట పరిహారం లేకుండా ప్రభుత్వానికి స్వాధీనం చేస్తారని మంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

పరిశ్రమలకు సంబంధించినంతవరకు భద్రాచలం, కొత్తగూడెం, ఎల్లెందు, అశ్వారావుపేట బ్లాకులు వెనుకబడిన ప్రాంతాలుగా ప్రకటించారన్నారు. తిరుమలాయపాలెం, ఖమ్మం బ్లాకులను వెనుకబడినవిగా లోగడనే ప్రకటించడం జరిగిందన్నారు.

కొత్తగూడెంలో మిని ఉక్కు కర్మాగారానికి త్వరలోనే శంకు స్థాపన చేయగలమన్నారు.

## భూ సంస్కరణల అములు

### భూస్వాములకు మంత్రి శ్రీ మునిస్వామి హెచ్చరిక

కర్నూలు, ఆగస్టు 23: భూసంస్కరణల అమలులో అవరోధాలు కలిగించవద్దని భూస్వాములకు మార్కెటింగ్ శాఖమంత్రి శ్రీ డి. మునిస్వామి హెచ్చరిక చేశారు. సమాజంలోని బలహీనవర్గాల వారికి తోడ్పడడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని శ్రీ మునిస్వామి అన్నారు. కర్నూలుజిల్లాలో అవాస్తవిక పరిస్థితిని చర్చించడానికి ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వినాయకరెడ్డి కర్నూలు వస్తున్నారన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రెస్సు పని వారి సమావేశంలో మంత్రి ప్రసంగించారు. పట్టణ సమీపంలో ప్రెస్సు పని వారి యిళ్ళ స్థలాల కోసం కృషి చేస్తామన్నారు. శ్రీ కె. ఇ. మాడెన్న కూడా ప్రసంగించారు. (స్వ.వి.)

## గుంపెన హరిజన కాలనీ

ఖమ్మం, ఆగస్టు 23 : కొత్తగూడెం సమితిలోని గుంపెన హరిజన కాలనీకి మంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రారంభోత్సవం జరిపారు. 34 ఇండ్లు రు 61200లు వ్యయంతో నిర్మించారు. బి. డి. వో. శ్రీ ఆంజనేయులు వందన సమర్పణ చేశారు.

# లేఖలు

### పేదప్రజల ఇబ్బంది

అయ్యా,

పేరాల నియోజకవర్గంలో చౌకధరలకు బియ్యం దొరుకుట చాలా కష్టంగా వుంది. పేదప్రజలు చాలా యిబ్బందులపాలగుచున్నారు.

పేరాల నియోజక వర్గంలో బి.ఎల్.టి.డి. కార్మికులు, చేనేతకార్మికులు, సమిష్టిరంగంలో పల్లెకారులు, రైతుకూలీలు, కూరగాయలు పండించే బలహీన వర్గాలు, చేతివృత్తులమీద జీవించే వేలకొలది కష్టజీవులున్నారు. ఈ పేదప్రజలు రోజంతా కష్టపడి పనిజేసినా వీరి సంపాదన తిండిగింజలు కొనుక్కోవడానికే సరిపోవుటలేదు.

మొలకొలుకుల బియ్యం కిలో 1 కి రు 1—50 చొప్పున అమ్ముచున్నారు. ఈ పెట్టు ధరలకు కష్టజీవులైన పేదప్రజలు బియ్యం కొనుక్కొనుటకు చాలా యిబ్బంది పడుచున్నారు.

ప్రకాశం జిల్లాకు వెయ్యిటన్నుల బియ్యం కోటా నిర్ణయించినప్పటికీ పదరు కోటా పూర్తిగా ఏనాడూ పంపిణీ చేయలేదు. సుమారు మూడువందల టన్నుల ముతక బియ్యం, రెండువందల టన్నుల సన్నబియ్యం మాత్రం పంపిణీ జరుగుచున్నది.

కష్టజీవులకు నిలయమైన ప్రకాశం జిల్లాకు నిర్ణయించిన కోటా ప్రకారం వెయ్యి టన్నుల బియ్యం పూర్తిగా విడుదల చేయాలి

జిల్లాలోని ప్రతి మునిసిపాలిటీలోను, ప్రతి గ్రామ పంచాయితీలోను ప్రతివార్డుకూ ఒక్కొక్క చౌకబియ్యం డిపో ఏర్పాటుచేసి పేదప్రజలకు అవసరమైన ముతకబియ్యం కార్డులపై ప్రతి కుటుంబానికి అందునట్లు రెవిన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

ప్రకాశం జిల్లాలో తిండిగింజల కొరత తీవ్రంగా వుంది. దుర్భరమైన యీ పరిస్థితులను రెవిన్యూ అధికారులు గమనించి పేద ప్రజలకు చౌక ధరలకు బియ్యం అందునట్లు చూడాలి.

జి. కోటయ్య,
పేరాల. శాసనసభ్యుడు,

## మార్కెట్‌లో ఎరువుల కరువు

అయ్యా,

డెల్టా ప్రాంతంలో నాట్లు వేసిన పొలాలకు ఎరువులు వేయవలసిన ఈ సమయంలో మార్కెట్‌లో ఎరువులు దొరుకుటం లేదు. ఇటీవల ప్రభుత్వంవారు కంట్రోలు రేట్లకు అమ్మవలసిందని చెప్పి విజ్ఞప్తిని వ్యాపారస్థులు పాటించకపోగా తమ వద్ద వున్న నిల్వలను విడుదలచేయకుండా దాచిపెట్టేస్తారు. ప్రభుత్వ కోటాగా పరిమితంగా వున్న ఎరువులు అవసరానికి తగినంతగా లేవు. ప్రభుత్వం యొక్క నిఘాయంత్ర పర్యవేక్షణ సరకును కనపడకుండా తాము స్వేచ్ఛగా అమ్ముకొనడానికి అవకాశము లేదని ఉన్న సరకును కూడా దాచి పెట్టేస్తున్నారు. ఎరువులు అవసరమైన మంచి తరుణంలో యీ స్థితి ఏర్పడడం వల్ల రైతులు ఆందోళన పెందుచున్నారు. అసలే వర్షాలు లేనందువల్ల నాటిన పైర్లు ఈ బిడ్డపితిలో ఉండగా ఎరువులు కూడా దొరకకపోవడం వల్ల ఉత్పత్తి పూర్తిగా పడిపోయే ప్రమాదం ఏర్పడినది. మెట్టప్రాంతాలలో మర్పుకైనా పైరు కానరావడంలేదు. సజ్జన ప్రాంతాలలో నాటిన పైరు యీ స్థితిలో నీరసించిఉండడంతటస్థించినది. కావున ఈ పరిస్థితినుంచి పైర్లను రక్షించుటకు, రైతులు పెట్టిన పెట్టుబడి వృధాకాకుండాను పెద్ద ఎత్తున ఎరువుల సప్లయ్ చేయుటకు ప్రభుత్వం వెంటనే పూనుకొనవలసివున్నది. వ్యాపారస్థులు దాచిన సరకును బయటకు తీయించి క్రమమైన రేటుకు అమ్మించి ఏర్పాట్లు చేయించవలెను. లేదా ప్రభుత్వమే వ్యాపారస్థుల వద్దనున్న సరుకును స్వాధీనం చేసుకొని డిపార్టుమెంటుద్వారా అమ్మించే ఏర్పాటు చేయవలెను. ఏదో రూపములో ఎరువులు సరసమైన రేట్లకు బజారులో స్వేచ్ఛగా అమ్మించే ఏర్పాట్లుచేయించి ఆ పైరులను రైతులను ఆదుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ అక్కినేని భాస్కరరావు,
(కంకిపాడు) శాసనసభ్యుడు.

* *

## స్వాతంత్ర్య యోధులకు పింఛను వర్తింపు

అయ్యా,

స్వాతంత్ర్యయోధులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తుందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల ఢిల్లీ మహాసభలో హామీ యిచ్చారు. హర్షణీయమే. పింఛను పథకము ఒకటే ప్రవేశ పెట్టబడింది. పదివేల దరఖాస్తులు అందినట్లు అంతరంగికశాఖ ఉపమంత్రి అయిన శ్రీ కె. సి. పంత్ చెప్పడించారు. కాని యీ పింఛను పథకమును ప్రవేశ పెట్టేముందు కేంద్ర ప్రభుత్వం పూర్వాపరాలను సాకల్యంగా యోచించినట్లు కనిపించదు. అసలు స్వాతంత్ర్య యోధులనగా ఎవరు? స్వాతంత్ర్య సంగ్రామంలో ఒట్టి జైలుకు వెళ్లినవారా? లాఠీ దెబ్బలు, కాల్పులకు గురికాబడినవారా? అమరవీరులు, వారి కుటుంబాలా? ప్రభుత్వం నిర్వహించవలసిన అవసరం వున్నది. అందరూ నాదాసు ఉడతాభక్తిగా స్వాతంత్ర్యంకోసం పాటు పడ్డవారే. ఉదాహరణకు: 35,000 మంది భారత జాతీయ సేన వారి మాట ఏమిటి? అజ్ఞాతయోధుల సంగతి ఏమిటి? రెక్కకురాని అమరవీరులు వారి కుటుంబాల మాట ఏమిటి? కేవలం జైలుకు ఆరువేల పాటు వెళ్లటమే పింఛను పథకంలో చేరటానికి అర్హతమే తే కేవలం అది పాపాటు. జైలుకు ఎటువంటి పరిస్థితిలో వెళ్లాడు? వ్యాధియుపూర్వకంగా వాంచించి వెళ్లాడా, లేదా పక్కన వుండే మరొక నిజమైన ప్రభుత్వం కూడా యిందుకు సహకరించవలెను.

(బందరు) యల్. ఎస్. ఎస్. అయ్య.

* *

## ఉపాధ్యాయులు — పింఛను పరిమితి

అయ్యా,

అంతకుపూర్వం ఎయిడెడ్ మానేజిమెంటు, జిల్లా బోర్డు మానేజిమెంటు అని రెండు తరహాల సర్వీసులో ఉపాధ్యాయులు ఉండేవారు. బోర్డు జీతాల పరిమితి హెచ్చుగా ఉండి, 55 సంవత్సరాలు సర్వీసు నిరమణగా ఉండేది. ఎయిడెడ్ మానేజిమెంటువాళ్లకు జీతాలు తక్కువగ ఉండి, నిరమణ వయస్సు 60 సంవత్సరాలుగ ఉండేది.

ఇలా ఉండగా స్కూల్సు ప్రభుత్వపరంగా మారాయి. స్కూల్సు ప్రభుత్వపరం కావడమే అద్భుత మని ఆశించేవారికి అవ్యాయం అని గింది. ఎలా అంటే ప్రభుత్వమునకు స్కూల్సు స్వప్రమంటు మొండికెత్తిన వారికి 60 సంవత్సరాలుగా సర్వీసు ఇచ్చింది. ప్రభుత్వపరంగా ఉన్నవారికి 55 సంవత్సరాలుగా దించింది. ఎయిడెడ్ మానేజిమెంటు వాళ్లకి, బోర్డువారికి ఒకేరకం నిరమణ వయసు చేశారు. బాగుంది గాని ఆలాగే జీతాలనిచ్చియలో వ్యత్యాసము లేకుండ చేసింది కాదు మన ప్రభుత్వము. అందువలన ఎంతోమంది టీచెర్లు ఉపాధ్యాయులు సంవత్సరాల్కి ఎంతో నష్టపోతున్నారు.

బోర్డువాళ్లకంటె, టీచెర్లను ఉపాధ్యాయులకు టి. పి. ఎస్. లో ఎక్కువ నిబంధనకూడ ఉండదు. ఎందుచేతనంటే, ఎయిడెడ్ మానేజిమెంట్లలో కిట్టుబాటుకి సరియైన సహకార సాన్నభూములు లేకపోవడం చేత ఉన్న టి. పి. ఎస్. నిలువ కూడ రిటైర్డు అయిన ఉపాధ్యాయులకు ఒకేసారి, కిట్టించలేని ఆందే అవకాశం లేదు. అలాంటి పరిస్థితులలో ప్రభుత్వం ఇవ్వవలసిన బాకీ ఇంకెంత కాలము వడుతుందో, తలోగా ఎన్ని ప్రాణాలు పోతాయో చెప్పలేము. పింఛను విషయం మరొకసారి విపరంగా ప్రస్తావిస్తాను.

సక్రమమైన జీతాలు లేక, పరిమితి లేక టీచెర్లు ఉపాధ్యాయులు పని కాలములో తన జీవిత నౌక నెలా ఈదుతారో! అన్న ఆలోచనలో కూడ అవారోహణ పాలై ఆశలకు రిటైర్డు కాకముందే ప్రాణాలు పోగొట్టుకున్న ప్రాణులు ఎంతో మంది ఉన్నారు. వారి కుటుంబ పరిస్థితులు చూచిన, ఆలోచించిన కంటతడిండే విధంగా లేక పోవుదు.

ఈ ఎయ్య ప్రభుత్వపు జి. ఒ. అ చూస్తుంటే అన్నారు స్టేట్ నీవాజ కంటిమ్యూ అప్పుతలోటు తుంబుడుగారు అన్నట్లుగా రిటైర్డు అవుతున్నారు. ఇది మరో విధంగా కనిపిస్తుంది. అందుకు మన ప్రభుత్వం వారి నిలకడలేని జి. ఒ. లే కారణం. భగుపొరుగు రాష్ట్రాలు అన్నింటిలోను రిటైర్డ్ మెంటు 58 సంవత్సరములవరకు పెంచుతూ ఉంటే ఆంధ్రప్రభుత్వమువారు 55 సంవత్సరములకు దించింది. ఇదేమని ఎవరైన అడిగితే నిరుద్యోగులైన ఉపాధ్యాయులు వేలకు వేలు ఉన్నారు. వారికి అవకాశం కల్పించాలి అంటున్నారు. చాల సంతోషం. మంచి ప్రశ్నయం కూడ. అందుకు ఇదా మార్గం? పసిపాపలు 40 మందితో పసితనమవుతూ సరియైన జ్ఞానం కలిగించలేక పోతున్నామే. అందుకు 1:30 రోలు ఒక్కొక్క ఉపాధ్యాయునికి ఉండడం మంచిది. అలా చెయ్యండి అని అనుభవం ఉన్న ఉపాధ్యాయ సంఘాలు ఎంత మొత్తుకున్నా అవులు జరవకుండా ఉంది తనాటి మన ప్రభుత్వం. అలా ఆచరించిన అధ్యాపకులకు అసంతృప్తి పోతుంది. ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కలిగించిన వారవుతారు. 60 సంవత్సరములుగా నిరమణ వయస్సు పెంచడంతో ఆత్మహత్యలు, హటాన్మరణములు ఆపినవారవుటయేకాక ప్రజల మెప్పు పొందగలరని మనవి చేయుచున్నాను.

పత్రికలలో ప్రకటనలు చూస్తూ యుంటే, సర్వీసుకాలం పూర్తి అయిపోయిన, పదవీకాలాన్ని ఇంకా పెంచుతున్నట్లు ఎవరో ఢిల్లీలో ప్రశ్నలు— జవాబులు చూస్తుంటే ఆర్థమవుతుంది. మరి ఆ డిపార్టుమెంట్లలో నిరుద్యోగులు లేరనియా! కాదు. అంతటి త్యాగాన్ని చేస్తున్న ప్రభుత్వం రోలు తగ్గించి పని న్యాయాన్ని ఉద్ధరించమని ప్రభుత్వమును ప్రార్థించు చున్నాను.

చినగొడవ సత్యనారాయణ,
జనరల్ శక్రటరీ,
సాలూరు) సాలూరు మున్సిపల్ ఉపాధ్యాయ సంఘం,

## ఉభయగోదావరి జిల్లాలలోని మెరక భూములు

అయ్యా,

తూర్పు గోదావరి జిల్లాలో పేరవరం, లొల్లిగడ్డ, కడియం, పశ్చిమ గోదావరి జిల్లాలో సింద్రాల పంపింగు స్కీముల ద్వారా మెరక భూములకు నీరు సక్రమ్యి చేయబడుచున్నది. ఆ భూములలో పండు సస్యములకు అధికముగా సీటితిరువా విధింప బడినది. మరియు, నీటి సక్రమ్యి గ్యారంటీగా యిచ్చుటకు ప్రభుత్వమునకు భాగ్యత లేదు. ఆ భూములలో వరి, దోసకాయ మొదలగు సస్యములు పండించబడుచున్నవి, నికరముగా ఒకేపంటగాని, రెండు పంటలు మాత్రంపండు ఏదైన యంత్రి లోపము వచ్చిన యడల ఆపార నష్టము సంభవించుచున్నది. కావున ప్రసాయి భూమి గరిష్ట పరిమితి శాసనములో ఈ ప్రాంతపు భూములను మెట్ట భూములుగా పరిగణించవలసినదిగా కోరుచున్నాము.

అ. సుబ్బారావు. (సబజెంటు),
అత్రేయపురం పీర్కాంబైరుమంగళం
(తూ. గోదావరి).

# దినఫలం

నూతన వ్యవహారాలకు: ఆగస్టు 24 గురువారం— తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది. 25 శుక్రవారం— తిథి మంచిది. రాత్రి గం. 8.13 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు.

ప్రయాణాలకు: ఆగస్టు 24 గురువారం తిథి మంచిది కాదు. రాత్రి గం. 9.14వరకు నక్షత్రం మంచిది. (శ్రేయోయోగం మంచిది) తరువాత సామాన్యం (వజ్రయోగం మంచిది కాదు) 25 శుక్రవారం— తిథి మంచిది. రాత్రి గం. 8.13 వరకు నక్షత్రం సామాన్యం. (సౌమ్య యోగం మంచిది) తరువాత మంచిదికాదు. (ధ్వాంక్ష యోగం మంచిదికాదు) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: ఆగస్టు 24— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ అంచనాలు సరియైనవని రుజువు కావడం వలన అధికాదాయంతో పాటు ఆత్మవిశ్వాసం కూడా అభివృద్ధి అవుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. ప్రయాణాలు ఫలిస్తాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

## 24-8-72 గురువారం

శక సం. 1894 భాద్రపదమాసం 2

### మేషం

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అశ్విని నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### వృషభం

వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలు జరుపగలరు. ఉద్యోగంలో గౌరవ ప్రాప్తాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. రోహిణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

### మిథునం

ఇవి వరకు మీరు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

### కర్కాటకం

కొన్ని వ్యవహారాల్లో మీ తాలాకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. పుష్యమీ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### సింహం

ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

### కన్య

కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకోనిదే ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఉత్తర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### తుల

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. చిత్తా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

### వృశ్చికం

కొన్ని వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగి పోవడం వలన శ్రమ కలుగుతుంది. స్త్రీరాశి వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి. అనూరాధా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### ధనుస్సు

వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసంతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. పూర్వాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

### మకరం

అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. శ్రవణ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

### కుంభం

ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూల మైన మార్పులు వస్తాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### మీనం

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా ప్రయోజనం ఉండదు. వ్యాపారంలో పరిణతి లేకపోవడం సమస్యలు కలుగుతాయి. ఉత్తర భ

# చలనచిత్ర వార్తలు

## శోభ బాబు నటిస్తున్న కొత్త చిత్రం!

అనేక చిత్రాలకు ఎడిటరుగా వుంటూ, ఆదుర్తికి డైరెక్టరుగా వుంటూ చిత్ర పరిశ్రమలో దశాబ్దం సంబంధం పెట్టుకున్న ఎడిటరు కృష్ణ శోభన్‌బాబు నాయకత్వంలో ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మించే ఏర్పాట్లను పూర్తి చేశారు. బాలాజీ చిత్ర పేరిట నిర్మించబడే ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచయిత. సంగీతాన్ని మహాదేవన్, ఛాయను రామకృష్ణరావు నిర్వహిస్తారు. ముఖ్యపాత్రలను షావుకారు జానకి, గుమ్మడి నాగభూషణం, రామకృష్ణ, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, జి. నిర్మల నటిస్తారు. విజయదశమి పర్వదినాన షూటింగు ప్రారంభం అవుతుందని దర్శకుడు టి. కృష్ణ వెల్లడించారు. లక్ష్మి విడుదల.

'అబ్బాయిగారు—అమ్మాయిగారు'లో కృష్ణ—వాణిశ్రీ.

## విఠలాచార్య కొత్త చిత్రం

ప్రముఖ దర్శక—నిర్మాత బి. విఠలాచార్యకి న్యూఢిల్లీలో నుండి మంచిరోజులు వస్తున్నట్టు జ్యోతిష్కులు పలికినారట. అందుచేత తన కొత్త చిత్రాన్ని సెప్టెంబరులో మొదలెడుతారట. ఈ చిత్రం రెండు భాషలలో పూర్తి చేసి, జనవరి నుండి అక్కినేని నాగేశ్వరరావుతో ప్రారంభిస్తారట.

పరిశ్రమలో అనేక మందిని అనేకసార్లు ఆదుకొన్న విఠలాచార్య యికనైన దైవం అనుగ్రహించునాక!

## మరికొందరు కావాలి!

నవశక్తి నిర్మాత పి. గంగాధరరావు అంతా కొత్తవాళ్లతో చిత్రనిర్మాణం త్వరలో ప్రారంభించనున్నారని పాటకులకు తెలియచేస్తున్నాను. చిత్రంలో కనిపించే నలభై పాత్రలకు అవుట్సైడ్ నటీనటులను ఎన్నిక చెయ్యడం పూర్తయింది.

పై చిత్రంలో రెండు ప్రధాన భూమికలను నిర్వహించడానికి మరిదరు నటీనటులు కావాలి. నాటకరంగంలో అనుభవం సంపాదించిన వారు, సినిమాలో వేషాలు వెయ్యదలచినవారు నిర్మాత గంగాధరరావు, వ్యాసరావు వీధికి వ్రాసి తెలుసుకోవచ్చు. ఈ చిత్రానికి బి.వి.ప్రసాద్ దర్శకత్వాన్ని, సత్యం సంగీతాన్ని, విద్వాన్ కణ్వశ్రీ రచనను నిర్వహిస్తున్నారు. సెప్టెంబరులో షూటింగు ప్రారంభించదలచినట్లు నిర్మాత చెప్పారు.

గంగాధరరావు లాగా మరికొందరు నిర్మాతలు పూనుకుంటే, స్టార్ సిస్టం కాస్త కుదుటపడుతుంది. పెద్ద హీరోలతో అతిధిక డేట్లను గడించిన నిర్మాతలు యీ పుణ్యమానికి పూనుకోవాలి.

## 'కన్నతల్లి'

భానూ మూవీస్ నిర్మించిన 'కన్నతల్లి' యీ నెల 26 న లక్ష్మీద్వారా విడుదలవుతుంది. ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచయిత. ఆదుర్తి సుబ్బారావుపద్మ శిష్యరికం ఒనరించిన టి. ఎ్యాదవరావు దర్శకుడు. శోభన్, చంద్రకళ, సావిత్రి, నాగభూషణం, రాజబాబు, ప్రభాకరరెడ్డి ప్రధానపాత్రధారులు. డి. విజేతానందరెడ్డి, సీతారామరాజు నిర్మించారు.

## ఆగస్టు 25 న ఇన్‌స్పెక్టర్ భార్య

శక్తిమూవీస్ నిర్మించిన ఇన్‌స్పెక్టర్ భార్య యీనెల 25 న తారకరామ ద్వారా విడుదలవుతుంది. ఈ చిత్రానికి అప్పలాచార్య రచయిత. ఏ.సి.త్రిలోకచందర్ పద్మ శ్రీరూప చేసిన సత్యనారాయణరావు దర్శకుడు. కృష్ణ, చంద్రకళ, కృష్ణంరాజు, రాజబాబు, అల్లు రామలింగయ్య, రమాప్రభ, రాజనాల, దూళిపాళ ముఖ్యపాత్రధారులు. జయశేఖర్ నిర్మాత.

## 'బంగారు మనసులు'

మేడమ్ జమున కథానాయికగా దర్శక—నిర్మాత కె. యస్.రెడ్డి — కె. యస్.ఆర్ పిక్చర్స్ పతాకం క్రింద నిర్మిస్తున్న ద్వితీయ చిత్రం బంగారు మనసులు మొదటిపెడ్డలలో ఈ రు రీళ్ళకుపైగా తయారయింది.

ఆగస్టు నెలలో జరుగనున్న కథానాయిక యింటర్‌సెట్‌లో సగం చిత్రం తయారవుతుందని చెప్పారు.

వ్యక్తిగత విషయాలకన్న ధర్మనిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చి, అందులో ఎన్ని కష్టాలు వచ్చినా సహించే ఉత్తముడయిన డాక్టర్‌గా సత్యనారాయణ ఒక కొత్తతరహా పాత్రను పోషిస్తున్నారు.

తన స్వార్థం కోసం ఎదుటివారి జీవితాలను గడ్డిపోచలుగా ఎంచి, అష్టకష్టాల పాలు చేసిన శాంత పాత్రను రాజసులోచన నిర్వహిస్తోంది.

వగ గోపి అనే కొత్త హాస్యనటుడు చిత్రంలో గిలిగింతలు పెట్టే హాస్యాన్ని అందిస్తున్నారు.

అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకునే కథావిధానం గల 'బంగారు మనసులు' చిత్రాన్ని పండితపామర రంజకం చెయ్యటానికి దర్శకులు రెడ్డి కృషి చేస్తున్నారు.

ఆంధ్ర పాటకుల అభిమాన రచయిత కృష్ణమోహన్ నవల ధారణ ఆధారంగా నిర్మించబడుతున్న యీ చిత్రంలో జమున, రామకృష్ణ, చంద్రమోహన్, రాజసులోచన, మాగోపి, మానాకుమారి, చాయాదేవి, బేబి గౌరి, పరియు సత్యనారాయణ (ఒక విభిన్నమైన పాత్రలో) కనిపిస్తారు.

కథ—మాటలు: కృష్ణమోహన్, పాటలు: కె.సి.నారాయణరెడ్డి, సంగీతం: సత్యం, కెమెరా: కన్నప్ప, కళ: బి.యన్. కృష్ణ, ఎడిటింగ్: కందస్వామి, ప్రొడక్షన్‌సూపర్‌విజన్: ప్రకాశరెడ్డి, అసోసియేట్ డైరెక్టర్: కె.యస్ ప్రసాద్.

నిర్మాత— స్క్రీన్‌ప్లే— దర్శకత్వం: కె.యస్ రెడ్డి, ఆంధ్ర: లక్ష్మీనారాయణ పిక్చర్స్ విడుదల.

## విచిత్ర బంధం!

అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ విజేత నవల ఆధారంగా ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మిస్తున్న చిత్రానికి విచిత్రబంధం అనిపేరు పెట్టారు. ప్రముఖ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు నిర్మిస్తున్న యీ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు. నాయకుడు అక్కినేని, నాయిక వాణిశ్రీ. విడుదల: అన్నపూర్ణా.

## సినిమా డైరీ

శక్తి మూవీస్ 'ఇన్‌స్పెక్టర్ భార్య' వచ్చే శుక్రవారం (25—8—72) విడుదలవుతుంది. తారకరామ విడుదల.

భానూ మూవీస్ 'కన్నతల్లి' వచ్చే శనివారం (26—8—72) విడుదలవుతుంది. లక్ష్మి సంపిణి.

డి. బి. ఎస్. ప్రొడక్షన్స్ "అబ్బాయిగారు—అమ్మాయిగారు" 31—8—72న అనగా గురువారం విడుదలవుతుంది. శ్రీ ఫిలిమ్స్.

నటి దేవిక తెలుగులో నిర్మించే కొత్తచిత్రం షూటింగు గత శనివారం (19—8—52) అరసూలో ప్రారంభమైంది. దేవదాస్ దర్శకుడు.

నటి విజయనిర్మల దర్శకత్వం వహించే మలయాళ చిత్రం షూటింగు గత బుధవారం (16—8—72) విక్రంలో ప్రారంభమైంది.

విజయభట్ మూవీస్ నిర్మించనున్న చిత్రాన్ని అన్నపూర్ణా సంపిణి చేస్తారు. అక్కినేని— మంజుల ముఖ్యపాత్రధారులు.

"బంగారు మనసులు"లో జమున.

## అయిదు జంతువుల అగ్రాసనాధిపత్యం!

శ్రీ కనకదుర్గ మహిమ చిత్రంలో త్రాచుపాము, పిల్లి, కుక్క, గుర్రము, ఆవు అగ్రాసనాధిపత్యం వహించి నటించాయి అన్నారు నిర్మాత, దర్శకుడు సురటి దుర్గారావు.

నాస్తికుడైన భర్తకు, ఆస్తికురాలైన భార్యకు 12 రోజులో జరిగిన యదార్థ సంఘటనల సారమే యీ చిత్రకథ అనితెలుసుకున్నాను.

ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడానికి కనకదుర్గమ్మ మహిమను ప్రచారం చెయ్యడానికి యీ చిత్రాన్ని నిర్మించినట్లు సురటి చెప్పారు. చిత్రం అవుట్‌డోర్ షూటింగును, విజయవాడ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నిడమర్తి సత్యంగారు ప్రారంభించారు. పాటల రికార్డింగును సిడమర్తి పద్మాక్షిగారు ప్రారంభించగా భరణిలో జరిగిన యిన్‌డోర్‌కు కథావాచ్పతి జగ్గయ్యగారు ప్రారంభకులయ్యారు. ఈ చిత్రానికి పద్దాది రచనను అశ్వద్ధామ సంగీతాన్ని, చంద్రు చాయను నిర్వహించారు. ముఖ్యపాత్రలను రామ్మోహన్, త్యాగరాజ, నాగయ్య, భూపాలపు, సి.హెచ్. కృష్ణమూర్తి, కె.కె.శర్మ, పుష్పవలి, శ్రీరంజని, అమూరధ, కనకదుర్గ, సుశీల, మంజుల పోషించారు.

## "శభాష్ బేబి"

చిన్నతనంలోనే తన తల్లితండ్రులను పోగొట్టుకొనుటకు కారకులైన ఒక దొంగల ముఠాను వెంటాడి ప్రభుత్వానికి పట్టియిచ్చిన వో సాహస బాలిక కథా యితివృత్తాన్ని తీసుకొని ప్రసాద్ కంబైన్స్ వారు తమ ప్రథమ చిత్రంగా "శభాష్ బేబి" నామకరణంతో నిర్మిస్తున్నారు. సాహస బాలికగా బేబి రాణి, ఆ బాలిక నేస్తంగా మోతి అనే కుక్క ఈ చిత్రంలో ప్రధాన పాత్రలను ప్రశంసనీయంగా పోషిస్తున్నారు. జగ్గయ్య, దేవిక, సావిత్రి, చాయాదేవి, కృష్ణంరాజు, నాగయ్య, భూపాళ, కాకరాల, ఎస్. రాఘవరావు, డా. రమేష్, రమణారెడ్డి మున్నగువారు నటిస్తున్న ఈ సెంటిమెంటల్ క్రైమ్‌థ్రిల్లర్ చిత్రంలో — గుర్రాలపరుగులు, ముష్టి యుద్ధాలు, కాబ్రేడాన్స్ కడుపు చెక్కలయ్యే హాస్యం, సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తే సస్పెన్స్‌లో కూడిన సన్నివేశాలు నిండివున్నాయి.

బేబి రాణి, మోతిలపై జూలై 18 తేదీన అవుట్‌డోర్‌లో షూటింగ్ ప్రారంభమైంది. వరుసగా పదిరోజులపాటూ అవుట్‌డోర్‌లో షూటింగులు జరిగిన తదుపరి వాహిని స్టుడియోలో వేసిన యిన్‌డోర్ సెట్‌లో సంగీతరావుగా రమణారెడ్డి, సంతాన లక్ష్మిగా చాయాదేవి, నరిగమపదనిస—అనే వారి సంతానం పాల్గొన్న హాస్య సన్నివేశాలను చిత్రీకరించారు. మళ్లీ ఈ ఆగస్టు 5 తేదీ నుండి 10 తేదీ వరకు యిన్‌డోర్‌లోనూ, 11 తేదీ నుండి 17 తేదీవరకు అవుట్‌డోర్‌లోనూ షూటింగులు జరుగుతున్నాయి. షెడ్యూల్ ప్రకారంగా ఈ చిత్రాన్ని యాభై రోజులలో పూర్తిచేసి, అన్ని అలంకరణలతో సెప్టెంబరు నెలాఖరులకి విశాలాంధ్ర ప్రజలకు తమ ప్రథమ కానుకగా అందలేయాలన్న సంకల్పంతో ఈ చిత్ర నిర్మాత ఎన్. ప్రసాద్ విరామం లేకుండా షూటింగులు జరిపిస్తున్నారు.

ఎన్. సాంబశివరావు కూర్చిన ఈ చిత్ర కథకు— టి. పి. మహారథి మాటలు, పాటలు లిఖించారు. సంగీత దర్శకుడు సత్యారావు ఈ చిత్రంలకిని ఆరు పాటలకు సంగీత బాణీలను పొదిగారు. చాయాగ్రహణం: కె. సాంబశివరావు, నిర్మాత ఎన్. ప్రసాదే ఈ చిత్రానికి దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

—శ్రీనివాస్

# చిత్ర సమీక్ష

## హార్ జీత్

"హార్ జీత్"లో రాధా సలూజా.

గుండెల్లో బడబాగ్నిని దాచుకొని, పెదవులపై చిరునవ్వు చిందించుట స్త్రీయిర్వ చాలా కొద్ది మందికే వుంటుంది. అలాంటివారి పట్ల సాటి మానవులకు సినిమా అయితే ప్రేక్షకులకు కావలసినంత సానుభూతి.ఆర్కిటెక్ట్‌గుప్తా ఇంట్లో ఆయాగా చేరిన అనాథ యువతి కమల్, గుప్తా తమ్ముడు అశోక్‌ను ప్రేమిస్తుంది. అశోక్, రాధను ప్రేమిస్తాడు.

కమల్ మంచితనాన్ని గుర్తించిన గుప్తా ఆమెను తన తమ్మునికి ఇచ్చి వివాహం చేయాలనుకుంటాడు. అయితే తన ఆప్తమిత్రురాలయిన రాధ అశోక్‌ను ప్రేమించినదని తెలుసుకొన్న కమల్ తన ప్రేమను త్యాగంచేసి రాధకు అశోక్‌ను పెండ్లి చేయిస్తుంది. కాని అశోక్‌పట్ల ఆమె మూగప్రేమ అలాగే వుండిపోతుంది. కమల్ స్థానిక పత్రికలో ఒక సీరియల్ వ్రాస్తుంది. అందులో నాయక పంకజ. ఆకథను చదివినరాధ, తన స్నేహితురాలి త్యాగాన్ని గురించి తెలుసుకొని తల్లడిల్లిపోతుంది. కమల్ కథను సుఖాంతం చేద్దామనుకుంటుండగా, ఆమె అభిమాని అయిన నారాయన్ కథను ట్రాజెడీ చేస్తేనే బావుంటుందని సూచిస్తాడు. కమల్ సీరియల్ ముగింపు అధ్యాయాన్ని ప్రారంభిస్తుంది...

దక్షిణాది ప్రేక్షకులకు సుపరిచితమయిన ఈ కథ పృథ్వీపిక్చర్స్ వారి ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం 'హార్—జీత్'గెలుపు—వోటమిలోది.

కరుణ రసాన్ని, హాస్యరసంతో మేళవించి కె. బాలచందర్ వ్రాసిన ఈ కథలో వ్రాదయాలను కదలించే లక్షణాలు వున్నాయి.

చిత్రంలో కమల్ పాత్ర, నారాయన్ పాత్ర ప్రేక్షకుల సానుభూతిని చూరగొంటాయి. కల్‌గా పూర్వశి రేవానా సుల్తానా ఆ పాత్రకు న్యాయంచేకూర్చింది. నారాయణగా మెహమూద్ జనాన్ని కడుపుబ్బ నవ్విస్తాడు. రాధగా రాధా సలూజా ఆశోక్‌గా అనిల్ ధవన్‌లు గ్లామరస్‌గా వున్నారు. గుప్తాగా మదన్‌పురి నటన విశిష్టమయినది.

లక్ష్మీకాంత్—ప్యారేలాల్‌ల సంగీత దర్శకత్వంలో కిశోకుమార్, ఆశాలు పాడిన ఇతనే దిన్ తుమ్ కహీ రహే పాట బావున్నది. పాట ఆనంద బక్షీ వ్రాశారు. దర్శకుడు సి. పి. దీక్షిత్, కెమెరా దర్శకుడు జాల్ మిస్త్రీ.

ఆంధ్రలో శ్రీ విజయలక్ష్మి ఫిలిమ్స్ వారు విడుదల చేసిన హార్—జీత్ మంచి కథ కావాలని ఆశించేవారు చూడదగిన చిత్రం.

—వెంకట్రావ్

## 'దర్శకుడు కాబోతున్న నిర్మాత రామానాయుడు'

### అన్నమాట నిజమైంది...

'ప్రేమనగర్' తెలుగుచిత్రం అసాధారణ విజయాన్ని సాధించి తీరుతుంది అన్నారు నిర్మాత రామానాయుడుగారు (చిత్రం ప్రారంభించినప్పుడు) ఆయన మాట నిజమైంది. ఇప్పుడు 'వసంత మాళిగై'పై కూడా అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు, నాయుడు. సెప్టెంబర్ 29 న విడుదల చేస్తారు. శివాజీ— వాణిశ్రీ ప్రధానపాత్రధారులు. కె. యస్. ప్రకాశరావు దర్శకుడు.

### హిందీ నిర్మాణం...

ప్ర: మీకు హిందీ రంగంపై మోజు లేదా?

రా: అందుకేగా 'ప్రేమనగర్' చిత్రాన్ని సురేష్ యింటర్నేషనల్ బ్యానర్‌లో హిందీలో నిర్మించబోతున్నాను.

ప్ర: హిందీలో ధర్మేంద్ర కథానాయకుడా?

రా: అనే అనుకుని, ఆయనకి సినిమా చూపించాను. కథను మెచ్చుకుంటూ, తను ఆ పాత్రకు సరితూగనని అన్నారు. శివాజీ గణేశన్‌గారు రాజేష్‌కన్నాతో మాటాడి ఒప్పిస్తానన్నారు.

### ప్రభుత్వ సహకారం...

ప్ర: నాగేశ్వరరావుతో మీ కొత్త చిత్రం ఎప్పుడు ప్రారంభమవుతుంది?

రా: 1973 జనవరి నుండి ప్రారంభం. నా దగ్గర రెండు కథ లున్నాయి. 1. దేశం కోసం. ఈ చిత్రానికి భారత ప్రభుత్వ సహకారం చాలా అవసరం. కథ బ్రహ్మాండంగా వుంది. చిత్రంలో చాలా భాగం కాశ్మీరులో నిర్మించవలసి వస్తుంది. 'ప్రేమనగర్' కన్నా మిన్నగా వుంటుంది. ఈస్ట్‌మన్ కలర్ చిత్రం.

### యోగి వేమన

2. యోగి వేమన. అక్కినేని నాగేశ్వరావు గారికి అభిమానపాత్ర. నాకూ, ఆ కథపై మోజు 1966 నాటి నుండి

శ్రీ రామానాయుడు

వుంది. పై రెండు చిత్రాలను నాగేశ్వరావు గారిచే తేదీల వారీగా నిర్మిస్తాను.

ప్ర: మీరు నిర్మించిన చిత్రాల్లో ఎక్కువ లాభాలను ఆర్జించిన చిత్రం?

రా: ప్రేమనగర్., రాముడు—భీముడు. ఈ రెండు చిత్రాలు జీవితాంతం డబ్బులను సంపాయించి పెడతాయి.

ప్ర: 'జీవనతరంగాలు' ఎంతవరకువచ్చింది?

రా: 6 రీళ్లు తయారైంది. నవంబరు కల్లా షూటింగు పూర్తవుతుంది.

### దర్శకత్వం...

ప్ర: మీకు దర్శకత్వం చెయ్యాలన్న వుద్దేశం లేదా?

రా: మిత్రులు, అభిమాన ప్రేక్షకులు నన్ను ఆ పని చెయ్యమని ప్రోత్సహిస్తున్నారు. త్వరలో డైరెక్టర్ని కావచ్చు.

ప్ర: మీరు సినిమాలు తీయడం ధనార్జన కోసమా? లేక సాంఘిక ప్రయోజనం కోసమా?

రా: రెండింటికీ. నేను తీసే కథల్లో నాటు నరకు వుండదు. నీటుగా వుండే కథ అనే ఎన్నుకుంటాను.

### సినిమా తీద్దామని...

ప్ర: మీరు యీ రంగంలో ఎలా ప్రవేశించారు?

రా: 'నమ్మినబంటు' అవుట్‌డోర్ చూచారు?

రా: 1964 లో మొదటి చిత్రం 'రాముడు— భీముడు' నాలుగు కేంద్రాల్లో వంద రోజులు ప్రదర్శింపబడింది. ఈ చిత్రానికి చాణక్య దర్శకుడు. ఎస్వీరామారావు ద్విపాత్రాభినయం చేశారు.

ప్ర: ఇంతవరకు మీరు ఎన్ని చిత్రాలను నిర్మించారు?

రా: పది + రెండు. పదమూడవది నిర్మించనున్నాను.

### చిన్నతనం వేషాలు

ప్ర: మీ చిత్రాలన్నిటా మీరు ఏవేనా ఒక వేషం వేస్తారు. యాక్టింగ్‌పై ఫీలు యింటరెస్టా?

రా: నేను స్కూలు రోజుల్లో నాటకాల్లో వేషాలు ధరించి, బహుమతులు పొందాను. నకులుడు పాత్ర., 'గుమాస్తా'లో డాక్టరు పాత్ర నాకు యిష్టమైనవి.

ప్ర: మీ అభిమాన నటులు ఎవరు?

రా: నాగేశ్వరావు, నల్ల రామ్మూర్తి.

ప్ర: మీ జన్మస్థలం? తల్లిదండ్రుల పేర్లు?

రా: కారంచేడు. 6—6—1936. తండ్రి శ్రీ వేంకటేశ్వర్లు, తల్లి లక్ష్మీదేవమ్మ.

ప్ర: మీ విద్యాభ్యాసం ఎక్కడ సాగింది?

రా: కొంత బంగోలులో., మరికొంత మద్రాసులో.

### మరువలేను...

ప్ర: మీరు మరువలేని వ్యక్తులు...?

రా: మా పెదతండ్రిగార్ని., బంగోలులో డాక్టర్ బి. వి. ఎల్. నారాయణగార్ని ఎన్ని జన్మలు ఎత్తినా మరువలేను. నా జీవితాన్ని తీర్చిదిద్దిన మహానుభావులు.

ప్ర: మీకు నచ్చిన వృత్తి ఏది?

రా: వ్యవసాయం. పశువుల పెంపకం.

మాకు 700 ఎకరాల పొలం వుండేది. నన్ను రాజకుమారుడిలాగా మా పెద్దలు పెంచారు. ప్రిక్స్‌లో జీవితానికి పుట్టినప్పుడే అలవాటు పడ్డాను.

### బహుమతి తెచ్చిన పశువు

మంచి పశువును పెంచినందుకుగాను, గుంటూరు జిల్లాలో మూడు సంవత్సరాలు ఫస్ట్‌ప్రైజు నచ్చింది. మా పెదనాన్న పాపయ్య చవుదరిగారు నన్ను పెంచారు. కాలు క్రింద పెట్టనివ్వరు. నాకు ఏ కష్టం ఏది కావాలన్నా యిచ్చేవారు. ఆయనకు బిడ్డలు లేరు. అందుచేత, నన్ను వారి స్వంత కుమారుడిలాగా చూసేవారు.

### అక్కినేని సాహసం...

ప్ర: చిత్ర నిర్మాణంలో మిమ్మల్ని దిగ్భ్రాంతుల్ని చేసిన సంఘటనలు....?

రా: 'సిపాయి చిన్నయ్య' పాత్రకు సన్నివేశంలో మంటలజ్వాలను లెక్క చెయ్యకుండా, ప్రాణాలకు తెగించి దూకి నటించిన నట సార్వభౌమ్ ధైర్యాన్ని తలుచుకుంటే, యిప్పటికీ ఒళ్లు జలదరిస్తుంది.

ప్ర: మీరు భవిష్యత్తులో ఏం చెయ్యదలిచారు?

రా: థియేటరు నిర్మించాలనుకుంటున్నాను. నా కుమారు లిద్దరినీ డాక్టర్లుగా చెయ్యాలను కుంటున్నాను. మంచి మంచి చిత్రాలను నిర్మించి—తెలుగు, తమిళ, హిందీ రంగాల్లో నేరు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తాను.

—శ్రీనివాస్

# పదవ జాట్ రెజిమెంట్ రహస్యం

కలకత్తా పరిసరాల్లో 1910 నాటికి అది బ్రిటిష్ ఇండియాకు రాజధాని పదవ జాట్ రెజిమెంటుకు చెందిన పదిమంది సైనికులను నిర్బంధించారనే వార్తను 1910 సంవత్సరం తొలి రోజుల్లో బ్రిటిష్ ప్రభుత్వాన్ని అనుకూలించే భారతీయ పత్రికలు ప్రచురించాయి. ఈ వార్త ప్రజల్లో ఆందోళన కలిగించింది. ఈ చర్య ఎందుకు తీసుకున్నదీ ప్రభుత్వం వివరించక పోవడంతో, యీ ఘటన ప్రాముఖ్యాన్ని తగ్గించి చూపడానికి ప్రయత్నించడంతో ప్రజలు మరింత ఆందోళన చెందారు. కాని ఆ తదుపరి ఘటనల బట్టి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏదో సామాన్య మైనదేమీ కాదని నిరూపణ అయింది. రెజిమెంటు కమాండరును సుదీర్ఘమైన సెలవు పీఠ పంపి వేశారు. మొత్తం రెజిమెంటును నిరాయుధం గావించి సింధు రాష్ట్రంలో ఒక మారుమూల చోటికి తరలించారు.

సమాచారం సేకరించేందుకు పత్రికా విలేకరులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అధికారులు వారిని కలుసుకోవడానికే నిరాకరించారు. జాట్ సైనికులను నిర్బంధించినప్పుడు సాయుధ ఘర్షణ జరిగిందని, పలువురు మరణించారనీ పుకార్లు వినిపించాయి.

### బ్రిటిష్ అధికారుల మౌనం

ఈ ఘటన గురించి బ్రిటిష్ అధికారులు ఎలాంటి బహిరంగ ప్రకటనా చేయలేదు. ఈనాటి వరకు మనకు తెలిసినంత మేరకు యీ సంఘటనకు సంబంధించిన సమాచార మేదీ భారత జాతీయ పురాతన పత్ర భాండాగారంలో లేదు. ఈ కారణంచేతనే, భారతదేశ చరిత్ర గురించిన గ్రంథాలేవీ కూడా యీ సంఘటన గురించిన సమాచారాన్ని యివ్వలేక పోతున్నవి.

సోవియట్ పురాతన పత్రాల భాండాగారంలో కనుగొన్న సమాచారాన్ని బట్టి అసలేమి జరిగిందనే సంగతి కొంతవరకు తెలుస్తున్నది. ఆ రోజుల్లో కలకత్తాలో రష్యా కాన్సులేట్ జనరల్ కార్యాలయం వుండేది. ఆ కాన్సెల్ అనే అక్కడి కాన్సల్ జనరల్ భారతదేశంలోని రాజకీయ పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తూ వుండేవారు. 1910 ఫిబ్రవరి 6 వ తేదీన ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు యిలా తెలిపారు:

బ్రిటిష్ ప్రభుత్వాధికారులు యీ వ్యవహారాన్ని ప్రజలకు వెల్లడి కాకుండా వుంచాలని అభిలషిస్తున్నప్పటికీ, యిప్పుడు కొన్ని వివరాలు వెల్లడయాయి. ఒక కుట్ర పన్నడం జరిగిందనే నేందుకూ, ఇటీవలి సంవత్సరాలలో భారతదేశంలో ఉధృత మవుతున్న విముక్తి ఉద్యమంతో యీ కుట్రకు సంబంధం వుందనేందుకు ఎలాంటి సందేహం లేదు. యీ కుట్రను మొగ్గలోనే తుంచివేశారు.

### అధికార ప్రకటన

ఆ తరువాత ఒక సంవత్సరానికి, అంటే 1911 వసంతకాలంలో, చాలా ఆలస్యంగా పత్రికల్లో ఒక అధికార ప్రకటన వెలువడింది. ఒక విప్లవ పార్టీకి చెందినవారనే ఆరోపణపై పాతికమంది సిపాయిలను న్యాయస్థానంలో నివారించారని యీ ప్రకటనలో వుంది. పదిమంది సైనికులను అరెస్టు చేశారంటూ, మొదట వెలువరించిన ప్రకటన తప్పని తేలింది. న్యాయస్థానం ముందు విచారణలో వున్న 35 మొదలు 42 మంది సిపాయిల పేర్లను ఆర్నెల్లైనా తెలియజేశారు. బ్రిటిష్ వలస ప్రభుత్వాధికారులు యీ కేసు గురించిన సమాచారం పైకి పొక్కకుండా తొక్కిపెట్టడానికి బలమైన కారణాలున్నవని యీ రష్యన్ దవుత్యోద్యోగి 1911 మార్చి 11 వ తేదీన తమ ప్రభుత్వానికి రాసిన లేఖలో కొక్కిచెప్పారు.

1909 క్రిస్మస్ వేడుకలు సందర్భంగా బెంగాల్ గవర్నర్ నివాస భవనంలో నృత్యం ఏర్పాటు చేయాలనుకున్నారు. పైప్రాంతనీ, సర్వపైన్యాధిపతిని, కలకత్తాలోని ఉన్నతాధికారులందరినీ యీ సందర్భంలో ఆహ్వానించాలని నిర్ణయించారు. ఈ నృత్యం జరిగేటప్పుడు పదవ జాట్ రెజిమెంటును కావలా పెట్టాలని నిర్ణయించారు. ఈ సైనికులతో సంబంధం ఏర్పరచుకున్న రహస్య దేశభక్త సంస్థ, యీ అనుకూల అవకాశాన్ని వినియోగించుకుని నృత్యమందిరాన్ని పేల్చివేసి వలస ప్రభుత్వాన్ని మట్టుపెట్టాలని నిర్ణయించుకొంది. రష్యా దవుత్యాధికారి రాసినట్టు, దేశ ప్రజల మనసుల్లో సర్వత్రా కల్లోలం రేకెత్తించి, అధికారాన్ని చేజిక్కించుకొనేందుకు విప్లవకారులకు అవకాశం కల్పించాలని తలపెట్టారు.

1905—1908 నాటి జాతీయ విముక్తి ఉద్యమం అణచి వేయబడుతూ వున్న సమయంలో యీ కుట్ర ఆరంభం కావడాన్ని బట్టి భారతదేశంలోని తీవ్రవాద దేశభక్తశక్తులు పోరాటాన్ని కొనసాగిస్తూనే వచ్చాయని నిరూపణ అవుతూ వుంది.

### పత్రికల్లో సమాచారం

కుటదారులపై జరుగుతున్న విచారణకు సంబంధించిన కొంత సమాచారం, క్రమేణా పత్రికల కెక్కింది. విచారణ సందర్భంలో జాట్ సైనికులు ఎంతో స్థైర్యంతో స్పందించారని, ఒక విదేశ పత్రిక సేకరించిన సమాచారాన్ని ఆధారం చేసుకొని రష్యా దేశ పత్రిక జెమ్‌స్కియా రాసింది. వంగదేశ భక్తులు స్థాపించిన ఒక విప్లవ సంఘ లో తాము చేరామనీ, భారతదేశంలో బ్రిటిష్ పాలనను కూలదోయాలని ఆ సంఘం కోరుతున్న సంగతి తమకు తెలుసుననీ ఆ సైనికులు న్యాయస్థానం ముందు ప్రకటించారు.

బ్రిటిష్ ప్రభుత్వ న్యాయస్థానం, నిర్బంధించబడిన సైనికులను తీవ్ర శిక్షలు విధించింది. ఇతర సైనిక దళాలకు కూడా వ్యాపించిన అల్లర్లను వంసనాదులు ఆ రోజుల్లో అణచి వేయగలిగారు. దాని బ్రిటిష్ ఇండియా సైన్యం రూపంలో వారు నిర్మించిన కోట కూలిపోవడం ఆరంభమైందనేందుకు యీసేను చక్కని ఉదాహరణ. 1857 నాటి జాతీయ తిరుగుబాటు యొక్క దేశభక్త సంప్రదాయాలు యింకా సజీవంగానే వుండినవి. భారతీయ సైనికులు దేశభక్త ఉద్యమానికి ఎదురుగా వుండలేదు. రష్యా దవుత్యాధికారి యింకా యిలా రాశారు:

1857 తిరుగుబాటు యింకా మనసులో మెదులుతూనే వున్న అధికారులు, ఒక కొత్త కుట్ర జరిగే అవకాశాన్ని గమనించి తీవ్ర ఆందోళన చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను కప్పిపుచ్చేందుకూ, కోర్టులో కుట్రదారులపై జరిగిన విచారణను రహస్యంగా వుంచేందుకూ బ్రిటిష్‌వారు ప్రయత్నించడానికి కారణం యిదే.

—ఎ. పి. రాయ్‌కోవ్




భారతదేశములోనూ మిగతా అన్ని దేశములలోనూ పొదుపు పాటించే వ్యవసాయదారులందరికీ ఫాలిడాల్ ముఖ్యమైన కీటక సంహారిణి

▲ ఫాలిడాల్ అన్ని రకముల చీడపురుగులను చంపుతుంది
▲ ఫాలిడాల్ వాడుకలో ఎక్కువ పొదుపు నిస్తుంది
▲ ఫాలిడాల్ బాగా నమ్మదగిన కీటక సంహారిణి
▲ ఫాలిడాల్ అంతర్జాతీయంగా ఖ్యాతిపొందిన కీటక సంహారిణి
▲ ఫాలిడాల్ ద్రవము స్ప్రేయర్లతో చల్లండి
▲ ఫాలిడాల్ పొడి నీరులేనిచోట్ల వాడండి

ప్రతీ ప్యాకెట్‌తో వున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం వాడండి. నకిలీ మందులను జాగ్రత్తగా గమనించండి—మీరు అనుకొన్న ఫలితాలను అసలైన ఫాలిడాల్ మాత్రమే యిస్తుంది.

ఫాలిడాల్ మరియు ఇతర

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

మీ పంటల రక్షణకు ఎల్లప్పుడూ గ్యారంటీ

4/682 (TEL)

# అభ్యుదయ పథంలో ఖమ్మం జిల్లా

## రాజర్లలో పాటశాల భవనం

ఖమ్మం, ఆగస్టు 23 : కల్లూరు పంచాయితీ సమితిలోని రాజర్లలో అప్పర్ ప్రయిమరీ పాటశాల భవనానికి మంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ పాటశాల భవన నిర్మాణానికి రు 17 వేలు వ్యయం అయింది.

సమితి అధ్యక్షుడు శ్రీ వై. రంగారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. వాసుదేవరావు స్వాగతం చెప్పారు. గ్రామ సర్పంచ్ వందన సమర్పణ చేశారు.

## వేంసూరులో కుటుంబ నియంత్రణ కేంద్రం

వేంసూరు కుటుంబ నియంత్రణ ఉప కేంద్రపు భవనానికి పరిశ్రమల మంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ భవన నిర్మాణానికి రు18 వేల ఖర్చు అయింది.

కల్లూరు సమితి అధ్యక్షులు శ్రీ వై. రంగారెడ్డి అధ్యక్షత వహించారు. సర్పంచ్ ఆర్. సత్యనారాయణ స్వాగతం పలికారు. జిల్లా వైద్య అధికారి డా. పి. కృష్ణారావు, పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ జె. కొండలరావు ప్రసంగించారు.

జిల్లాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు ప్రభుత్వం రు 13 లక్షలు కేటాయించిందని మంత్రి చెప్పారు.

## కల్లూరులో హరిజన కాలనీ

కల్లూరులో సంజీవయ్య హరిజన కాలనీకి మంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు. రు 43200లు వ్యయంతో 24 గృహాలు నిర్మించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లక్కిసాని నారయ్య అధ్యక్షత వహించారు. కలెక్టరు పి. ఎ. శ్రీ కె. ఎస్. స్వామి, సమితి అధ్యక్షులు శ్రీ వై. రంగారెడ్డిలు ప్రసంగించారు. ప్రతి కుటుంబం వారికి 200 గజాలు ఉండే విధంగా ఇళ్ల స్థలాలు యిచ్చే కార్యక్రమాన్ని ఆగస్టు 15 నుండి కేంద్ర ప్రభుత్వము చేపడుతున్నదన్నారు. ఈ పథకంకు 60 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని, మూడు సంవత్సరాలు పడుతుందని చెప్పారు.

శ్రీ డి. ఒ. శ్రీ ఎస్. వి. కృష్ణ వందన సమర్పణ చేశారు.

## జమలాపురం ఆలయ పునరుద్ధరణ

మాజీమంత్రి శ్రీ ఎస్. సిద్దారెడ్డి వెంటరాగా ధర్మాదాయ మంత్రి శ్రీ సి.హెచ్.ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు జమలాపురం ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని తనికీ చేశారు. ఆలయ ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. మధుసూదనరావు ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం చెప్పారు.

ఆలయపు పునరుద్ధరణ కార్యక్రమాలు విషయం అధికారులతోను అనధికారులతోను మంత్రి చర్చించారు. పునరుద్ధరణకు పది హేనున్నర లక్షల రూపాయిలు వ్యయం అవుతుంది 1972 డిసెంబరుకు పని పూర్తి అవుతుంది.

పరిషత్ చైర్మన్ శ్రీ భువన సుందర రెడ్డి, కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ కె. అనంతరెడ్డి, శ్రీ కె. శాంతయ్య ఎం.ఎల్.ఎ., శ్రీ కొలిపాక కిషన్‌రావు, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడు, శ్రీ గణపతి వృద్ధపతి, శ్రీ రఘురామాచారి ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీ పి. రామశాస్త్రి అసిస్టెంటు కమిషనర్ అధికారులు, అనధికారులు హాజరయ్యారు.

ఎక్జిక్యూటివ్ అధికారి శ్రీ డి. సీతారామయ్య వందన సమర్పణ చేశారు.

## ఖమ్మంలో తిరుపతి దేవస్థాన సమాచార కేంద్రం

ఖమ్మం, ఆగస్టు 23 : తిరుమల తిరుపతి దేవస్థానం సమాచార కేంద్రం భవనంకు లక్ష్మీనారాయణ వారి దేవస్థానం సత్రం భవనాలకు, రామాలయ యాగశాలకు ధర్మాదాయ శాఖమంత్రి శ్రీ మూర్తిరాజు యిక్కడ శంకుస్థాపన చేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానం వారు భవనాలు చేస్తున్నారు.

ఖమ్మంజిల్లా హోమియోపతి వారి సమావేశంలో మంత్రి శ్రీ మూర్తిరాజు ప్రసంగించారు. వీరే ఒక పద్ధతి వైద్య విధానానికి కట్టుబడి ఉండవలసిందిగా డాక్టర్లకు హితవు చెప్పారు.

జిల్లా కలెక్టరు శ్రీ గులాం జిలానీ అధ్యక్షత వహించారు.

జిలచెరువు వద్ద శ్రీ కొలిపాక కిషన్‌రావు మంత్రికి స్వాగతం చెప్పారు.

శ్రీ కె. కిషన్‌రావు వందన సమర్పణ చేశారు.

## అశ్వారావుపేట సమితిలో హరిజనుల ఇళ్ల స్థలాలు

ఖమ్మం, ఆగస్టు 23 : అశ్వారావుపేట సమితిలోని నారాయణపురం గ్రామంలో 31 మంది హరిజనులకు ఇళ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్‌లు, నూరేసి రూపాయిలు పరిశ్రమల మంత్రి శ్రీ జె. వెంగళరావు అందజేశారు.

శ్రీ కె. వెంకటరామారావు అధ్యక్షత వహించారు. బి. డి. వో. శ్రీ డి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.


## ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమి.,

(భారత ప్రభుత్వ సంస్థ)

రామగుండం ఫెర్టిలైజర్ ప్రాజెక్ట్

గోదావరి ఖని పోస్టు, రామగుండం (ఆర్.ఎస్.) (ఎస్. సి. రైల్వే)

కరీంనగర్ జిల్లా (ఆం.ప్ర.) Tel. Address: FERTRAM

No. RMG/E/T-07/72 Dt. 18—8—1972

### టెండరు నోటీసు

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రామగుండం డివిజన్ తరపున 500 టెండర్ల ఆర్. సి. సి. స్థంభముల కాస్టింగునకు విర్ణీత ఫారములో సీలు చేయబడిన బిడ్డరు నుండి టెండర్లను గుర్తింపబడిన జాబితాలోగల సీడిజిబ్లు వ్యాడి, రాష్ట్ర సి. డబ్ల్యుడి, ఎం. ఇ. ఎస్., రైల్వేస్, భారతప్రభుత్వ సంస్థలకు చెందిన కంట్రాక్టర్ల నుండి కోరబడుతున్నవి. సదరు కవర్లమీద పనిపేరు స్పష్టంగా వ్రాయవలెను.

1.02 : ఆర్ సి సి స్థంభముల కాస్టింగ్ పనిని గోదావరి ఖనిలో ఎస్‌సిడి కాలనీ ప్రాంతములో చేయవలెను.

1.03 : ఫ్యాక్టరీ స్థలం గోదావరి ఖనివద్ద (రామగుండం రైల్వేస్టేషన్) కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో గలదు.

1.04 : పని పూర్తి చేయవలసిన కాలము : పని ప్రారంభించమని ఉత్తర్వు యిచ్చిన తేది నుండి 3 నెలలు.

1.05 : ధరావతు చెల్లించవలసిన పద్ధతి : రు. 3500 (మూడువేల ఐదువందల రూపాయలు మాత్రం) లను (ఎ) ఒక జాతీయము కాబడిన షెడ్యూలు బ్యాంకు నుండి బ్యాంకు గ్యారంటీ రూపములోనూ (బి) ఒక జాతీయ కాబడిన షెడ్యూలు బ్యాంకు నుండి డిపాజిట్ అట్‌కాల్ రశీదునాని (సి) స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మీద డిమాండు డ్రాఫ్టునాని 'ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రామగుండం డివిజన్ పేర్న డ్రా చేయవలెను.

1.06 : టెండరు ఫారములు పెట్టు 1కి రు .10—00 వంతున రొఖముగా చెల్లించి (తిరిగి యివ్వబడదు) అడిషనల్ కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్, ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రామగుండం డివిజన్, గోదావరిఖని(P.O.) కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారి ఆఫీసు నుండి పొందవచ్చును. టెండరు డాకుమెంట్లు 28—8—72 నుండి 3—10—1972 వరకు అన్ని పనిరోజులలోనూ.10 గం. నుండి సా. 3 గంటల వరకు లభించును. టెండరు ఫారములు పోస్టు ద్వారా పంపబడవు. అవి మరియొకరికి చెల్లవు.

1.07 : టెండర్లను ఈ క్రింది సంతకదారువి ఆఫీసులో 9—10—1972 సా. 3గంటల వరకు స్వీకరించి, అదేరోజు సా.3—30 గంటలకు ఈ క్రింది సంతకపు దారునిచేగాని వారి అనుమతి పొందిన ప్రతినిధిచేగాని హాజరైన టెండరర్లు లేక వారిచే నియుక్తులైన ఏజంట్లు సమక్షమున తెరువబడును.

1.08 : అవిస్త్రిగల టెండరర్లు తమ గతఅనుభవమును మరియు ఇట్టి పనులు చేయుటలో వారికి గల ఆర్థిక స్థితిమతను తెలిపే వ్రాతపూర్వకమైన దాఖలాలను దాఖలు పర్చవలెను.

1.09 ఏ కారణము నివరించకుండగనే ఏ టెండరునైనను, లేక అన్ని టెండర్లను నిరాకరించు హక్కు ఈ క్రింది సంతకపుదారునికలదు. మరియు తక్కువ మొత్తము గల పని టెండరును అంగీకరించవలయుననెడి నిబంధనను వీరు బద్దులుకారు.

కె. పి. తివారి,

అడిషనల్ కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్


# హైద్రాబాదు స్వాతంత్ర్య పోరాటం: ఒక సమీక్ష -1

## శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు

బ్రిటిష్ సామ్రాజ్యము యొక్క చివర గట్టి దుర్గము పై ద్రాబాదు. ఇక్కడి ప్రజలను ఆనాటి ప్రభువులు దానివలెనే పుంచి వున్నారు. సభలకు, సమావేశాలకు కూడా ఏమాత్రము ప్రజలకు అవకాశములేకుండా జేసేవారు. ఆనాటి ఆ నిరంకుశ నిజాం పరిపాలనలో పోలీసుదమనకాండ్రతనమల యోధులయొక్క కష్టనష్టాల చరిత్రను 25 సంవత్సరముల తదుపరి వారి జ్ఞాపకార్థము ప్రజలకు అందచేయుటకు సాహసించుచున్నందులకు పాటకులు క్షమింప వలెనని కోరుచున్నాను. ఏన్నైనా లిప్తులున్న ఎడల వాటన్నిటికి తీసుకొని వచ్చిన నరిదిదు కొనగలవాడను. యిది ఏ ఒక్కరి వివర్తనార్థము మాత్రము కాదు. ఆంధ్రకారములో సర్వస్వము ధారపోసి, రాష్ట్ర ప్రజలకు వెలుతురును ప్రసాదించిన అనాటివమర యోధులను జ్ఞప్తియందుంచుకొనుట ఒక మానవ ధర్మమని సమర్పించుచున్నాడను.

అనాటి ఆంధ్రారమలో జాతిని, తన ధర్మాన్ని కాపాడుటకు ప్రభుత్వంగ్రంథాల యాల ద్వారా పత్రికలద్వారా జాగరత పరిచిన వారిలో ఆంధ్రప్రాంతములో (తెలంగాణలో) కీ. శే. మాడపాటి హనుమంతరావుగారు, శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు. కాంగ్రెసు పేరును వల్లించుటకు ప్రభుత్వ అనుమతి యిచ్చలేదు. ఆంధ్రమహాసభ పేరుతో జాతి యోద్యమము సాగిపోయింది. దానికి గూడా కొంత అవరోధములు ఏర్పడినవి. కమ్యూనిస్టు ఆంధ్ర మహాసభగా ఒకటి, మరియజాతీయ ఆంధ్ర మహాసభగా యింకొకటి విడిపడవలసిన పరిస్థితి ఏర్పడినది. కవి ఉదయ పురంలో శ్రీ పండిత జవహర్‌లాల్ అధ్యక్షతన జరిగిన ఆంధ్ర మహాసభ ప్రజా మహాసభ అనే జాతీయ ఆంధ్ర మహాసభలో పని చేయడము ప్రారంభించినది. ప్రకాశం పంతులుగారు, భోగరాజు పట్టాభి సీతారామయ్యగారలు మొదలు వారుయనులు. వారి ద్వారా కృష్ణాజిల్లా నుండి కాంగ్రెస్ సత్యనారాయణ తీర్థ. సన్యాసి, త్యాగి, నిరాడంబర జీవి. ఆయన నాయకత్వంలో మహారాష్ట్ర కర్ణాటక, ఆంధ్రప్రాంతములలో వున్న యువకులు పెద్దలు, పిన్నలు యాదన్మంది సర్వత్యాగములు చేసి స్వాతంత్ర్యసమరాన్ని గమ్యస్థానానికి చేర్చి యున్నవారు. అందులో ప్రముఖులు శ్రీ బూరుగుల రామకృష్ణారావుగారు, దిగంబరరావు బిందూ, డాక్టరు మేల్‌కోటే శ్రీ కొండావెంకటరంగారెడ్డి బాబాసాహెబు పరాంజపై, గోవిందదాస్, ప్రాధ్యాపకులు వైశంపాయన్, జనార్దనరావు దేశాయ్, కొల్లూరు మల్లప్ప, జమలాపురం కేశవరావు మాడపాటి రామచంద్రరావు, డాక్టరు మర్రి చెన్నారెడ్డి, బొమ్మకంటి సత్యనారాయణరావు తిరువరంగం హయగ్రీవాచార్యులు, పాగాపుల్లారెడ్డి, కోదాటి నారాయణరావు, కొమరగిరి నారాయణరావు, కాళోజి నారాయణరావు, వల్లూరి బసవ రాజు, యం. యస్. రాజలింగం, బందారు చంద్రమపులేశ్వర్రావు, పల్లెర్ల హనుమంతరావు, అచ్యుతరెడ్డి, పుమ్మెంతల కేశవరావు, కంచెనేపల్లి వెంకటరామారావు కృష్ణమాచార్యులు, హనుమంతరెడి (నిజామాబాదు) కె. వి. నరశింగరావు, పి. వి. నరశింహ్యారావు, రఘునాథరావు కాబే యిత్యాది ప్రముఖులెందరో ప్రతి జిల్లాలో యీపుద్యమానికి నాయకత్వం వహించి వేలాది కార్యకర్తలను సిద్ధపరచి ఉద్యమాన్ని సాగించినవారు.

'రిస్పాన్సిబిల్ గవర్నమెంటు' 'రెస్పాన్సిబిల్ గవర్నమెంటు' అను తర్జన భర్జనలు చాలా కాలము జరుగుతూ వుండేవి. చివరకు 'ఇండియన్ యూనియన్ చేరండి' అనే యుద్యమం ప్రారంభమైంది. ఆనాడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రథమ సమావేశము పెరూలా పూరులో స్వామి రామానంద తీర్థనాయకత్వంలో జరిగినది. కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకో బడినవి. ఆనమావేశములో వర్గీయ మాడపాటి రామచంద్రరావుగారు, జమలాపురం కేశవరావు గారితో పాటు నేను గూడా పాల్గొన్నాను.

## విజయవాడలో

తదుపరి ఆంధ్రప్రాంతములోని విజయవాడ కేంద్రమునకు చేరుకున్నాము. మాకు అతిథి గృహము స్వర్గీయ కాళేశ్వరరావుగారి గృహము. అందులో ప్రథమంగా ఆఫీసు పెట్టుకొనియున్నాము. 7వ ఆగస్టు నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ప్రారంభం చేయవలెనని నిర్ణయించనైనది. ఆంధ్రప్రాంతమునకు జమలాపురం కేశవరావుగారు సత్యాగ్రహోద్యమానికి నాయకత్వం వహించినారు. వారు జిల్లాలకు వెళ్లిన కాలములో ఇన్‌చార్జిగా హయగ్రీవాచార్యులను వారు ఏర్పాటు చేసినారు. సచివాలయ భాగము శ్రీ వల్లూరు బసవరాజుగారు ఎల్లల ఉద్యమాలని నేను నిర్వహించినాము. 7వ ఆగస్టున ప్రారంభింప బడిన సత్యాగ్రహోద్యమము మరుసుగా సాగిపోయింది. రాష్ట్రము చుట్టూ వున్న ఎల్లలో శిబిరములు ఏర్పాటు చేసికొని ఉద్యమాన్ని కొనసాగించి వున్నాము. అందులో ముఖ్యమైన శిబిరాలు 1. పోలంపల్లి. 2. మేమలవర్వ 3. జొన్నవగడ. 4. పెద్దాపురం. 5. తిరువూరు. 6. గురుభట్లగూడెం. 7. భద్రాచలం. 8. చాందా. 9. నేలమర్రి. 10. రేపాల. యిక్కడి శిబిరములలో కార్యకర్తలకు అన్ని విధాల శిక్షణ లివ్వ బడినవి.

రజాకార్ల దాడి నుండి ప్రజలను, గ్రామాలను, పంటలను రక్షించు నిమిత్తమై కార్యకర్తలకు తుపాకులు శిక్షణ కూడా యిప్పించి వున్నాము. ఆనాడు మేము ఎల్లలో నడిపిన ఉద్యమం యీనాడు బెంగాలులో ముజిబర్ రహమాన్ నడపిన ఉద్యమానికి పోలినటువంటిది. రజాకార్ల కేంద్రాలపైన దాడి జరపటము కూడా అందులో ఒక భాగము. మాసమరయోధులు రజాకార్లకు తగినంతమని కలిగిస్తూ యుండేవారు. ఎంతో మంది సమర యోధులు తమయొక్క ప్రాణములు అర్పించి యున్నవారు. ఎన్నో గ్రామములను రజాకార్లు భస్మం చేసినారు. మా వాలంటియర్లు పైరులను నరికిద్దామనున్న శిబిరాలకు చేర్చుకొని పోరాటాన్ని సాగించుకున్నాము.

# పత్రికల యాజమాన్యం వికేంద్రీకరణ తప్పదు

## లోక్‌సభలో మంత్రి ఐ. కె. గుజ్రాల్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : వార్తాపత్రికల యాజమాన్యం వికేంద్రీకరణ విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని నేడు లోక్‌సభలో రేడియో, సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ పునరుద్ఘాటించారు.

అయితే దీనికి సంబంధించిన బిల్లు ఎప్పటికి సిద్ధమై, సభ ముందుకు రాగలదో తాను ఇప్పుడే చెప్పజాలనని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, పి. టి. ఐ.తదితర వార్తాసంస్థలను కార్పొరేషనులుగా మార్చాలని పత్రికా వ్యవహారాల సంఘం సిఫారసు చేసిందని, ఈ విషయాన్ని, పత్రికల యజమాన్యం వికేంద్రీకరణ సమస్యలో భాగంగా పరిగణించి పరిశీలిస్తామని చెప్పారు.

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం అంగీకరించినదన్న వాదాన్ని ఆయన త్రోసిపుచ్చారు. ప్రస్తుత సమావేశంలోనే బిల్లును ప్రవేశపెడతామని లోక్‌సభ బులిటెన్ ద్వారా వెల్లడించినప్పటికీ, గుత్త వ్యాపారుల ఒత్తిడి ఫలితంగా బిల్లు ప్రతిపాదనను ప్రభుత్వం వాయిదా వేసిందని శ్రీ జ్యోతిర్మయిబాసు ఆరోపించారు.

శ్రీ గుజ్రాల్ సమాధానమిస్తూ ఇది దారుణమైన ఆరోపణ అని, గుత్త వ్యాపారులుగాని, మరే సభ్యుడుగాని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయలేరని, ప్రభుత్వం తన విధానాలకు కట్టుబడి ఉన్నదని అన్నారు.

తొలుత శ్రీ బాసు అడిగిన కొన్ని ప్రశ్నలకు మంత్రి బదులు చెబుతూ ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి స్పష్టమేనని ఈ వ్యవహారమంతా పరిశీలనలో ఉన్నదని చెప్పారు.

ఈ సమస్యపై మంత్రుల సంఘం పరిశీలించి ముసాయిదా బిల్లును రూపొందించినట్లు తెలిసిందని, ఇది జరిగిన తర్వాతనే లోక్‌సభ ప్రస్తుత సమావేశంలో బిల్లు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటన వచ్చినదని కాని బిల్లు ప్రవేశపెట్టబడక పోవడానికి అవరోధం ఏమి వచ్చిందని శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రశ్నించారు.

శ్రీ గుజ్రాల్ సమాధానమిస్తూ సెలక్టు కమిటీలో ప్రభుత్వం తన విధానాన్ని ఖరారు చేయలేదని, అదే రీతిగా మంత్రుల సంఘం కూడా ముసాయిదా బిల్లును ఖరారు చేయలేదని చెప్పారు.

వార్తాపత్రిక కంట్రోలు ఉత్తర్వును ప్రశ్నిస్తున్న కేసుపై సుప్రీంకోర్టు తీర్పు కోసం వేచి ఉంటూ ప్రభుత్వం ఈ బిల్లును మూలపడేసిందా అని శ్రీ మురళీ మనోహర్ అడిగారు.

శ్రీ గుజ్రాల్ సమాధానమిస్తూ సుప్రీం కోర్టు తీర్పు కూడా సహజంగా పరిశీలించదగినదే కదా అన్నారు.

భావ ప్రకటన స్వేచ్ఛకు, పత్రికా స్వాతంత్ర్యానికి ఎలాంటి భంగం కలుగదని శ్రీ మనోహర్‌గుప్తకు మంత్రి హామీ ఇచ్చారు.

## బూర్గంపాడులో పాటశాల భవనం

ఖమ్మం, ఆగస్టు 23 : బూర్గంపాడులో ప్రాథమిక పాటశాల భవనానికి పరిశ్రమల మంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు. తండ్రి సీతారామయ్య జ్ఞాపకార్థం శాసన మండలి సభ్యుడు శ్రీ టి. వెంకటప్పయ్య ఒకవికరంపాలంవితారంగాఖర్చారు.ఉత్సవ సభకు అధ్యక్షత మాంతారు. సమితి అధ్యక్షుడు శ్రీ జక్కం సీతారామయ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

రాష్ట్రంలో అవాస్తవిక పరిస్థితి ప్రభుత్వానికి తెలుసునని, సహాయ కార్యక్రమాలు చేపడుతుందని మంత్రి చెప్పారు. బూర్గంపాడుతాలూకాకు మంచిభవిష్యత్తు కలదన్నారు

దృష్ట్యా ప్రకాశంగారంటే ఇంతభక్తి తాత్పర్యాలు వెల్లడిచేసారు అవరిచితమైన ప్రాంతాలు, వారికి స్మారక చిహ్నాలు పెడతామని ముందుకు రావడం తెలుగువాళ్లంతా కలిసివుండాలనేటువంటి ఐకమత్య సూత్రం (హర్షధ్వానాలు) కొన్నాళ్లు దవుర్భాగ్యంవల్ల మనం వేరువేరుగా వున్నప్పటికీ మళ్లీ కలిసిపోయాము. ఎక్కడ చూసినా ప్రకాశం పేరిట జిల్లా, తాలూకా గ్రామస్థాయిలో స్మారక చిహ్నాలు ఏర్పరచడానికి వారిపేరు చిరస్థాయి చేయడానికి చూపిస్తున్నటువంటి ఉత్సాహం ప్రశంసనీయం (హర్షధ్వానాలు) మనం కార్యక్రమాలు సక్రమంగా చేస్తున్నాము. ప్రకాశంగారి ప్రతిభ ఎన్ని రంగాల్లో రాణించిందో, ప్రకాశించిందో, అన్ని రంగాల్లో కూడా వారి స్మారక చిహ్నాలు వుండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రకాశంగారి వ్యక్తిత్వం మనకందరికీ అమూల్యమైన వారసత్వంగా భావించి, ఎక్కడా పొల్లు పోకుండా కాపాడుకోవాలి. అయితే ఇందులో ఒక సమస్యగం వుంది. ఆయన బ్రతికివున్నప్పుడు బ్రతికినవారిని గూర్చి పైకి తొస్తే కష్టంగాని, కీర్తిశేషులైనవారి కీర్తి ప్రతిష్ఠలను తెలియచెప్పడంలో ఇబ్బందిలేదు. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనంలో వారి జీవితానికి సంబంధించిన చాలా ఘట్టాలు ప్రదర్శన కాలేదు. మనం విన్న సంఘటనలు విశ్వనాథంగారి లాంటివారు అని సమన్వయం చేసి చెప్పారు. లేదా వూహద్వారా కళాకారులు చిత్రాలు రచించాలి. మనం చరిత్ర వ్రాసుకునేందుకు తగిన సాక్ష్యాధార పత్రాలు చాలా దగ్గరలేవు. రామకృష్ణారావుగారి విషయంలో కూడా అంతే. ఇక్కడ స్వాతంత్ర్య ఉద్యమాన్ని గురించి వారు చెప్పగలిగినంత మరొకరు చెప్పగల స్థితిలేదు. వారు గతించారు. ఇది మనకున్నలోపం"

"ఉన్న అవకాశంలో అటువంటి వారి గొప్పతనాన్ని గమనించి వారిపేరు చిరస్థాయి చేసుకున్నట్లయితే ప్రజలతో మనం పేరుపెట్టి పోతాము. ఇలాంటి విషయాల్లో డబ్బు సమస్య లేదు. అది అడ్డురాదు. భక్తి తాత్పర్యాలు వుంటే, ఉత్సాహంవుంటే అన్ని పాధించుకోవచ్చు. ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలు పూర్తికాగలవు. ప్రతిరంగంలో కూడా ప్రకాశంగారి స్మారక చిహ్నాన్ని చిరస్థాయి చెయ్యడానికి ప్రయత్నం చేయాలి. అందుకు మనం అంతా పూనుకోవాలి" (హర్షధ్వానాలు)

## గవర్నరు జోహార్లు

(1 వ పేజీ తరువాయి)

రార్పణ చేసి ఎంతో ముందు చూపుగలవాడని నిరూపించుకున్నాడు. తాను ముఖ్యమంత్రి అయినప్పుడు ఈ ఉత్పత్తి ధరల సమస్యల పరిష్కారానికి ఉత్పత్తిదారుల, వాడుకదార్ల సహకార సంఘాలు అని స్థాపించి, తనాటికే ఆవే పనకు శరణ్యమని చాటినాడు.

"వారి ప్రసంగాలు విని అనేకమంది వీరులు దేశ స్వాతంత్ర్య సమరంలో ముందుకు వచ్చి స్వరాజ్య సాధనకు కృషి చేశారు. ఆయన త్యాగము, ధైర్యము అపూర్వమైనవని. సైమన్ కమిషన్ వచ్చినప్పుడు బ్రిటిష్‌వారి తుపాకి గుండ్లకు ఆయన రొమ్ము చూపించిన వీరుడు. పేదరికంలో పుట్టి నిరంతర కృషివల్ల ఉన్నత విద్యను అభ్యసించి, బారిస్టర్ పట్టాను పొంది న్యాయవాద వృత్తిలో పేరు ప్రతిష్ఠలు, ద్రవ్యము పుష్కలంగా సముపార్జించి, విరుచేదగా కన్నుమూసిన ప్రకాశం ఒక ఆంధ్ర పనికే పరిమితమయిన నాయకుడు ఎట్లా అవుతాడు ? అతడు యావద్భారతానికి చెందిన నాయకుడు.

"భారతమాత కన్న మహాదారులు, వీరోదాత్తులు అయిన పుత్ర రత్నాలలో ఆయన ఒకరు. భారతీయులందరూ ఆ తరంవారు వారి వీరగాథలను విన్నవారంతా ఆయనకు జేజేలు అర్పిస్తారు. దేశమంటే ఎలా నిర్మాణం చేసుకోవాలో, స్వరాజ్యాన్ని సుదృఢంగా ఎలా చేసుకోవాలో గ్రామ స్వరాజ్యం ప్రతిపదికగా సహకార వ్యవసాయం ఆధారంగా ఆయన దారి చూపించారు.

"స్వరాజ్య సాధన, స్వయంపాలనం, పరిశ్రమల నిక్షేపణకు, [illegible] అంతా కృషి చేస్తున్నాము గాని, మనిషి [illegible] మనం తగినంత స్థానం ఇవ్వలేదని గ్రహించి ప్రకాశంగారు ఆ దిశ ఉపాధి కల్పనకు పెట్టిన ఉత్కృష్టమైన పరిశ్రమలవల్లనే మన నిరుద్యోగాన్ని నిర్మూలించగలమని ఈనాటికైనా తెలుసుకోవాలి. అప్పుడే ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. [illegible] అల్పాదాయ [illegible] వారి త్యాగము, వారు సాధించిన సమాత్కర్షల భావితరాలవారికి చిత్తశుద్ధిగల, పురోగామియైన కాగలవు" సుదీర్ఘ హర్షధ్వానాలు).

## తాడేపల్లి—మంగళగిరి మధ్య అగ్నిప్రమాదం

### 3 పాకలు పరశురామ్ ప్రీతి

విజయవాడ, ఆగస్టు 23: విజయవాడ గుంటూరు రోడ్డు మీద తాడేపల్లి మంగళగిరి మధ్య రోడ్డు కటూ యిటూ గల మూడు పాకలు 15 వ తేదీ రాత్రి ఏడు గంటల ప్రాంతంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో దగ్ధమై పోయాయి. రోడ్డుకు ఒక వేపు గల రెండు పెద్ద పాకలలో వుంటున్న కార్మిక కుటుంబాలు నిరాశ్రయమైనాయి. కొన్ని మేకలు కూడా యీ అగ్ని ప్రమాదం లో సజీవదహనమైనాయని అంటున్నారు. రోడ్డుకు రెండో వైపు నున్న పాకలో ఒక "కాఫీ, టీ" దుకాణం వున్నట్లు చెప్పబడుతున్నది.

—:o:—

## సహకార గృహ నిర్మాణ పథకాలు

కర్నూలు, ఆగస్టు 23: సిబ్బందిలో క్రమబద్ధమైన సమన్వయ దృక్పథం లేనందున గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ లుకలాపు అక్కమ్మణదాసు ఎంత కృషి చేసినా ప్రభుత్వ నాలుగవ శ్రేణి సిబ్బందికి సహకార గృహనిర్మాణ పథకం త్వరితగతిని సాగడం లేదని మార్కెటింగ్ శాఖా మంత్రి శ్రీ మునిస్వామి చెప్పారు.

స్థానిక ప్రభుత్వ సిబ్బంది సంఘం సమావేశములో మంత్రి శ్రీ మునిస్వామి ప్రసంగించారు. కార్మిక సంఘాలు తమ కోర్కెల విషయంలో అవుచిత్యాన్ని పాటించాలన్నారు.

శ్రీ కె. ఇ. మాడన్న అధ్యక్షత వహించారు. ప్రెస్సు పనివారి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ లింగన్న స్వాగతం పలికారు.

## ప్రకాశం : ముఖ్యమంత్రి జోహార్లు

1 వ పేజీ తరువాయి

స్వార్థంకోసం భావితరాలవారు పురోభివృద్ధిలోకి రావడానికి, ఇందులో భాగస్వాములు కావడానికి మన స్వార్థం కోసమైనా ప్రకాశంగారి ప్రతిభను మన నలుగురికీ చాటి చెప్పడం ప్రకాశంగారికి మటుకు ఉపకారం కాదు:

"శతజయంతి ఉపసంఘంవారు తెలంగాణా జిల్లాలలో పర్యటించినప్పుడు ప్రకాశంగారి పేరు చెబితే ప్రజలు చూపేఉత్సాహం ఎంత గొప్పగా వుందంటే, అది అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. ప్రకాశంగారిని గురించి వెనుకబడిన జిల్లాల్లో పత్రికల ద్వారా తెలిసిన సమాచారం, పుస్తక జ్ఞానం తప్ప అంతకుమించిలేదు. అయినా అంత ఉత్సాహం కనిపించడం చాలా విశేషం. తెలుగు మాటాడే వారిని అందరిని ఎక్కడో ఒక సూత్రం బంధిస్తోంది. అది నిర్వచించరానిది, అనిర్వచనీయం. ఈ మధ్య జరిగిన సంఘటనల రంగం ఉంది! "మాకు వరవతి లేదు. సీలింగులున్నారు. దాంతో మా భూమికి విలువ పోయింది. మా పశువులకు గడ్డి పరక లేదు. నానలోస్తాయని ఇల్లంతా పూర్తి ఎరువులు తెచ్చి నేలను పాసిన వన్నీరు చేశాం. వాన ఇక రాదు" అన్న నిస్పృహను వ్యక్తం (ఇంకా ఉంది.)

# గుంటూరు జిల్లా అనావృష్టి స్థితి—1

# 'పునాస' పంట పూర్తిగా ధ్వంసం: సాగర్ 'వరి'నాట్లు బాగా జాగు

వానలు కురవాలి పరిటేలు పండాలి— అది నానుడికాదు. వాగార్జున సాగర్ ఆయకట్టు "కృష్ణా పశ్చిమడెల్టా" ఆయకట్టు ఉన్న గుంటూరుజిల్లాలాంటి సమస్త జిల్లాకు కూడా ఇది జీర్ణింతుకోక తప్పని నేడు నిజం ? 12 లక్షల ఎకరాలకా బరీన్ పంటలు వేసే గుంటూరుజిల్లాలో మేనెల నుంచి వర్షాలు పడపోవటంతో రైతు హడావిడిగా అంటే ఆరువేల ఖర్చుతో ఎకరాల మేర మెట్టుకోకుండా పదిలిపోయాడు. ఈ జిల్లాలోని గురజాలపురం తాలూకా పిడుగురాళ్ల తాలూకా, నరసరావుపేట, మాచర్ల ప్రాంతాలు చూసినకొద్దీ నిరుత్సాహజనకమైన దృశ్యాలు కనపడతాయి.

ఆగస్టునాటికి ఈ జిల్లాలో 500 మిల్లీ మీటర్ల వాన కురుస్తుంది. అటువంటిది ఈసారి 160 మి. మి. ల వాన మాత్రం అదీ ఆదుమరు రాని చెదురుమదురు వాన పడ్డది. అందుకనే ఎటుపాయినా మనకు నచ్చని పాలాలకు బదులు వెన

# వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం

## —లోక్‌సభలో సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23

వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు లైసెన్సులు జారీ చేయడంలో ప్రాధాన్యత ఇవ్వాలన్న తన నిర్ణయాన్ని ప్రభుత్వం నేడు పునరుద్ఘాటించింది అయితే ఏవో కొన్ని పరిశ్రమలు నెలకొల్పి నంత మాత్రాన ఆ ప్రాంతాలు అభివృద్ధి కాజాలవని కూడా స్పష్టం చేసింది.

పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించడానికి ముందు, ఈ పరిశ్రమలు నెలకొల్పడానికి అవసరమైన ముడిసరుకు సప్లయి వంటి సౌకర్యాలు కల్పించాలని, కనీసం వెనుకబడిన జిల్లాల్లో ఈ సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని అన్నారు. అయితే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకొన్న విళ్ళయంలో దీనివల్ల ఎట్టి మార్పురాదని ఆయన అన్నారు.

ప్రభుత్వ రంగానికి కేటాయించిన అదు నాతనమైన భారీ పరిశ్రమలు గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను పరిష్కరించజాలవని, వాటికి ఉన్నత శిక్షణ పొందిన సిబ్బంది అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

సాధ్యమయినంత వరకు చమురు రంగం పరిశ్రమలను వెనుకబడిన ప్రాంతాల్లో నెలకొల్పజేసేట్టు చూడడానికి ప్రభుత్వం ప్రయత్నించిందని, అయితే ముడి సరుకు సప్లయి తదితర సౌకర్యాల లోపం వల్ల ప్రభుత్వం పాంచిందనంత మేరకు ఈ ప్రాంతం పారిశ్రామీకరణలో ప్రగతి సాధించబడలేదని మరొక ప్రశ్నకు సమాధానంగా శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం ఇచ్చే పథకం అమలు ప్రారంభదశలో కలదని శ్రీ చక్రధర్వన్‌కు మంత్రి తెలిపారు. పెద్ద పరిశ్రమలకు ఈ పథకం వర్తింప చేయరాదన్న సభ్యుని అభిప్రాయంతో ప్రభుత్వం ఏకీభవిస్తోందని ఆయన అన్నారు. 1972 ఆగస్టు 1 వరకు వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు 1378 దరఖాస్తులు అందినవని, వాటిలో పెద్ద పరిశ్రమలు ఏవో తాను చెప్పలేనని ఆయన అన్నారు. కొత్త పారిశ్రామికులు, మధ్యరకం పరిశ్రమలు నెలకొల్పేవారికి ప్రోత్సాహం ఇవ్వడం అన్నది ఇపుడు సమస్య అని, ఇక్కడకూడా ముడి సరుకు, లోపాలవంటివి ఎదురవుతున్నవని ఆయన అన్నారు.

## పోలీస్ కాల్పులలో 13 మంది రాజకీయ ఖయిదీల మృతి

### అర్జెంటీనాలో సంఘటన

బ్యూనోస్‌ఎయిర్స్, ఆగస్టు 23: ఇక్కడకు సుమారు 1400 కిలో మీటర్లు ఉత్తరాన ట్రెలూ సైనిక బారకాసులలో నేడు జరిగిన తిరుగుబాటు సందర్భంగా జైలు గార్డులు 13 మంది రాజకీయఖయిదీలను తుపాకులతో కాల్చి చంపారు.

మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన, గాయపడిన వారిలో ఐదుగురు స్త్రీలు కూడా వున్నారు.

ఈ ఖయిదీలుఒక గెరిల్లా దళానికిచెందిన వారు. వీరు గత మంగళవారం నాడు ఈ సమీపంలోని రాసన్ పట్టణంలోని ఒక జైలు నుంచి తప్పించుకు పోయి, పోటెల్యూ విమానాశ్రయాన్ని స్వాధీనం చేసుకున్నారు.

—:o:—

## స్వర్గీయ సూర్యనారాయణమూర్తికి రంగా జోహార్లు

విజయవాడ, ఆగస్టు 23: పార్లమెంట మాజీ సభ్యుడు శ్రీ ఎం. సూర్యనారాయణమూర్తి మృతిపట్ల శ్రీ ఎన్. జి. రంగా నేడు సంతాపం తెలియజేశారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడిగా శ్రీ సూర్యనారాయణమూర్తి విశాఖపట్నం జిల్లా ప్రజలకు అమోఘమైన సేవ చేశారని ఆయన ప్రముఖ స్వాతంత్ర్యయోధుడని శ్రీ రంగా జోహార్లర్పించారు.

## ఆంధ్రకేసరికి రాష్ట్రపతి జోహార్లు

(1వ పేజీ తరువాయి)

యిలా అన్నారు: "నిరుద్యోగ సమస్య తీవ్రముగా వున్నది. ఉపాధి కల్పన కు నేను ఇదివరకే దేశం ముందు నిర్దిష్టమైన కార్యక్రమాన్ని వుంచాను. అందుబాటులో వున్న భూమిని పాగుతోకి తీసుకురావాలి. గ్రామాలలో కుటీర లఘు పరిశ్రమలను విరివిగా స్థాపించాలి.

ప్రకాశం పంతులుగారు బహుముఖ ప్రజ్ఞాశాలి. వీరిలో ధైర్య, సాహసాలు దీర్ఘదాత్తత, రాజకీయ చతురత వున్నందువల్ల ఆయన ఆంధ్ర రాజకీయ రంగంలోను, భారత రాజకీయ రంగంలోను నాలుగు దశాబ్దాలపాటు ప్రముఖ నాయకుడుగా వున్నారు.

ప్రకాశం పంటి నాయకుల ఆదర్శం మనకు నిరంతరం ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ప్రపంచ దేశాలలో మన దేశం సమున్నత స్థానంలో వుండేందుకు ప్రయోజనాత్మకమైన చర్యలకు మనలను ఉన్ముఖం చేసేందుకు తోడ్పడుతుంది.

ప్రకాశం గారు ప్రజా మనిషిగా వుంటూ ఎన్నో త్యాగాలు, సేవలు చేయడాన్ని బట్టి ప్రజల ఆశలకు, ఆశయాలకు ఆయన ప్రతీకగా వున్నారు.

ఆయన ప్రజలనుంచి ఎన్నడూ దూరం కాలేదు.

ఆంధ్రకేసరి శతజయంత్యుత్సవ సంఘం గణనీయమైన కృషి చేయడం సంతోషదాయకమైన విషయం. మరి ఏడాదిలో ఈ మహాత్తర దేశ భక్తునికి తగిన విధంగా ఆంధ్రప్రదేశ్‌లోను, దేశంలోని ఇతర ప్రాంతాలలోను అనేక స్మారక చిహ్నాలు నెలకొనగలవని ఆశిస్తున్నాను."

ఈ సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోను ప్రకాశం పంతులుగారి స్మారక చిహ్నాన్ని నెలకొల్పాలని శత జయంత్యుత్సవ సంఘం చేసిన సిఫారసును ప్రభుత్వం అంగీకరించినదని, ఈ విషయంలో అవసరమైన సహాయం అందజేయబడుతుందని ఈ మేరకు త్వరలో ఆదేశాలు జారీ కాగలవని చెప్పారు.

ప్రకాశం పంతులుగారి జీవితం భావితరాల వారికి ఉత్తేజం కలిగించే విధంగా చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోగలదని ఆయన జీవిత చరిత్ర సిద్ధం చేయబడుతున్నదని శ్రీ పి. వి. పేర్కొన్నారు.

శ్రీ చెన్నారెడ్డి నిజామాబాద్ జిల్లా సమర్పణం చేశారు. షమీమాబాద్ శాసన సభ్యుడైన శ్రీ పి. రామనరసారావు సభికులకు స్వాగతం చెప్పారు.

తొలుత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి శాసన సభ సమావేశంలో వున్న ప్రకాశం గారి చిత్రపటానికి పూలమాల వేశారు.



ఈనెల 20 వ తేదీని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సికిందరాబాద్ వచ్చినప్పుడు ఆయనకు స్వాగతం చెబుతున్న ఆరవ ఆర్థిక సంఘ అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్, ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి.

# ఉత్పత్తికి దోహదకరంగా విద్యా వ్యవస్థ మార్పు: కేంద్రం సంకల్పం

న్యూఢిల్లీ, ఆగస్టు 23: ఉత్పాదకశక్తికి, విద్యకు సంబంధం కలిగించడానికి, శ్రమ గౌరవం విలువలను విద్యార్థులలో పాదుకొల్పడానికి అయిదవ ప్రణాళికలో విద్యావ్యవస్థలో కొన్ని మార్పులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పించింది.

విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడు రాజ్యసభలో ఈ విషయం తెలియజేస్తూ, 6—14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలందరికీ ప్రాథమిక విద్య నందించడానికి, మొదట తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు సని అనుభవాన్ని విద్యలో అంతర్భాగంగా ప్రవేశపెట్టడానికి, తొమ్మిది పదవ తరగతులలో ఏదో ఒక చేతిపని విధిగా నేర్పించడానికి ఈ మార్పులు సంకల్పించబడినవని చెప్పారు.

హెచ్చు సంఖ్యలో విద్యార్థులను వృత్తి సంబంధమైన కోర్సులకు మళ్లించేందుకు హయ్యర్ సెకెండరీ విద్యను వృత్తి ప్రధానమైనదిగా రూపొందించడం, అన్ని దశలలో విద్యా ప్రమాణాలను పెరుగుపర్చడం, సంస్థల విషయంలో సక్రమమైన పథక రచన లేనందువల ప్రస్తుతం వికక్షణా రహితంగా జరుగుతున్న సెకెండరీ విద్య, హయ్యర్ సెకెండరీ విద్యా విస్తరణను అదుపు చెయ్యడం మొదలైనవికూడా ఈ మార్పుల లక్ష్యమని మంత్రి చెప్పారు.

కళాశాలలకు పోయే శక్తి లేనివారు స్వయం కృషితో చదువుకుని విజ్ఞానాన్ని, డిగ్రీలను సంపాదించుకొనే వీలు కల్పించేందుకు గాను, వారికి ఉన్నత విద్యా సదుపాయాలు సమకూర్చాలని కూడా సంకల్పించబడింది.

## జర్మనీ విద్యార్థినులు శ్రీలంక సందర్శనకు అనుమతి నిరాకృతి

మద్రాసు, ఆగస్టు 23 : ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన కారవెల్లి విమానంలో నిన్న సాయంత్రం సరాసరి కొలంబో వెళ్లిన ఇద్దరు పశ్చిమ జర్మనీ విద్యార్థినులను కొలంబో విమానాశ్రయంలో దిగనివ్వలేదు. తిరుగు విమానంలో వారిని మద్రాసుకు పంపివేయటం జరిగింది.

చాలినంత నిధులు లేవన్న కారణాన వారిని తిప్పి పంపినట్లు చెప్పబడింది. శ్రీలంకలో నెల రోజులపాటు ఉండదలచామని వారు శ్రీలంక అధికారులకు చెప్పినట్లు తెలియవచ్చింది.

అయితే ఆ విద్యార్థినులిద్దరి వద్ద చాలినంతగా నిధులున్నట్లు తమకు తెలిసిందని ఇండియన్ ఎయిర్‌లైన్స్ అధికారులు చెప్పారు.

—:o:—

## ఆర్థిక రోగాలకు వైద్యుడు చవాన్

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ "ఆర్థిక సంబంధమైన రుగ్మతలకు మంచి వైద్యుడ"ని నేడు రాజ్యసభలో సంస్థా కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. ఎస్. సింగ్ పేర్కొన్నారు.

కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా ఆ వెంటనే అందుకుని "కాని రోగి హరీ అంటున్నాడు" అన్నారు.

శ్రీ చవాన్ మంచి వైద్యుడయితే, ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ మంచి "హౌస్ సర్జన్" అనీ, ఉప మంత్రిణి శ్రీమతి సుశీలారోహాట్‌గ్ "మంచి నర్సు" అనీ శ్రీ గుప్తా అనగా సభ్యులు గొల్లున నవ్వారు.

సప్లయి శాసనాల (సవరణ) బిల్లుపై ప్రసంగిస్తూ శ్రీ సింగ్ తమ వ్యాఖ్య చేశారు. ఆ బిల్లును లోక్‌సభ ఈవరకే ఆమోదించింది.

## మాజీ సంస్థానాధీశులు : రు. 10 కోట్ల మేరకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు

న్యూఢిల్లీ, ఆగస్టు 23: రాజభరణాలను రద్దు చేసిన ఫలితంగా మాజీ సంస్థానాధీశులకు ఎక్స్‌గ్రేషియా ప్రాతిపదికపై సంధి కాలపు చెల్లింపులు జరపడానికి 10.70 కోట్ల రూపాయల మేరకు అనుబంధ ఖర్చుకు ప్రభుత్వం నిన్న పార్లమెంట్ అనుమతి కోరింది. ఈ ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల పై ఆదాయపు పన్ను ఉండదు.

మొత్తం 48.99 కోట్ల రూపాయలమేరకుగల అనుబంధ పద్దులను రెవిన్యూ, ఖర్చు శాఖామంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఇందులో 14.42 కోట్ల రూపాయలు రెవిన్యూ భాతాకు, 34.57 కోట్ల రూపాయలు పెట్టుబడి భాతా అడ్వాన్సులు బుణాల పంపిణీకి సంబంధించినవి.

రెవిన్యూ భాతా క్రింద ప్రధానమైన ఖర్చు మాజీ సంస్థానాధీశులకు చెల్లింపులకు సంబంధించినది.

రాజభరణాలతో పోషింపబడుతున్న మాజీ సంస్థానాధీశుల సమీప కుటుంబ సభ్యులకు "అత్యంత కనికరం ప్రాతిపదికగా" భృతులు యివ్వడానికి మరొక అయిదు లక్షల రూపాయలు సమకూర్చడం జరిగింది.

పద్దులను వివరించే పత్రంలో యిలా పేర్కొనబడింది: "మాజీ సంస్థానాధీశులు మారిన పరిస్థితులకు అనుగుణంగా సర్దుకునేందుకు తోడ్పడడానికి గాను వారికి సంధి కాలపు చెల్లింపుల మంజూరు చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇది పునరావృతం కాని చెల్లింపులు.

"మాజీ సంస్థానాధీశులకు రాజభరణాలు గాక, వారిలో కొందరి బంధువులకు ప్రభుత్వం కొన్ని అలవెన్సులు చెల్లిస్తున్నది. రాజభరణాల రద్దు ఈ అలవెన్స్‌ల చెల్లింపును భంగపరచదు. కొన్ని సందర్భాలలో మాజీ సంస్థానాధీశుల భరణాలనుంచి నేరుగా మొత్తాలు మినహాయించి వారి సమీప బంధువులకు ఆ మొత్తాలను చెల్లించడం జరుగుతున్నది. భరణాల రద్దు వల్ల, ఆ సన్నిహిత బంధువులకు చెల్లించే అలవెన్స్‌లు కూడా ఆగి పోతాయి.

"అందువల్ల, సాధారణ రెవిన్యూ నుంచి అలవెన్స్‌లు చెల్లింపబడుతున్న మాజీ సంస్థానాధీశుల బంధువులు యిప్పటి వలెనే యిక ముందు కూడా అలవెన్స్‌లు పొందడం, భరణాల నుంచి అలవెన్సులు పొందే సమీపబంధువులు తమ అలవెన్స్‌లు కోల్పోయి యిబ్బందిలో పడడం జరుగుతుంది.

"అలాంటి కుటుంబాలకు ఏర్పడగల యిబ్బంది దృష్ట్యా, అత్యంత కనికరం చూపడగ్గ పరిస్థితులలో మాజీ సంస్థానాధీశుల సన్నిహిత బంధువులకు, ముఖ్యంగా వృద్ధులకు అలవెన్స్‌లు యివ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ సంవత్సరం ఈ ఖర్చుకు అయిదు లక్ష రూపాయలు అవసరం.

## ఉన్నత శాస్త్రవేత్తలకు సూపర్ న్యూమరరీ ఉద్యోగాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : శాస్త్రవేత్తల వలసను విరోధించటానికై శాస్త్రీయ సంస్థలలో ఉన్నత శాస్త్రవేత్తలకు, సాంకేతిక నిపుణులకు త్వరితంగా ఉద్యోగాలు ఇచ్చేందుకు సూపర్ న్యూమరరీ ఉద్యోగాలు కల్పించే ఒక పథకాన్ని ప్రభుత్వం ఆమోదించినట్లు లోక్‌సభలో కేంద్ర శాస్త్రీయ సాంకేతిక శాఖ మంత్రి నేడు లిఖిత పూర్వకంగా తెలియజేశారు.

## చిట్టివలస జూట్ మిల్స్‌వారి వైఖరి

హైదరాబాద్, ఆగస్టు 23 : చిట్టివలస జూట్ మిల్స్ యాజమాన్యంవారు ఎలాంటి కారణాలు తెలుపకుండా ఆగస్టు 18 నుండి సూపర్వైజర్ శ్రీ వి. సూర్యారావును వర్తీసు నుండి తొలగించినందుకు ఆంధ్రప్రదేశ్ రెడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. కవర్తి యాజమాన్యం వైఖరిని గర్హించారు.

## ప్రభుత్వానికి తాతా వినతి పత్రం

### రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ జె. ఆర్. డి. తాతా ప్రభుత్వానికి ఒక మెమోరాండం సమర్పించినట్లు సమాచారం వచ్చినదని, ఈ విషయంపై చర్చ జరగాలని నేడు రాజ్యసభలో శ్రీ భూపేశ్‌గుప్తా (సి. పి. ఐ.), శ్రీ ఎస్. జి. గోరే (సోషలిస్టు)లు సభాధ్యక్షుని కోరారు. శ్రీ తాతా తన వినతి పత్రంలో కవ్వింపు దోరణిలో గల సూచనలు చేశారని శ్రీ గుప్తా అన్నారు. ఈ వినతి పత్రం చాలా ముఖ్యమైనదని అందువేత దీన్ని పార్లమెంటుకు తెలియకుండా ఉంచరాదని శ్రీ గోరే పేర్కొన్నారు.

వినతిపత్రం కాపీని సభ ముందు ఉంచడానికి శ్రీ భూపేశ్‌గుప్తాకు సభాధ్యక్షుడు అనుమతించలేదు.

## బొంబాయిలో 178 నగరపాలక సంస్థ సిబ్బంది నిర్బంధం

బొంబాయి, ఆగస్టు 23 : బొంబాయి నగరపాలకసంస్థ కార్యాలయాలకు పోబడబోనీకి వెడుతున్న ఉద్యోగులను అటకాయిస్తున్నారన్న ఆరోపణలపై 178 మందిని నగరం వివిధ ప్రాంతాలలో పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

సమ్మె చేస్తున్న నగరపాలక సంస్థ ఉద్యోగులు 29 నగరపాలక కార్యాలయాల ఎదుట నేడు పికెటింగ్ జరిపారు.

శుక్రవారం నాటికల్లా ఉద్యోగాలకు రాకపోతే తొలగించబడినట్లే అనీ లేనిచో క్రమశిక్షణ చర్య తీసుకొంటామని కమిషనర్ నోటీసు జారీ చేశారు.

## వ్యాగన్ల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : రైల్వే వ్యాగన్ల ఉత్పత్తిలో భారత్ స్వయం సమృద్ధిని సాధించిందని రైల్వే శాఖ మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

కాని రవాణా పద్ధతులలో మార్పులు కూర్పు ప్రాంతంలో గబ్బిదులు మొదలైన కారణాలవల్ల, వ్యాగన్ రవాణా విషయంలో "కొన్ని సమస్యలు" ఎదురైనవని ప్రభుత్వం ఈ "సమస్యలను పరిశీలిస్తున్న"దని ఆయన వివరించారు.

ప్రైవేటు నర్తకులు అలస్యం లేకుండా వ్యాగన్లను విడుదల చేసేలా చేసేందుకు అవసరమైన చర్యలు తెలుసుకొనేందుకు ప్రభుత్వము రైల్వే శాసనాన్ని పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు.

## వ్యవసాయానికి తగినంత నీరు

### కైకలూరు సమితి రైతు సభలో మంత్రి మండలి హామీ

గుడివాడ, ఆగస్టు 23 : సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నేడు కైకలూరు పంచాయితీ సమితి రైతుల సర్‌పంచ్‌ల సమావేశంలో ప్రసంగిస్తూ వ్యవసాయానికి తగినంత నీరు సరఫరా కాగలదని హామీ ఇచ్చారు. మురుగుపారుదల సమస్యకు కాలువ చివరి ప్రాంతాలకు తగినంత నీరు సరఫరా కాకపోవడం సమస్యకు పరిష్కారం సాధించేందుకు నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు చేయవలసిందని రైతులకు విజ్ఞప్తి చేశారు.

బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ కె. జి. అప్పారావు దుర్భిక్ష పరిస్థితులను వివరిస్తూ ఒక నివేదిక సమర్పించారు. చౌక దుకాణాలు ప్రారంభించాలనీ, రసాయనిక ఎరువులు తగినన్ని సరఫరా చేయాలనీ, మురుగు కాలువలను మరమ్మతు చేయించాలనీ, గ్రామాలలో ఉపాధి కల్పనకు ఆశ్రయనర కార్యక్రమాలను ప్రారంభించాలనీ విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు బి. జగన్నాథం, కె. సిహెచ్. హరిజన్‌దాస్, టి. సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. సమితిఉపాధ్యక్షుడు శ్రీ మాగంటి భాస్కరరావు అధ్యక్షత వహించారు. (స్వ.వి)

—:o:—

## 'తామ్రపత్రం' తిరస్కృతి

### రాజస్థాన్ స్వాతంత్ర్య యోధుని చర్య

జైపూరు, ఆగస్టు 23 : రాజస్థాన్‌కు చెందిన స్వాతంత్ర్య యోధుడు శ్రీ ఏ. పి. శర్మ తనకు ఇవ్వబడిన తామ్రపత్రాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చి వేశారు.

తనయన ప్రధానమంత్రికి ఒకలేఖ వ్రాస్తూ కేంద్ర మంత్రి ఒకరు తనపై నిరాధారమైన ఆరోపణలు చేశారని వాటిని ఆయన ఉపసంహరించుకునే వరకు తనకిచ్చిన తామ్రపత్రాన్ని నెహ్రూ మ్యూజియంలో ఉంచాలని కోరారు.

బ్రిటిష్ ప్రభుత్వానికి తాను క్షమాపణ చెప్పకున్నానని ఒక కేంద్ర మంత్రి చేసిన ఆరోపణ నిరాధారమైనదని దీనిపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరపించాలని కోరుతూ దేశియాంగభాష సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్‌కు శ్రీ శర్మ మరొక లేఖ వ్రాశారు.

## పొగాకు మార్కెటింగ్ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : "ఫ్లూక్యూర్డ్" దొర పొగాకుకు సంబంధించి పొగాకు మార్కెటింగ్ బోర్డును నెలకొల్పుటకు, ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఈ బోర్డులో సభ్యులుగా, ఎవరిని నియమించేదీ, బోర్డు విధులు అధికారుల గురించీ ఖరారు చేయటం జరుగుతున్నదని లోక్‌సభలో లిఖిత పూర్వక సమాధానం ద్వారా తెలుపబడింది.


మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రోగోర్ మరియు హెలియోథాక్స్

ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశని* మీ ప్రత్తి, మిరప, పూరగాయలు మరియు వేరుశనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు—దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.

పూర్తి వివరాలకు వ్రాయండి:
టాల్టిస్ ఆర్గ్ అండ్ కెమికల్స్ లిమిటెడ్
సర్టిఫికేట్ అండ్ కెమికల్స్ లిమిటెడ్
21 సెంట్రల్ స్ట్రీట్, కలకత్తా-1.
మద్రాసు, కలకత్తా, బొంబాయి, ఢిల్లీ

* మనుష్యులకు మరియు జంతువులకు విషపూరితమైనది.

TATA-FISON RALLIS

టాటా ఫైసన్ ఉత్పత్తులు


## భారత ప్రభుత్వము

4½% ఋణము 1979 (మరల జారీ) రు. 100 శాతంకు జారీ చేయబడుతూ, 15 జూలై 1979న సమాన విలువకు చెల్లింపబడును.

5% ఋణము 1988 (మరల జారీ) రు. 99.50 శాతంకు జారీ చేయబడుతూ, 15 జూలై 1988న సమాన విలువకు చెల్లింపబడును.

5½% ఋణము 2002 (మరల జారీ) రు. 100 శాతంకు జారీ చేయబడుతూ, 15 జూలై 2002 న సమాన విలువకు చెల్లింపబడును.

పై ఋణముల కన్నింటికి చందాలు ఒకేదఫా అందుకొనబడును. మరియు ఆయా చందాలు రు. 215 కోట్ల (సుమారు) మొత్తమునకు పరిమితి చేయబడును. చందాలు రొక్కం / చెక్కులుగా వుండవచ్చు. ప్రకటితపు మొత్తానికి పదిశాతం హెచ్చువరకు అందుకొనే హక్కును ప్రభుత్వము రిజర్వు చేసికొనియున్నది.

పైన తెలుపబడినట్లు నిల్వ వుంచుకొనదలచిన పది శాతం అదన మొత్తంతో సహా, సమీపాలైన చందా మొత్తము కోరబడిన ఋణమునకంటే హెచ్చుగా నున్నయెడల, పథకపు చందాలలో పాక్షికపు అలాటమెంటును చేస్తూ, మిగిలిన మొత్తమును వీలున్నంత త్వరలో రొక్కముగా (తిప్పియిచ్చివేయబడును.

తేదీ 15 సెప్టెంబరు 1972 నుండి 14 జనవరి 1973తో తేదీన కాలపరిమితి వరకు రాగల వడ్డీ 15 జనవరి 1973న చెల్లించబడును. అది మొదలు వడ్డీ ప్రతి అర్ధ సంవత్సరము 15 జూలై, 15 జనవరి చెల్లించబడును. ఇప్పుడు జారీచేయబడిన ఋణముల మీద వడ్డీయు, మరియు ఇతర ఆమోదింపబడిన పెట్టుబడుల మీద, లోగడ జారీ చేయబడిన గవర్నమెంటు సెక్యూరిటీల మీద పాలుకు రు. 3000/— ల పరిమితి వరకున్ను మరియు 1961 ఇన్‌కంటాక్సు చట్టము యొక్క 80 ఎల్ సెక్షన్‌నందలి విబంధనలకున్ను లోబడి ఇన్‌కంటాక్సు నుండి మినహాయింపబడును. ఇప్పుడు జారీచేయబడిన ఋణములందు పెట్టుబడి పెట్టిన విలువయు, మరియు లోగడ గవర్నమెంటు సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టిన విలువయు, మరియు వెల్టుఅక్సు యొక్క సెక్షన్ 5 యందు స్పష్టపరుచబడిన ఇతర పెట్టుబడులున్ను రు. 1,50,000/— వరకు వెల్టుటాక్సునుండి మినహాయింపబడును.

ఈ ఋణములకు చందాలు 1972 సెప్టెంబరు 15వ తేదీతో ప్రారంభింపబడి, 1972 సెప్టెంబరు 18వ తేదీ ముగింపబడును. లేదా ఆతరువు ముందుగానే నోటీసులో నిమిత్తం లేకుండా కూడా ముగింపబడును.

ఈ ఋణములకు దరఖాస్తులు అందుకొను ఆఫీసులు:—

(ఎ) అహమదాబాద్, బెంగుళూరు, బొంబాయి (పార్టు & బైకుల్లా) కలకత్తా, హైదరాబాద్, కాన్పూర్, మద్రాసు, నాగపూరు, న్యూఢిల్లీ, పాట్నాలయందలి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులందు, (బి) హైదరాబాద్‌నందు తప్ప గవర్నమెంటు ఖజానా పనులు చేయు స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా సబ్‌సిడియరీ బ్యాంకు బ్రాంచీలయందు, (సి) ఇండియాలోని యితర స్థలములలోనున్న స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలయందు.

పూర్తి వివరములకు యీ ఆఫీసులలో దేనికైనా గాని లేక బ్రాంచీలకుగాని దయచేసి దరఖాస్తు చేయండి.

# సమాధిలో ప్రేమ కలాపం

లండన్, ఆగస్టు 23 : సమాధిలోకి వెళ్లడం అంటే మనస్సును ఏదో ఒక దానిపై అచంచలంగా లగ్నం చేయడం అని అర్థం. సమాధిలోకి వెళ్లడం అంటే చచ్చి భూస్థాపితం కావడం అని కూడా అర్థం.

కాని ప్రేమికులు సమాధి లోకి వెళ్లడం అంటే, యావత్ప్రపంచాన్ని మరచి, శారీరక, మానసిక తాదాత్మ్యముతో సుఖాలు అనుభవించడం అని అర్థం.

బిల్ ఉడ్స్ అనే యువకుని వయస్సు 29 సంవత్సరాలు. అతని ప్రియురాలి పేరు జెన్నీ కాంప్‌బెల్. ఆమె వయస్సు 19 సంవత్సరాలు. ఆమె స్కాట్‌లెండ్‌లోని పెర్త్‌కు చెందినది.

వచ్చే నెలలో వీరిద్దరూ హనీమూన్ జరుపుకోబోతున్నారు — సమాధిలో !

ఇటీవలి పరిమాణంలో ప్రేమ గూడు నిర్మించుకుని, ప్రేయసీ ప్రియులిద్దరూ అందులో నివేశిస్తారు. ఆ గూడును భూమిలో 2.7 మీటర్ల లోతున పాతి పెడతారు. బిల్, జెన్నీ అందులో కనీసం రెండు వారాలపాటు గడుపుతారు.

ఈ ప్రపంచానికి దూరంగా కేవలం తామిద్దరను ఉండి హనీమూన్ సుఖాలు అనుభవించాలని తన కోరిక అని జెన్నీ తెలియజేసింది.

బిల్ : "ప్రేమకోసమే నేనీ పని చేస్తున్నాను. నా ప్రియురాలు ఈ కోరిక కోరింది".

ఈ ప్రేమగూడు లోపల మెత్తలు అమర్చి ఉంటవి. దీని పొడవు 1.8 మీటర్లు, వెడల్పు .75 మీటర్లు, లోతు .75 మీటర్లు.

వారిని ఆ గూడులో పెట్టి భూమిలో పాతి పెట్టే వ్యక్తి పేరు బిల్లీగ్రుగా. అతడు బరిమ్‌వాడు. లండనులో అతనికి బార్ ఉన్నది. 64 రోజులపాటు జపేటికలో భూస్థాపితమయి ఉండడానికి అతడు నాలుగు సంవత్సరాల క్రిందట ఒక వ్యక్తికి శిక్షణ ఇచ్చాడ

# సిమ్మెంటు కార్మికులకు హెచ్చు జీతాలు ఇచ్చేశక్తి ఫ్యాక్టరీలకు ఉంది

## రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23: కార్మికులకు హెచ్చు జీతాలు ఇచ్చేశక్తి సిమ్మెంటు యజమానులకు ఉన్నదని ప్రభుత్వం గుర్తించిందని రాజ్యసభలో నిన్న కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ గోవిందవర్మ చెప్పారు.

పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ, కార్మికుల కోర్కెలను యజమానులు తీర్చడానికి సిమ్మెంటు ధరను పెంచాలని ప్రభుత్వం ఆలోచించడం లేదని స్పష్టం చేశారు.

సిమెంటు కార్మికుల కోర్కెలకు సంబంధించిన సావధాన తీర్మానంపై వచ్చిన ప్రశ్నలకు శ్రీ వర్మ జవాబిస్తూ, ఈ ఏడాది జులై 1 వ తేదీ నుంచి కార్మికులకు నెలకు రు. 20 వంతున తాత్కాలిక సహాయం చెల్లించవచ్చునని వార్షిక ఇంక్రిమెంట్లు మొదలైనవాటిపై చర్చ జరిపి తర్వాత పరిష్కరించుకోవచ్చునని కార్మిక మంత్రి మేనేజమెంటులు ప్రతిపాదించారనీ, అయినప్పటికీ ఈ నెల 17 రాత్రి నుంచి సమ్మె ప్రారంభమైందనీ అన్నారు.

నిన్న జరిగిన చర్చలను స్థగించి సమ్మె వల్ల రోజుకు 40 వేల టన్నుల సిమెంటు ఉత్పత్తి దెబ్బతిన్నట్లు ఉప మంత్రి చెప్పారు.

### యజమానులపై ఖాదిల్కార్ విమర్శ

సిమ్మెంటు కార్మికుల సమస్యపై లోక్ సభలో ప్రతిపాదించబడిన సావధాన తీర్మానానికి కార్మిక మంత్రి శ్రీ ఖాదిల్కార్ జవాబిస్తూ, ప్రస్తుతం సిమ్మెంటు కార్మికులపై అరోపణ చేసే ప్రశ్నలేదనీ, కార్మికుల కోర్కెను యజమానులు తీవ్రంగా తిరస్కరిస్తే ఉంటే, సమ్మెను వారు ప్రారంభంలోనే పరిష్కరించుకొని ఉండేవారనీ అన్నారు.

పారిశ్రామిక శాంతితో కలిసి తమ శాఖ వ్యవహరిస్తున్నదంటూ, కార్మికులకిచ్చే తాత్కాలిక సహాయాన్ని వీలైనంత వరకు వినియోగదారులపై భారం మోపడం జరగదనీ, ఒక వేళ మోపవలసివస్తే, అది కనీస మాత్రంగా ఉండగలదనీ హామీ ఇచ్చారు.

# అమెరికా ఆహారధాన్యాల దిగుమతి జరగదు

## రాజ్యసభలో ఆర్థికమంత్రి చవాన్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23: పి. ఎల్. 480 క్రింద అమెరికా నుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనరాదని ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో పునరుద్ఘాటించారు.

శ్రీ జోచిమ్‌అల్వా అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక మంత్రి పై విషయంతెలిపారు. పి. ఎల్—480 క్రింద దేశం తిరిగి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకునేలా చేయాలని "బెకొన్ని పక్షాలు" కోరుతున్నవని శ్రీ అల్వా అన్నారు. పి. ఎల్.480 క్రింద ప్రభుత్వం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోదని నోటిమీ యిచ్చాంని ఆయన కోరారు.

శ్రీ చవాన్: "అదే ప్రభుత్వ నిర్ణయం. ఆ విషయం యిది వరకే ప్రకటించాం"

అమెరికా నుంచి తిరిగి వెంటనే ఆర్థిక సహాయం ప్రారంభం కాకపోతే భారత్ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడుతుందంటూ ఇటీవల జరిగిన ఒక గోష్ఠిలో దేశంలో సృష్టిస్తున్న "భీతాహం"ను శ్రీ ప్రణబ్‌కుమార్ ముఖర్జీ ఆర్థిక మంత్రి దృష్టికి తెచ్చారు. భీతాహం సృష్టించడానికి అలాంటి గోష్ఠిలు జరుగకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

గోష్ఠులను "భీతాహంతో చూడ"వలదని శ్రీ చవాన్ ఆయనను కోరారు. అమెరికా సహాయం త్వరగా వచ్చేలా చూడాలని కొందరు కోరుకుంటూ వుండ వచ్చునని, కాని ఏ దేశమైనా మనతో నిర్లక్ష్యంగా వుండగోరితే, మన ఆత్మ గౌరవాన్నమనరించి మనం కూడా ఆ దేశంతో అంతే నిర్లక్ష్యంగా వుండవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థుల కోసం వసూలు చేస్తున్న సుంకాలు 1972—73 ఆర్థిక సంవత్సరాంతం వరకు కొనసాగించాలని ప్రభుత్వం తలపెట్టినట్టు ఆర్థిక మంత్రి చెప్పారు.

బంగ్లాదేశ్ శరణార్థులు బంగ్లాదేశ్ వెళ్లిపోయిన తర్వాత ఇంకా ఈ సుంకాలు ఎందుకు ఉపసంహరించలేదని అడిగిన శ్రీ శ్యామ్‌లాల్‌గుప్తా, ఎం. ఎ. మొహతా, ఎల్. కె. అడవానిల ప్రశ్నకు చవాన్ పై విధంగా జవాబు చెప్పారు.

బంగ్లాదేశ్ శరణార్థుల కోసం ఇంతవరకు వాస్తవంగా భారత్‌కు అందిన మొత్తం 139 కోట్లరూపాయలని, 172కోట్ల రూపాయల సహాయం అందజేయగలమని వాగ్దానాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. శరణార్థులకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సుంకాలవల్ల 1971—72 ఆర్థిక సంవత్సరంలో వసూలయిన మొత్తం 20 కోట్ల రూపాయలని, ఈ ఆర్థిక సంవత్సరంలో వాస్తవంగా ఎంత వసూలయినదీ లెక్కలు ఇంకా తేలలేదని ఆయన చెప్పారు.


## ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

| ఊరు | జిల్లా |
|---|---|
| కోనసీమకుర్రు | తూర్పు గోదావరి |
| ప్రత్తిపాడు | " |
| కోరుకొండ | " |

మేనేజరు, ఆంధ్రపత్రిక.

## సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు పెక్కు సౌకర్యములు (గుప్త రోగ నిపుణుల) సంప్రదించండి (22 సంవత్సరాల అనుభవం.

డా. రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డు) నీరసము, నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతకు మందుల ద్వారానే కాక ఎల్క్ట్రిక్ చికిత్సతో కూడా నయం చేయబడును.

సంప్రదించు వేళలు : ఉ 8.00 నుండి 1.00 వరకు సా. 4.00 నుండి రా. 9.30

ఆంధ్రప్రదేశ్‌లో 1950లో స్థాపితం.

**రాయ్ మెడికల్ హోల్**

బ్రాంచి ఆఫీసు : మొదటి అంతస్తు, గాంధినగరం, అలంకార్ టాకీస్ ఎదుట విజయవాడ—3 ఫోన్ : 74658)

హెడ్ ఆఫీసు : మొదటి అంతస్తు, పెయింట్ మేరీస్‌రోడ్, మనోహరటాకీస్ వద్ద సికింద్రాబాద్ (ఫోన్ : 72184)


# విదేశాలలోని భారతీయ పరిశ్రమలపై నిఘా

న్యూఢిల్లీ, ఆగస్టు 23: భారతీయులైన ఫ్రైవేటు పారిశ్రామికులు విదేశాలలో నెలకొల్పిన పరిశ్రమల కృషిని గమనించిచూడడానికి, ఆ పరిశ్రమలు అక్రమాలకు పాల్పడకుండా చూడడానికి విదేశీ వాణిజ్యమంత్రిత్వశాఖలో ఒక విభాగం ఏర్పాటు చేయబడిందని, విదేశీ వాణిజ్య శాఖామంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అంతకుముందు మరొక ప్రశ్నకు జవాబిస్తూ, మారిషస్‌లో సంయుక్త పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఆమోదించిన పది ప్రతిపాదనల్లో రెండు ప్రతిపాదనలకు సంబంధించిన పరిశ్రమలు ఈ వరకే ఉత్పత్తి ప్రారంభించినవని మంత్రి తెలిపారు.

ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ వివిధ దేశాలలో సంయుక్త పరిశ్రమల స్థాపనకు సంబంధించి మొత్తం 135 ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించగా, యిందులో 32 పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించాయని శ్రీ మిశ్రా చెప్పారు.


పురజనుల కోరికపై; తదువరి మార్పు!

సవరంగ్(A.C.) —విజయవాడ

జానీ మేరానామ్

—రాజశ్రీ రిలీజు

—: సినిమా ప్రకటనలు — తప్పక చూడండి :—

కృష్ణ సమర్పించు జయప్రద పిక్చర్స్ పండంటి కాపురం ఈస్ట్‌మన్‌కలర్

సుభాషిణీ ఆర్ట్‌పిక్చర్స్ వింత దంపతులు నిర్మాత: దర్శకుడు: చేతోమాంబరధరరావు

శ్రీ సారథి స్టూడియోస్ వారి ఆత్మీయులు నాగేశ్వరరావు, వాణిశ్రీ

విజయవాడ-రాజకుమారిలో రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ దత్తపుత్రుడు పూర్తి రంగుల చిత్రం

పాపులర్‌ఘామార్టిళ్ 16-8-72 నుండి నవంబరు 30 వరకు మాబ్బారంచులలో జనకాన్నిడచిత బహుమతి కూపనుపొందండిద్రా జనవరి 7 నతీయబడును

నేటి రాత్రి 9—30 గంటలకు శ్రీమతి జమునగారి వ్యాఖ్యానంతో "వింత దంపతులు" రేడియో కార్యక్రమం విజయవాడ-బి, హైదరాబాద్-సి కేంద్రములలో వినండి!

విజయవాడ-మారుతిలో శ్రీరాం ఫిలింస్ నిజంనిరూపిస్తా ఈస్ట్‌మన్ కలర్ చిత్రం

ఉమ్మడి వారి మానవుడు - దానవుడు శోభన్‌బాబు, శారద

ఆగస్టు 26 విడుదల ఉదయం ఆటతో ప్రారంభం!

తల్లినీ, బిడ్డనూ వేరుచేసి తమ దాహం చల్లార్చుకో జూసే దుర్మార్గులకు- కన్నతల్లి ప్రేమే-కాలకూట విషం!

పతకమూరి సుబ్బారాయుడు సమర్పించు భానూ మూవీస్ కన్నతల్లి

నిర్మాతలు: డి. వివేకానందరెడ్డి, రుద్రరాజు సీతారామరాజు దర్శకుడు: టి. మాధవరావు

లక్ష్మి పిలింస్ LAKSHMI

రేపే విడుదల! కమాత్ అమ్రోహా సమర్పించు పాకీజా బిగిమాస్టర్ ఈస్ట్‌మన్‌కలర్ ఉదయం ఆటతో ప్రారంభం!

అశోక్‌కుమార్ మీనాకుమారి రాజ్‌కుమార్ నటించిన

విజయవాడ మేనక (ఎసి) విశాఖపట్టణం: మనోరమ (డీలక్స్) గుంటూరు: నాజ్ అప్సర (ఎసి)

జనజీత్ డిస్ట్రిబ్యూటర్స్ హైదరాబాదు